RNI TELTEL/2024/89620

నేటి శుభోదయం
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక






ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 15, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, గురువారం - 16 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-

# మహిళా రిజర్వేషన్లతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవద్దు

## లోక్‌సభ నియోజకవర్గాల పెంపుపై అఖిలపక్ష భేటీ నిర్వహించాలి

- నియోజకవర్గాల పెంపులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయొద్దు
- సిఎం రేవంత్ తీరుపై బిజెపి మండిపాటు
- రేవంత్ ప్రధానికి లేఖ రాయడంపై పార్టీ నేతల విమర్శలు



హైదరాబాద్,ఏప్రిల్15(ఆర్‌ఎన్‌ఎ): మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజనపై సిఎం రేవంత్ రెడ్డి అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ రెంటినీ కలపడాన్ని కుట్ర కోణంగా అభిప్రాయపడ్డారు. దీనిపై అఖిలపక్షం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రధానికి లేఖ రాశారు. అయితే రేవంత్ అభిప్రాయాలను బిజెపి నేతలు తోసిపుచ్చారు. పార్లమెంట్ అత్యున్నత వేదిక అని, అక్కడే జరగబోతోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రేవంత్‌కు అవగాహన లేదని బండి సంజయ్ కూడా వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోదీకి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాసిన లేఖపై భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు కూడా స్పందించారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. మిగతా..2లో



## సీఎం చదివిన బడిలో క్రీడా వికాస కేంద్రం

- చంద్రగిరిలో నారా రామ్మూర్తినాయుడు స్పోర్ట్స్ సెంటర్ ను ప్రారంభించిన మంత్రి లోకేశ్
- చంద్రగిరిలో క్రీడా సంబరం
- రూ.3.17 కోట్లతో క్రీడా కేంద్రం
- మంత్రి లోకేశ్ చేతుల మీదుగా ప్రారంభం
- పీవీ సింధు, కిదాంబి శ్రీకాంత్‌తో కలిసి బ్యాడ్మింటన్ ఆడిన లోకేశ్

## భారత్‌లోకి 800 మంది ఉగ్రవాదులను పంపేందుకు పాక్ భారీ కుట్ర




- మళ్లీ తోక జాడిస్తున్న పాక్... భారత్‌లో చొరబడేందుకు 800 మంది టెర్రరిస్టులు సిద్ధం!
- సరిహద్దుల్లో 70 ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌ల పునరుద్ధరణ




## అధికారంలోకి రాగానే మత్స్యకారుల హక్కులు కాపాడతాం

- దేవుడు అన్నీ చూస్తున్నాడు.. మత్స్యకారుల హక్కుల్ని చంద్రబాబు తాత కూడా తీసుకోలేరు: జగన్
- కళ్లు మూసి తెరిచేలోగా మళ్లీ మన ప్రభుత్వమన్న జగన్
- కూటమి పాలనలో మత్స్యకారుల పొట్ట కొడుతున్నారని విమర్శ
- జువ్వలదిన్నె నుంచి మత్స్యకారులను తరిమేసే కుట్ర జరుగుతోందని ఆరోపణ
- తమ హయాంలో రూ.26 వేల కోట్లతో పోర్టులు, హార్బర్లు నిర్మించామని వెల్లడి

అమరావతి: మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ ఏపీలోని కూటమి ప్రభుత్వంపై, సీఎం చంద్రబాబుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ప్రస్తుతం పాలన అన్యాయంగా సాగుతోందని,




## అన్నదాతల పొట్ట కొట్టడం అన్యాయం

- బలవంతపు భూసేకరణ ఆపకపోతే ఉద్యమం ఉద్ధృతం: వికారాబాద్‌లో కల్వకుంట్ల కవిత గర్జన
- పరిగి ప్రాంత రైతుల నుంచి సాగు భూములను లాక్కుంటున్నారంటూ కవిత ధర్నా
- రైతుల సమ్మతి లేకుండా ఒక్క ఎకరా భూమి కూడా తీసుకోవడానికి వీల్లేదన్న కవిత

హైదరాబాద్: పారిశ్రామికీకరణ పేరుతో పరిగి ప్రాంత రైతుల నుంచి బలవంతంగా సాగు భూములను లాక్కుంటున్నారంటూ

# పోలవరం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి

## నీటి భద్రత కోసం 'జలధార' యాక్షన్ ప్లాన్: సీఎం చంద్రబాబు ఆదేశాలు

- ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష
- జూన్ చివర నాటికి వెలిగొండ మొదటి దశ పనులు పూర్తి చేయాలని లక్ష్యం
- నేరడి బ్యారేజ్, చింతలపూడి కెనాల్‌కు త్వరలో టెండర్లు
- రాష్ట్రంలో పెరిగిన భూగర్భ జలాలు.. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల పునరుద్ధరణకు చర్యలు




అమరావతి: రాష్ట్రంలో నీటి భద్రతకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యాక గోదావరి జలాలను ఎలా వినియోగించుకోవాలో స్పష్టమైన 'జలధార యాక్షన్ ప్లాన్' సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కుడి, ఎడమ కాలువలకు అనుసంధానంగా ఉన్న మిగతా..2లో




## మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతిస్తాం

- అదే జరిగితే కేసీఆర్ ముందుండి ఉద్యమాన్ని నడిపిస్తారు: బీజేపీకి కేటీఆర్ హెచ్చరిక
- డీలిమిటేషన్ బిల్లు పేరుతో దక్షిణాదికి అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరిక
- బీజేపీ తెలంగాణకు ఎప్పుడూ మంచి చేయదని విమర్శ

హైదరాబాద్: నియోజకవర్గాల పునర్విభజన బిల్లులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగితే కేసీఆర్ ముందుండి ఉద్యమాన్ని నడిపిస్తారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. డీలిమిటేషన్ బిల్లు పేరుతో మనకు అన్యాయం జరిగితే కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమం మొదలవుతుందని హెచ్చరించారు. మిగతా..2లో

## ఏఐతో చర్మ క్యాన్సర్ స్క్రీనింగ్.. మరింత కచ్చితంగా, సమర్థంగా!




- చర్మ క్యాన్సర్ ముప్పును ముందే పసిగట్టనున్న ఏఐ... స్వీడన్ పరిశోధనలో వెల్లడి
- స్వీడన్‌లో 60 లక్షల మంది ఆరోగ్య డేటాను విశ్లేషించిన పరిశోధకులు
- సాధారణ పద్ధతుల కన్నా ఏఐ మోడల్ మెరుగైన ఫలితాలు ఇచ్చిందని వెల్లడి

# దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో రాజీపడబోం

- మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్ బిల్లులపై కేసీఆర్ నిర్ణయం ఇదీ
- మహిళా రిజర్వేషన్ బిల్లుకు కేసీఆర్ సంపూర్ణ మద్దతు
- డీలిమిటేషన్ బిల్లును పరిశీలించాకే నిర్ణయం ఉంటుందని వెల్లడి



హైదరాబాద్: భారత ప్రభుత్వం రేపు పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులపై మాజీ ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ స్పందించారు. ఎర్రవెల్లిలోని తన నివాసంలో పార్టీ సీనియర్ నాయకులు కేటీఆర్, హరీశ్ రావులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా దేశ, రాష్ట్ర రాజకీయాలపై వారి మధ్య చర్చ మిగతా..2లో

## బీహార్ నూతన ముఖ్యమంత్రిగా సామ్రాట్ చౌదరి ప్రమాణ స్వీకారం

- బీహార్‌లో కొత్త శకం.. తొలి బీజేపీ సీఎంగా సామ్రాట్ చౌదరి ప్రమాణం
- రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా బీజేపీ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటు
- డిప్యూటీ సీఎంలుగా విజయ్ కుమార్ చౌదరి, విజేంద్ర ప్రసాద్ యాదవ్
- రాజ్యసభకు వెళ్లిన నితీశ్ కుమార్.. నాయకత్వ మార్పునకు మార్గం సుగమం

బీహార్: బీహార్ రాజకీయాల్లో ఒక చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది.



రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా బీజేపీ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడింది. బీహార్ 24వ ముఖ్యమంత్రిగా బీజేపీ సీనియర్ నేత సామ్రాట్ చౌదరి ప్రమాణ స్వీకారం చేశారు. పాట్నాలోని లోక్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ సయ్యద్ అతా హస్నైన్ ఆయనతో పదవీ ప్రమాణం చేయించారు. సామ్రాట్ చౌదరితో పాటు జేడీయూ సీనియర్ నేతలు విజయ్ కుమార్ చౌదరి, విజేంద్ర ప్రసాద్ యాదవ్ ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణం చేశారు. మిగతా..2లో




## సత్యసాయి జిల్లాలో భారీ పేలుడు.. ఐదుగురి మృతి... 12 మంది పరిస్థితి విషమం

- సత్యసాయి జిల్లా కదిరిలో భారీ పేలుడు
- డిటోనేటర్లు, గ్యాస్ సిలిండర్లు పేలడంతో ఘటన
- ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి
- 20 మందికి తీవ్ర గాయాలు
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి సత్యకుమార్ ఆదేశం




## కమిటీలలో సామాన్యులకు పెద్దపీట

- టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేశ్..
- టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేశ్ నియామకం
- పొలిట్‌బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీలను ప్రకటించిన టీడీపీ
- కమిటీల కూర్పులో బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట
- పొలిట్‌బ్యూరోలో సామాన్య కార్యకర్తలకు చోటు కల్పించిన అధిష్ఠానం

## కాల్పుల విరమణ పొడిగింపుపై డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు

ఇరాన్‌తో కాల్పుల విరమణను పొడిగించే ఆలోచన లేదన్న ట్రంప్




- శాశ్వత ఒప్పందం వైపు తాము మొగ్గు చూపుతున్నామన్న ట్రంప్
- ఒప్పందం కుదిరితేనే మంచిదని అభిప్రాయపడిన ట్రంప్

### భారత్‌లోకి 800 మంది ఉగ్రవాదులను
## పంపేందుకు పాక్ భారీ కుట్ర

ఢిల్లీ: జమ్మూ కశ్మీర్‌లో మరోసారి అలజడి సృష్టించేందుకు పాకిస్థాన్ భారీ కుట్రకు తెరలేపింది. సుమారు 800 మంది ఉగ్రవాదులను భారత్‌లోకి పంపేందుకు పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ, ఆ దేశ సైన్యం ప్రణాళికలు రచిస్తున్నట్లు భారత నిఘా వర్గాలు బుధవారం హెచ్చరించాయి. దీని కోసం నియంత్రణ రేఖ (ఎల్ఓసీ), అంతర్జాతీయ సరిహద్దు వెంబడి సుమారు 70 ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌లను పునరుద్ధరించినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ప్రపంచ దేశాల దృష్టి మధ్యప్రాచ్య సంక్షోభంపై కేంద్రీకృతమై ఉండటం, అదే సమయంలో భారత్‌లో పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండటంతో ఇదే అదునుగా భావించి పాక్ ఈ కుట్రకు పాల్పడుతోందని ఓ అధికారి తెలిపారు. ఈ అవకాశాన్ని వాడుకొని భారీ ఎత్తున ఉగ్రవాదులను కశ్మీర్‌లోకి పంపాలని ఐఎస్ఐ, పాక్ సైన్యం భావిస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని లాంచ్‌ప్యాడ్‌లకు ఇప్పటికే పెద్ద సంఖ్యలో ఉగ్రవాదులను తరలించి, చొరబాటుకు సిద్ధంగా ఉంచారని సమాచారం. ఇటీవలి కాలంలో భారత భద్రతా బలగాల అప్రమత్తతతో పలు చొరబాటు యత్నాలు విఫలమయ్యాయి. దీంతో పాక్ తన వ్యూహాన్ని మార్చుకుంది. ఇప్పుడు ఒకేసారి పలు ప్రాంతాల నుంచి 10 నుంచి 15 మంది చొప్పున ఉగ్రవాదుల బృందాలను పంపి, భద్రతా బలగాల దృష్టిని మరల్చాలని చూస్తోంది. ఈ పద్ధతిలో కనీసం కొందరైనా లోపలికి ప్రవేశించగలరని వారు భావిస్తున్నారు. గతేడాది భారత బలగాలు నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' తర్వాత ఉగ్రవాద మౌలిక సదుపాయాలు దెబ్బతినడంతో పాక్‌పై ఒత్తిడి పెరిగింది. దీంతో కశ్మీర్‌లో కార్యకలాపాలు నిలిచిపోవడంపై లష్కరే తోయిబా వంటి ఉగ్రవాద సంస్థల నుంచి ఐఎస్ఐపై ఒత్తిడి వస్తున్నట్లు తెలుస్తోంది. స్థానిక నెట్‌వర్క్‌లు బలహీనపడటంతో, సరిహద్దుల నుంచి శిక్షణ పొందిన, యుద్ధ నైపుణ్యం ఉన్న ఉగ్రవాదులను పంపి భారీ దాడులకు పాల్పడాలని ఐఎస్ఐ యోచిస్తున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

### ఏఐతో చర్మ క్యాన్సర్ స్క్రీనింగ్..
## మరింత కచ్చితంగా, సమర్థంగా!

ఢిల్లీ: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సహాయంతో ప్రాణాంతక చర్మ క్యాన్సర్లలో ఒకటైన మెలనోమా ముప్పును ముందుగానే గుర్తించవచ్చని స్వీడన్‌లో జరిగిన ఒక కొత్త అధ్యయనం తేల్చింది. ఆరోగ్య వ్యవస్థల్లో ఇప్పటికే అందుబాటులో ఉన్న డేటాను విశ్లేషించడం ద్వారా ఈ ఘనత సాధించవచ్చని పరిశోధకులు బుధవారం వెల్లడించారు. ఈ అధ్యయనం కోసం స్వీడన్‌లోని దాదాపు 60 లక్షల మంది వయోజన జనాభాకు సంబంధించిన ఆరోగ్య రికార్డులను పరిశీలించారు. వారి వయసు, లింగం, గత ఆరోగ్య సమస్యలు, వాడుతున్న మందులు, సామాజిక, ఆర్థిక స్థితి వంటి వివరాలను ఏఐ ద్వారా విశ్లేషించారు. ఐదేళ్ల అధ్యయన కాలంలో వీరిలో 38,582 మంది (0.64 శాతం) మెలనోమా బారిన పడినట్టు గుర్తించారు. కేవలం వయసు, లింగం ఆధారంగా మెలనోమాను అంచనా వేసే పద్ధతితో పోలిస్తే, ఏఐ మోడల్ మెరుగైన ఫలితాలను ఇచ్చింది. సాధారణ పద్ధతిలో 64 శాతం కచ్చితత్వం ఉండగా, అధునాతన ఏఐ మోడల్ సుమారు 73 శాతం కేసుల్లో మెలనోమా వచ్చే వారిని, రాని వారిని వేరు చేయగలిగింది. అంతేకాకుండా, ఐదేళ్లలో మెలనోమా వచ్చే ప్రమాదం 33 శాతం వరకు ఉన్న హై-రిస్క్ గ్రూపులను కూడా ఈ ఏఐ మోడల్ గుర్తించడం విశేషం. గోథెన్‌బర్గ్ యూనివర్సిటీ పరిశోధకుడు మార్టిన్ గిల్‌స్టెడ్ మాట్లాడుతూ, "ఆరోగ్య వ్యవస్థల్లో ఉన్న డేటాతోనే మెలనోమా ముప్పు ఉన్నవారిని గుర్తించవచ్చని మా అధ్యయనం నిరూపించింది" అని తెలిపారు. దీనివల్ల హై-రిస్క్ గ్రూపులకు మాత్రమే సెలెక్టివ్ స్క్రీనింగ్ నిర్వహించి, వైద్య వనరులను మరింత సమర్థంగా వాడుకోవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే, ఈ విధానాన్ని వైద్య రంగంలో ప్రవేశపెట్టే ముందు మరిన్ని పరిశోధనలు, విధానపరమైన నిర్ణయాలు అవసరమని వారు స్పష్టం చేశారు.

### కాల్పుల విరమణ పొడిగింపుపై
## డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు

అమెరికా: కాల్పుల విరమణ పొడిగింపుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్‌తో కాల్పుల విరమణను పొడిగించే ఆలోచన లేదని స్పష్టం చేశారు. ఇరాన్‌తో కొనసాగుతున్న కాల్పుల విరమణను పొడిగించే ఆలోచన తనకు లేదని అన్నారు. శాశ్వతమైన ఒప్పందం వైపు తాము మొగ్గు చూపుతున్నామని అన్నారు. టెహ్రాన్‌తో చర్చలు కొనసాగుతున్నప్పటికీ కాల్పుల విరమణను పునరుద్ధరించకుండానే అవి ముగిసే అవకాశముందని అన్నారు. చర్చల ఫలితం ఎలా ఉంటుందనే విషయాన్ని పక్కన పెడితే, ఇరాన్‌తో ఒప్పందం కుదిరితేనే అందరికీ మంచిదని అభిప్రాయపడ్డారు. ఒప్పందం కుదిరితే ఇరాన్ కూడా తమ దేశాన్ని పునర్నిర్మించుకోవచ్చని అన్నారు. అమెరికా-ఇరాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ అంగీకారం గడువు ఈ నెల 21తో ముగియనుంది. ఈ నేపథ్యంలో చర్చల ద్వారా శాశ్వత శాంతి ఒప్పందం కుదుర్చుకోవాలని అమెరికా ఎదురు చూస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. ఇస్లామాబాద్ వేదికగా ఇరాన్ అధికారులతో అమెరికా ప్రతినిధులు మరోసారి సమావేశం కానున్నారని ట్రంప్ వెల్లడించారు. రెండో విడత చర్చలపై ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## సీఎం చదివిన బడిలో క్రీడా వికాస కేంద్రం

తిరుపతి: తిరుపతి జిల్లా చంద్రగిరిలో క్రీడా సంబరం నెలకొంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సోదరుడు, దివంగత నారా రామ్మూర్తినాయుడు స్మారకార్థం నిర్మించిన క్రీడా వికాస కేంద్రాన్ని రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ బుధవారం ఘనంగా ప్రారంభించారు. చంద్రగిరి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని ప్రారంభించిన లోకేశ్... ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారులు పీవీ సింధు, కిదాంబి శ్రీకాంత్‌తో కలిసి కాసేపు బ్యాడ్మింటన్ ఆడి సందడి చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి లోకేశ్ కు హాకీ క్రీడాకారులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన నారా రామ్మూర్తినాయుడు మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రాంగణంలోని క్రీడా సౌకర్యాలను పరిశీలించారు. చిన్నారులతో టేబుల్ టెన్నిస్, హాకీ ఆడుతూ వారిలో ఉత్సాహం నింపారు. వారితో కలిసి ఫోటోలు దిగారు. సీఎం చంద్రబాబు విద్యాభ్యాసం చేసిన చంద్రగిరి బాలుర ఉన్నత పాఠశాలలో రూ.3.17 కోట్ల వ్యయంతో ఈ క్రీడా వికాస కేంద్రాన్ని అభివృద్ధి చేశారు. జాతీయ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించుకునేందుకు వీలుగా దీన్ని తీర్చిదిద్దారు. 2017లో నాటి తెలుగుదేశం ప్రభుత్వం ఈ కేంద్రాన్ని మంజూరు చేయగా, గత ప్రభుత్వ హయాంలో పనులు పూర్తిగా నిలిచిపోయాయి. తాజాగా ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ప్రత్యేక చొరవ తీసుకుని పనులు పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తెచ్చింది. ఈ మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, క్యారమ్స్, చెస్, స్కిప్పింగ్, యోగా, జిమ్ వంటి సౌకర్యాలు ఉన్నాయి. అలాగే అవుట్‌డోర్‌లో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బాల్ బ్యాడ్మింటన్ కోర్టులతో పాటు ప్రత్యేక హాకీ మైదానాన్ని కూడా సిద్ధం చేశారు. చంద్రగిరి, పరిసర ప్రాంతాల యువ క్రీడాకారుల శిక్షణ, అభివృద్ధికి ఈ కేంద్రం ఒక వేదికగా నిలుస్తుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా ఇంఛార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు సి.షణ్ముగ రెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, చంద్రగిరి నియోజకవర్గ పరిశీలకుడు డాక్టర్ శ్రీపతి బాబు, బ్యాడ్మింటన్ క్రీడాకారులు పీవీ సింధు, కిదాంబి శ్రీకాంత్, దండు పూజ, భారత హాకీ క్రీడాకారిణి రజని ఇటిమరపు తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి జిల్లాలో భారీ పేలుడు.. ఐదుగురి మృతి... 12 మంది పరిస్థితి విషమం

శ్రీ సత్యసాయి జిల్లా: శ్రీ సత్యసాయి జిల్లాలో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. కదిరి మండలంలో ఓ ఇంట్లో నిల్వ ఉంచిన డిటోనేటర్లు, గ్యాస్ సిలిండర్లు పేలడంతో ఐదుగురు మృతి చెందారు. ఈ ఘోర ప్రమాదంలో మరో 20 మంది గాయపడ్డారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర భయాందోళనలు సృష్టించింది. వివరాల్లోకి వెళితే, కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లి గ్రామంలోని ఓ కూలీ ఇంట్లో మంగళవారం ఈ దుర్ఘటన జరిగింది. ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన నాలుగు డిటోనేటర్లు మొదట పేలాయి. ఈ పేలుడు ధాటికి మంటలు చెలరేగి, అక్కడే ఉన్న గ్యాస్ సిలిండర్లకు అంటుకున్నాయి. దీంతో భారీ శబ్దంతో పేలుడు సంభవించి, ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను హుటాహుటిన కదిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో 12 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. ఈ దుర్ఘటనపై మంత్రి సత్యకుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, అక్రమంగా డిటోనేటర్లు ఎందుకు నిల్వ ఉంచారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతిస్తాం

హైదరాబాద్: నియోజకవర్గాల పునర్విభజన బిల్లులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగితే కేసీఆర్ ముందుండి ఉద్యమాన్ని నడిపిస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. డీలిమిటేషన్ బిల్లు పేరుతో మనకు అన్యాయం జరిగితే కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమం మొదలవుతుందని హెచ్చరించారు. పార్లమెంటులో ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల వాటా 24 శాతంగా ఉందని, డీలిమిటేషన్ తర్వాత ఇది అలాగే ఉండాలని అన్నారు. బీజేపీ పార్టీ తెలంగాణకు ఎప్పుడూ మంచి చేయదని విమర్శించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంటు సీట్లను 50 శాతం పెంచుతామని కిషన్ రెడ్డి చెబుతున్నారని, కానీ డీలిమిటేషన్ బిల్లులో ఆ అంశమే లేదని అన్నారు. కిషన్ రెడ్డి చెప్పిన ప్రకారం అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 179కి, 17 లోక్ సభ స్థానాలకు 26 పెరుగుతాయని చెప్పారని తెలిపారు. కానీ బిల్లులో ఈ పెరుగుదల లేదని అన్నారు. బీజేపీ ఎప్పుడూ తెలంగాణకు మిత్రుడు కాదని విమర్శించారు. 2014 ఏపీ పునర్విభజన బిల్లులోనే సీట్ల పెంపు హామీ ఉందని గుర్తు చేశారు. కానీ ఇప్పటి వరకు ఆ హామీని నెరవేర్చలేదని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు బీఆర్ఎస్ అనుకూలమేనని, కానీ డీలిమిటేషన్ బిల్లులో మాత్రం తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.

## పోలవరం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి

మొదటి పేజి తరువాయి

రిజర్వాయర్లు, చెరువులను నింపేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖపై ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. పోలవరం, వెలిగొండ, హంద్రీనీవా సహా పలు కీలక ప్రాజెక్టుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పోలవరం ప్రాజెక్టును ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, హోటళ్లు, షాపింగ్ ఏరియాలతో పాటు పోలవరం-పాపికొండలు-భద్రాచలం మార్గంలో బోటింగ్ సౌకర్యం కల్పించాలని సీఎం సూచించారు. గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును ప్రారంభించేలా పనులు వేగవంతం చేయాలన్నారు. ప్రాజెక్టులో కీలకమైన ఈసీఆర్ఎఫ్ డ్యామ్ గ్యాప్ 1, 2 పనులను వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాలని నిర్దేశించారు. పునరావాస పనులను వేగవంతం చేసి, నిర్వాసితుల తరలింపును నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటివరకు ప్రాజెక్టుకు రూ.27,089 కోట్లు ఖర్చు కాగా, మిగిలిన పనులకు మరో రూ.5,108 కోట్లు అవసరమని అధికారులు వివరించారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాలకు జీవనాడి అయిన వెలిగొండ ప్రాజెక్టు స్టేజ్-1 పనులను జూన్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని సీఎం లక్ష్యంగా నిర్దేశించారు. హంద్రీనీవా ద్వారా ఇప్పటివరకు 52 టీఎంసీల నీటిని రాయలసీమకు తరలించినట్లు అధికారులు తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలని, వంశధార నదిపై ప్రతిష్ఠాత్మకమైన నేరడి బ్యారేజ్‌కు అడ్డంకులు తొలగినందున వెంటనే టెండర్లు పిలవాలని ఆదేశించారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం, వరికెపుడిశెల ప్రాజెక్టు పనులనూ ముందుకు తీసుకెళ్లాలన్నారు. పోలవరం-నల్లమల సాగర్ అనుసంధానానికి సంబంధించిన డీపీఆర్‌కు త్వరగా ఆమోదం పొందేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలో చేపట్టిన జల సంరక్షణ చర్యల వల్ల భూగర్భ జలాలు గణనీయంగా పెరిగాయని అధికారులు సీఎంకు తెలిపారు. గతేడాది ఏప్రిల్‌తో పోలిస్తే ఈ ఏడాది 0.79 మీటర్ల మేర భూగర్భ జలాలు పెరిగాయని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురై నిర్వీర్యమైన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను పునరుద్ధరించేందుకు త్వరగా టెండర్లు పిలవాలని చంద్రబాబు ఆదేశించారు. ఈ సమీక్షలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అధికారంలోకి రాగానే మత్స్యకారుల హక్కులు కాపాడతాం

మొదటి పేజి తరువాయి

దేవుడు అన్నీ చూస్తున్నాడని వ్యాఖ్యానించారు. కళ్లు మూసుకుని తెరిచేలోపు మళ్లీ మన ప్రభుత్వం వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా ఆయన జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక మత్స్యకారులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ ప్రభుత్వ హయాంలో మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట వేశామని జగన్ గుర్తుచేశారు. రాష్ట్రంలో రూ.26 వేల కోట్లతో నాలుగు కొత్త పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్లు, ఆరు ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. మచిలీపట్నం, మూలపేట పోర్టుల పనులు 35 శాతం పూర్తి చేశామని, రామాయపట్నం పోర్టు పనులు దాదాపు పూర్తయ్యాయని వివరించారు. 2024 మార్చి 12న తాము జువ్వలదిన్నె హార్బర్‌ను వర్చువల్‌గా ప్రారంభించామని, కానీ నేటికీ దానిని మత్స్యకారులకు ఎందుకు అప్పగించలేదని కూటమి ప్రభుత్వాన్ని జగన్ ప్రశ్నించారు. చంద్రబాబు ప్రభుత్వం మత్స్యకారులకు మేలు చేయకపోగా, వారి పొట్ట కొడుతోందని విమర్శించారు. జువ్వలదిన్నె నుంచి మత్స్యకారులను తరిమివేసేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు. మార్చి 12న నారా లోకేశ్ జువ్వలదిన్నెను సందర్శించగా, 16న ఇక్కడ సీజ్ చేసిన బోట్లు ఎత్తుకెళ్లిపోయారని జగన్ ఆరోపించారు. అధికారంలో ఉన్న పెద్దలే ఈ దొంగతనం చేశారని, అందుకే ఒక్కరినీ అరెస్టు చేయలేదని అన్నారు. బోట్లు ఎత్తుకెళ్లేవారికి ముఖ్యమంత్రి కొడుకు ఆశీస్సులు ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. మూడేళ్లు కళ్లు మూసి తెరిచేలోగా గడిచిపోతాయని, ఆ తర్వాత వచ్చేది తమ ప్రభుత్వమేనని జగన్ ధీమా వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి రాగానే ప్రైవేట్ డిఫెన్స్ కంపెనీని ఇక్కడి నుంచి తరలిస్తామని హామీ ఇచ్చారు. ఫిషింగ్ హార్బర్లు మత్స్యకారుల హక్కు అని, వాటిని చంద్రబాబు తాత కూడా వారి నుంచి తీసుకోలేరని జగన్ స్పష్టం చేశారు.

## అన్నదాతల పొట్ట కొట్టడం అన్యాయం

హైదరాబాద్: పారిశ్రామికీకరణ పేరుతో పరిగి ప్రాంత రైతుల నుంచి బలవంతంగా సాగు భూములను లాక్కుంటున్నారంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రత్యక్ష పోరాటానికి దిగారు. వికారాబాద్ ఆర్డీవో కార్యాలయం వద్ద వందలాది మంది రైతులతో కలిసి ఆమె భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, భూసేకరణ నోటిఫికేషన్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తాతల కాలం నాటి సారవంతమైన భూములను నమ్ముకుని బతుకుతున్న అన్నదాతల పొట్ట కొట్టడం అన్యాయమని కవిత ఈ సందర్భంగా మండిపడ్డారు. రైతుల సమ్మతి లేకుండా ఏ ఒక్క ఎకరా భూమిని తీసుకోవడానికి వీల్లేదని, ప్రభుత్వం తన మొండివైఖరిని వీడకపోతే ఈ పోరాటాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. పారిశ్రామికీకరణ ముసుగులో భూసేకరణకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. కవిత పిలుపుతో ఈ ఆందోళనలో స్థానిక నాయకులు, తెలంగాణ జాగృతి కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో వికారాబాద్ పరిసరాల్లో ఉద్రిక్తత నెలకొంది. పరిస్థితిని గమనించిన పోలీసులు అక్కడ భారీగా మోహరించారు. కవిత రాకతో ఈ భూపోరాటం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది.

## కమిటీలలో సామాన్యులకు పెద్దపీట

అమరావతి: తెలుగుదేశం పార్టీలో నూతన నాయకత్వానికి, కొత్త సమీకరణాలకు అధిష్ఠానం శ్రీకారం చుట్టింది. పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీలను ప్రకటించింది. ఈ పునర్వ్యవస్థీకరణలో అత్యంత ముఖ్యమైన నిర్ణయంగా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏపీ మంత్రి నారా లోకేశ్‌ను నియమించారు. ఈ మేరకు టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. సీనియర్ల అనుభవానికి, యువత ఉత్సాహానికి సమ ప్రాధాన్యం ఇస్తూ, సామాజిక కోణంలో కమిటీలను కూర్పు చేసినట్లు ఆయన తెలిపారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు నాయుడు అన్ని సమీకరణాలను బేరీజు వేసుకుని ఈ కసరత్తు చేశారని పల్లా పేర్కొన్నారు. 29 మందితో పొలిట్‌బ్యూరో, 31 మందితో జాతీయ కమిటీ, 185 మందితో రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేశారు. పార్టీకి విధేయులుగా ఉంటూ, కష్టపడి పనిచేసిన వారికి ఈ నియామకాల్లో పెద్దపీట వేశామని స్పష్టం చేశారు. గతానికి భిన్నంగా, క్షేత్రస్థాయి కార్యకర్తలకు సైతం అత్యున్నత పదవులు కట్టబెడుతూ చంద్రబాబు సంచలన నిర్ణయం తీసుకున్నారని అన్నారు. గజపతినగరం మండల పార్టీ అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి, మంగళగిరి క్లస్టర్ ఇన్‌చార్జి గుత్తికొండ ధనుంజయ్‌కు నేరుగా పొలిట్‌బ్యూరోలో స్థానం కల్పించడమే ఇందుకు నిదర్శనమని వివరించారు. ఈ కమిటీల కూర్పులో సామాజిక న్యాయానికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు స్పష్టమవుతోంది. 185 మంది సభ్యులున్న రాష్ట్ర కమిటీలో 122 మంది బడుగు, బలహీన వర్గాల వారేనని పల్లా తెలిపారు. ఇందులో బీసీలకు 77 (40%), ఎస్సీలకు 25 (25%), ఎస్టీలకు 7 (3.8%), మైనార్టీలకు 13 (7%) చొప్పున స్థానాలు కల్పించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మహిళలకు పెద్దపీట వేశారు. రాష్ట్ర కమిటీలో 50 మంది మహిళలకు అవకాశం ఇవ్వగా... పొలిట్‌బ్యూరో, జాతీయ కమిటీల్లోనూ వారికి సముచిత స్థానం కల్పించారు. 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, నియోజకవర్గాల పునర్విభజన, 33 శాతం మహిళా రిజర్వేషన్లు వంటి భవిష్యత్ పరిణామాలను అంచనా వేస్తూ ఈ కమిటీలను రూపొందించారని పల్లా శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ నియామకాల ద్వారా నామినేటెడ్ పదవులు ఆశించి భంగపడిన వారికి న్యాయం చేశామని, పార్టీ బలోపేతానికి ఈ మార్పులు దోహదపడతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## బీహార్ నూతన ముఖ్యమంత్రిగా సామ్రాట్ చౌదరి ప్రమాణ స్వీకారం

మొదటి పేజి తరువాయి

మాజీ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తన పదవికి రాజీనామా చేసి రాజ్యసభకు వెళ్లడంతో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. దీంతో రాష్ట్రంలో బీజేపీ ప్రత్యక్ష నాయకత్వానికి మార్గం సుగమమైంది. ప్రమాణ స్వీకారానికి ముందు సామ్రాట్ చౌదరి రాజ్‌వంశీ నగర్‌లోని హనుమాన్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తలపాగా శపథం నెరవేర్చుకున్న సామ్రాట్

1990లో క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించిన సామ్రాట్ చౌదరి, 1999లోనే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేశారు. 2018 నుంచి బీజేపీలో కీలక నేతగా ఎదుగుతూ వచ్చారు. నితీశ్ కుమార్ బీజేపీతో తెగదెంపులు చేసుకుని మహాఘటబంధన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు, శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా ఉన్న సామ్రాట్ చౌదరి ఒక శపథం చేశారు. నితీశ్‌ను సీఎం పదవి నుంచి దించేంత వరకు తన తలపాగా (మురైఠా) తీయనని ప్రతిజ్ఞ చేశారు. ఈ పంతం ఆయన రాజకీయ జీవితంలో ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టింది. ఇప్పుడు సీఎంగా బాధ్యతలు చేపట్టి తన శపథాన్ని నెరవేర్చుకున్నారు.

అనుభవజ్ఞులైన డిప్యూటీ సీఎంలు

నూతన ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రులుగా బాధ్యతలు చేపట్టిన విజయ్ కుమార్ చౌదరి, విజేంద్ర ప్రసాద్ యాదవ్ ఇద్దరూ నితీశ్ కుమార్‌కు అత్యంత నమ్మకస్తులు, పరిపాలనలో అనుభవజ్ఞులు. విజయ్ కుమార్ చౌదరి గతంలో పలు కీలక శాఖలు నిర్వహించారు. ఇక, 79 ఏళ్ల విజేంద్ర ప్రసాద్ యాదవ్‌ను 'కోసీ ప్రాంత రాజకీయ చాణక్యుడు'గా పిలుస్తారు. 1990 నుంచి వరుసగా ఎన్నికల్లో గెలుస్తూ వస్తున్న ఆయన, ముఖ్యంగా విద్యుత్ రంగంలో చేసిన అభివృద్ధితో ప్రజల్లో మంచి పేరు సంపాదించారు. సామ్రాట్ చౌదరి నాయకత్వంలో ఈ అనుభవజ్ఞులైన నేతలతో కూడిన కొత్త ప్రభుత్వం, రాష్ట్ర అభివృద్ధిని కొనసాగిస్తూ ప్రజల ఆకాంక్షలను ఎలా నెరవేరుస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

## మహిళా రిజర్వేషన్లతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవద్దు

మొదటి పేజి తరువాయి

ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. భయాన్ని వ్యాప్తి చేయడం ఆపండి. రాజ్యాంగం లోని ఆర్టికల్ 81ను చదవండి. డీలిమిటేషన్ కేవలం జనాభాపైనే ఆధారపడదు. అవసరమైన ఇతర అంశాలను కూడా డీలిమిటేషన్ కమిషన్ పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. సీట్ల పెంపు కోసం ఏ ఫార్ములాను అనుసరించాలనే నిర్ణయాన్ని ఆ కమిషన్‌కే వదిలారు. అయినా ఎలాంటి కారణం లేకుండా మీరు రాజకీయాలు చేస్తున్నారు.. షేమ్ అని రామచందర్‌రావు తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్లతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవద్దని రేవంత్ అన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పెంపుపై అఖిలపక్ష భేటీ నిర్వహించాలని కోరారు. కీలక నిర్ణయాల్లో రాష్ట్రాలు, రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలి. డీలిమిటేషన్‌పై అన్ని రాష్ట్రాలు, రాజకీయపార్టీల ఏకాభిప్రాయం సాధించాలి. నియోజకవర్గాల పెంపులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయొద్దు. జాతీయస్థాయిలో విస్తృత అభిప్రాయ సేకరణ తర్వాతే డీలిమిటేషన్ చేయాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో రామచందర్‌రావు స్పందిస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇలాంటి అనుమానాలతు, వ్యాఖ్యలతో ఉత్తరాది, దక్షిణ్యాది మధ్య విభేదాలు సృష్టించవద్దని కిషన్ రెడ్డి అన్నారు.

### దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాల
## విషయంలో రాజీపడబోం

మొదటి పేజి తరువాయి

దేశ, రాష్ట్ర రాజకీయాలపై వారి మధ్య చర్చ జరిగింది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు బీఆర్ఎస్ నుంచి సంపూర్ణ మద్దతు ఉంటుందని, కానీ నియోజకవర్గాల పునర్విభజన బిల్లు విషయానికి వస్తే మాత్రం దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తి లేదని అన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు బీఆర్ఎస్ పూర్తి మద్దతు తెలుపుతుందని కేసీఆర్ ప్రకటించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే అసెంబ్లీలో మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం తీర్మానం చేశామని గుర్తు చేశారు. ఈ బిల్లుకు రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీలు మద్దతు పలుకుతారని తెలిపారు. అదే సమయంలో నియోజకవర్గాల పునర్విభజన బిల్లుపై కేసీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగేలా బిల్లు ఉంటే అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం లోక్ సభలో దక్షిణాది రాష్ట్రాలకు 24 శాతం సీట్లు ఉన్నాయని గుర్తు చేశారు. పునర్విభజన తర్వాత ఈ శాతం ఏమాత్రం తగ్గకూడదని సూచించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ జరిగితే జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని హెచ్చరించారు. బిల్లులోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత నియోజకవర్గాల పునర్విభజన బిల్లుపై పార్టీ తుది నిర్ణయం తీసుకుంటుందని కేసీఆర్ తెలిపారు. అంతవరకు మనం తొందరపడకూడదని పార్టీ నాయకులకు సూచించారు. ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న బహిరంగ సభ, ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## తెలంగాణ నుంచి 9 మంది మహిళా ఎంపీలు

హైదరాబాద్: పునర్విభజన బిల్లుతో రాష్ట్రంలో లోక్‌సభ నియోజకవర్గాల రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోనుంది. ప్రస్తుతమున్న వాటిని విభజించి కొత్తగా మరో 9 లేదా 10 లోక్‌సభ స్థానాలు ఏర్పాటు చేస్తారని అంచనా. దీంతో తెలంగాణ లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య 17 నుంచి 26 లేదా 27కు పెరగనుంది. అదనంగా వచ్చే వాటిలో గ్రేటర్ హైదరాబాద్ చుట్టుపక్కలే 3 లేదా 4 ఏర్పడనుండగా.. లోక్‌సభ ఎన్నికల్లో నగరమే కీలకం కానుంది. పునర్విభజనకు 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకుంటున్నారు. అప్పటికి రాష్ట్రంలో పది జిల్లాలున్నాయి. వీటిలో అత్యధికంగా రంగారెడ్డి ఉమ్మడి జిల్లా 52,96,741 జనాభాతో రాష్ట్రంలో మొదటిస్థానంలో, దేశంలో 17వ ర్యాంకులో ఉంది. ఈ జిల్లా ప్రస్తుతం చేవెళ్ల, మల్కాజిగిరి, సికింద్రాబాద్, భువనగిరి లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో విస్తరించి ఉంది. వీటి పరిధులన్నీ మారిపోయి కొత్త లోక్‌సభ నియోజకవర్గాలు రానున్నాయి. ఏ ప్రాంతం దేని పరిధిలోకి వస్తుందనేది పునర్విభజన తరవాతే తేలనుంది.

ప్రస్తుతమున్న మల్కాజిగిరి, సికింద్రాబాద్, హైదరాబాద్, భువనగిరి నియోజకవర్గాల పరిధిలో జనాభా అధికంగా ఉండటంతో వీటిని విభజించి కొత్తగా 3 లేదా 4 ఏర్పాటుచేసే అవకాశాలున్నాయి. మల్కాజిగిరి లోక్‌సభ స్థానం.. 2024 ఎన్నికల సమయంలో 37.79 లక్షల మంది ఓటర్లతో దేశంలోనే అగ్రస్థానంలో ఉండటం గమనార్హం. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలు వేరుపడి కొత్తగా మరో రెండు స్థానాలు రానున్నాయి. ఉమ్మడి మెదక్‌లో ప్రస్తుతం మెదక్, జహీరాబాద్ ఉండగా కొత్తగా మరొకటి మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్‌ను విభజించి అదనంగా మరొకటి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాలను విభజించి ఒకట్రెండు ఏర్పాటుచేసే సూచనలున్నాయి.

మహిళలకు తొమ్మిది ఇవ్వాల్సిందే..

ప్రస్తుతం తెలంగాణ నుంచి లోక్‌సభలో ఇద్దరు మహిళా ఎంపీలు డీకే అరుణ, కడియం కావ్య మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఏకంగా 9 మంది మహిళలు తెలంగాణ తరపున లోక్‌సభలో అడుగుపెట్టనున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం పరిశీలిస్తే ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల్లో మహిళలు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. 2029 లోక్‌సభ ఎన్నికల నాటికి 2026-27 జనాభా లెక్కలు అందుబాటులోకి రానున్నాయి. వాటి ఆధారంగానే వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మహిళలకు సీట్లను రిజర్వు చేయనున్నారని అంచనా. ఈ లెక్కన రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల నుంచి మహిళా ఎంపీలు లోక్‌సభకు వెళ్లే సూచనలున్నాయి. రాష్ట్రం యూనిట్‌గా తీసుకుని మహిళలకు లోక్‌సభ నియోజకవర్గాలను రిజర్వు చేయనున్నారని అధికారవర్గాలు చెబుతున్నాయి. మహిళలకు పార్లమెంటు ఎన్నికల్లో ప్రధాన పార్టీలు పెద్దగా టికెట్లు ఇవ్వడం లేదు. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ముగ్గురికి, భాజపా, భారాస ఒక్కొక్కరికి మాత్రమే ఇచ్చాయి. 2029 ఎన్నికల్లో కచ్చితంగా ప్రతి పార్టీ వారికి 9 టికెట్లు ఇవ్వాల్సిందే. ఈ నేపథ్యంలో ఇప్పటి నుంచే మహిళా నేతలకు రాజకీయంగా ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుందని సీనియర్ నేతలు అంటున్నారు. 2024 ఎన్నికల్లో అన్ని లోక్‌సభ స్థానాలకు కలిపి 12,459 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా.. వారిలో 8,360 మంది చివరికి బరిలో నిలిచారు. వీరిలో మహిళలు 800(9.6%) మంది మాత్రమే ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో 33 శాతానికి వారి వాటా పెరగనుంది. దేశవ్యాప్తంగా 47.63 కోట్ల మంది మహిళా ఓటర్లున్నారు.

## కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు.. పవన్ కీలక ఆదేశాలు

అమరావతి: 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించినట్లు ఏపీ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. మంగళగిరిలోని ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వివిధ అంశాలపై చర్చించారని, ప్రధానంగా నిడదవోలు నియోజకవర్గంలో పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి వివరాలపై సమీక్షించారన్నారు..అదే విధంగా గోదావరి పుష్కరాల నిర్వహణపై దిశానిర్దేశం చేసినట్లు మంత్రి దుర్గేశ్ వెల్లడించారు. 2027 జూన్ 26 నుండి జులై 7 వరకు జరిగే గోదావరి పుష్కరాలను కుంభమేళా తరహాలో వైభవంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించినట్లు మంత్రి దుర్గేశ్ చెప్పారు. 12 ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ మహా ఉత్సవానికి సుమారు 10 కోట్ల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని అంచనా వేశామని, భక్తుల సౌకర్యాలకు, భద్రతకు పెద్దపీట వేయాలని భావించినట్లు వెల్లడించారు. రాజమహేంద్రవరంతో పాటు గోదావరి పరివాహక ప్రాంతాల్లోని ఘాట్ల ఆధునీకరణ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని మంత్రి దుర్గేశ్ పేర్కొన్నారు. భక్తుల కోసం ప్రత్యేక వసతులు, మంచినీరు, పారిశుధ్యం మరియు విశ్రాంతి గదుల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. కోట్లాదిగా తరలివచ్చే భక్తుల భద్రతకు పెద్దపీట వేయాలని, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర కార్యాచరణను సిద్ధం చేయాలని పవన్ కల్యాణ్ ఆదేశించారని వివరించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భక్తుల రద్దీని క్రమబద్ధీకరించనున్నట్లు మంత్రి దుర్గేశ్ వెల్లడించారు. పుష్కర ఏర్పాట్లపై త్వరలోనే రాజమహేంద్రవరంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. ఈ భేటీలో క్షేత్రస్థాయి సమస్యలు, తీసుకోవాల్సిన చర్యలపై పలు నిర్ణయాలు తీసుకోనున్నామన్నారు. రాష్ట్ర గౌరవం ఇనుమడించేలా, ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఈ గోదావరి పుష్కరాలను నిర్వహించబోతోందని మంత్రి దుర్గేశ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## తెలంగాణలో భగ్గుమన్న సూరీడు.. పలు జిల్లాల్లో 43 డిగ్రీలు దాటిన ఎండలు

హైదరాబాద్: తెలంగాణలో భానుడు ఉగ్రరూపం ప్రదర్శిస్తున్నాడు. రాష్ట్రవ్యాప్తంగా ఎండలు మండిపోతుండటంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఏప్రిల్ మధ్యలోనే ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. వాతావరణ శాఖ నివేదికల ప్రకారం నల్గొండ జిల్లా అడవి దేవులపల్లి మండలంలో అత్యధికంగా 43.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. జగిత్యాల జిల్లా కోరుట్లలో 43.4 డిగ్రీలు, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో 43.3 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. ఆదిలాబాద్‌లో 43.2 డిగ్రీలు నమోదు కాగా, సిద్దిపేట, కామారెడ్డి, కరీంనగర్, మంచిర్యాల, సిరిసిల్ల, సంగారెడ్డి జిల్లాల్లో కూడా పగటి ఉష్ణోగ్రతలు 42.8 డిగ్రీలకు పైగా ఉన్నాయి. ఉదయం 8 గంటల నుంచే ఎండ తీవ్రత ప్రారంభమై మధ్యాహ్నానికి గరిష్ఠ స్థాయికి చేరుకుంటోంది. తీవ్రమైన ఎండలకు తోడు ఉక్కపోత కూడా అధికంగా ఉండటంతో జనం ఇళ్లకే పరిమితమవుతున్నారు. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ కీలక హెచ్చరిక జారీ చేసింది. రానున్న ఐదు రోజుల పాటు ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని, ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మార్కును కూడా దాటవచ్చని అధికారులు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## (రాగి అంబలి)పంపిణీ చేసిన బొల్లు వెంకటయ్య యాదవ్

-వెల్జాల్ చలివేంద్రం దగ్గర రాగి అంబలి పంపిణి

-మానవసేవ యే మాధవసేవ అంటూ

బొల్లు వెంకటయ్య యాదవ్ ఆధ్వర్యంలో రాగి అంబలి పంపిణి




నేటిశుభోదయ:తలకొండపల్లి (ఏప్రిల్:15)రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన చలివేంద్రం దగ్గర తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామనికి చెందిన బొల్లు వెంకటయ్య యాదవ్ ఆధ్వర్యంలో వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు రాగి అంబలి పంపిణి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా బొల్లు వెంకటయ్య యాదవ్ మాట్లాడుతూ.... వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహర్తిని తీర్చడానికి మంచి ఆలోచనతో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు,మాజీగా,అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు.గ్రామంలో గెలిచిన ఓడిన ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుమణి రాఘవేందర్ గౌడ్,విజయ్ యాదవ్,బొల్లు వినోద్ యాదవ్,మొగిలి చేట్టి లింగం, సాయి, ఆరిఫ్,సతీష్ చారి,షాఫీ, ,పృధ్వి,గ్రామస్తులు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## పోలియో వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మేయర్ పునుకొల్లు నీరజ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని ఆరోవ డివిజన్ పల్లె దవాఖాన (ఆయుష్ ఆరోగ్య మందిర్), ఖానాపురం హవేలి వద్ద బుధవారం పోలియో వ్యాక్సిన్ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని నగర మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పోలియో నిర్మూలనకు ఈ వ్యాక్సిన్ కార్యక్రమాలు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించేందుకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, డాక్టర్ శ్రీయ, ఏఎన్ఎం ప్రమీల రాణి, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి పల్లా కిరణ్ కుటుంబం

– పల్లా మనస్సు వెన్న ముద్ద



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజా బాంధవుడు, పేదల పక్షపాతి, ప్రముఖ సమాజ సేవకులు పల్లా కిరణ్ పుట్టినరోజు సందర్భంగా పల్లా కిరణ్ సైన్యం ఆధ్వర్యంలో అనాధలకు, నిరుపేదలకు, అభాగ్యులకు, వృద్ధులకు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు వారి మధ్యలోనే పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది. ఖమ్మం నగరంలో ప్రముఖ సమాజ సేవకులు పల్లా కిరణ్ పుట్టినరోజు సందర్భంగా పల్లా కిరణ్ బాటలో నడుస్తూ పల్లా కిరణ్ సైన్యం ఆధ్వర్యంలో సెయింట్ మేరీస్, అనాధ బాలికల ఆశ్రమంలో అనాధ పిల్లల సమక్షంలో పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి, పిల్లలకు రుచికరమైన అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది. మిషన్ హాస్పిటల్ ప్రాంగణంలో అనాధ వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు ఉచితంగా కాటన్ చీరలు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్లో క్షయ (టిబి), క్యాన్సర్ వ్యాధులతో బాధపడుతున్న నిరుపేద పేషెంట్స్ కు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా రోడ్డు పక్కన గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ఎవరూ లేని నిరుపేద మహిళలకు బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పల్లా కిరణ్ సైన్యం సభ్యులు 50 మంది వరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా కిరణ్ సైన్యం సభ్యులను ప్రశంసలు కురిపిస్తూ ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా వివిధ వర్గాల



ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు ఉదాహరణకు సంవత్సరానికి రెండు సార్లు ఉచిత మోగా వైద్య శిబిరం నిర్వహించుట, కరోనా సమయంలో 3000 వేల మందికి మామిడికాయ పచ్చడి పంపిణీ, ప్రైవేటు టీచర్స్ పేదలకు బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ, వరదల సమయంలో నిత్యం అందుబాటులో ఉంటూ వరద బాధితులకు ఆహారం, నీరు, నిత్యావసర సరుకులు దుస్తులు పంపిణి ఇలా అన్ని వర్గాల ప్రజలకు అనేక సందర్భాల్లో అన్న దానాలు, నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు ప్రాథమిక, ఉన్నత విద్య కొరకు ఆర్థిక సహాయం. వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు, అనాధ బాల, బాలికలకు యువతకు నిత్యం అనేక విధాలుగా అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తు అండగా ఉండడం సంతోషంగా ఉన్నదని వ్యక్తం చేశారు.

## రావూరి కరుణ సైదాబాబు ఆధ్వర్యంలో చెక్కల పంపిణీ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల 15వ డివిజన్లో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయడం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావూరి కరుణ సైదుబాబు పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ పెద్దలు సంక్రాంతి నాగేశ్వరావు, భూమిశెట్టి సత్యం, వడ్డెపూడి మల్లేశ్వరరావు, రెడ్డిబోయిన కోటేశ్వరరావు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చెక్కుల



తీసుకున్న 15 డివిజన్ ఆడబిడ్డలు మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మన అభివృద్ధి ప్రదాత మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి, శ్యాంబాబు దంపతులు

– షార్ట్ సర్క్యూట్ తో సర్వం కోల్పోయిన కుటుంబానికి నిత్యవసరుకులు పంపిణీ

– అండగా ఉంటాం మనోధైర్యం ఇచ్చిన కౌన్సిలర్ వరలక్ష్మీ



వైరా , నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీలోని 20వ వార్డులో నివసిస్తున్న బొడ్డుపల్లి నరసింహ చారి ఇల్లు మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయ్యి సర్వసం కోల్పోయిన నరసింహ చారి కుటుంబం. విషయం తెలుసుకున్న 20 వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు,కాంగ్రెస్ పార్టీ డాక్టర్స్ మెడికల్ హెల్త్ విభాగ జిల్లా చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, కొనిజర్ల మండల ఆర్ ఐ నరేష్, జిపిఓ కిషోర్ లతో కలిసి ఇల్లు పరిశీలించారు. అనంతరం విద్యుత్ విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ ఎలా జరిగింది అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సుమారు 1,50,000 ఆస్తి నష్టం జరిగిందని బొడ్డుపల్లి నరసింహ చారి కుటుంబం భోరున విలపించారు. అండగా ఉంటామని వారికి మనోధైర్యం ఇచ్చారు. అలాగే 20 వార్డులో ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. అలాగే సుమారు నెలకు సరిపోను నిత్యావసర సరుకులను ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పువ్వాళ్ళ పద్మజ, బిక్య ,దర్గయ్య, పండు వెంకటేశ్వర్లు ,రాజు పృథ్వి ,ముస్తఫా, గోపి కాజా మహాలక్ష్మి నాగమణి వెంకటేశ్వర్లు, గోపి తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు నామినేటెడ్ పదవుల్లో జనాభా దాబాషా ప్రకారం అవకాశం కల్పించాలి

– బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి



హైదరాబాద్, నేటి శుభోదయ ::: జనాభా దామాషా ప్రకారం బీసీలకు త్వరలో భర్తీ చేసే నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ముఖ్యమంత్రికి , పిసిసి అధ్యక్షుడికి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన హైదరాబాద్ హిమాయత్ నగర్ లోగల బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం లో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బాపురాజుతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ గత ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల సందర్భంగా బీసీలకు ఎమ్మెల్యే ఎంపీ టికెట్లు అడిగితే గెలుపు గుర్రాలకి టికెట్లు ఇస్తామని చెప్పి బీసీలకు ఎక్కువ టికెట్లు ఇవ్వలేదని అధికారంలోకి వచ్చిన తర్వాత నామినేటెడ్ పదవుల్లో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పి ఇప్పుడు అది కూడా చేయడం లేదని ఏదో తూ తూ మంత్రంగా ప్రాధాన్యత లేని పదవులను బీసీలకు కట్టబెడుతూ కేవలం ఒకే ఒక కులానికి అన్ని పదవులు కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీకి సంబంధం లేని వ్యక్తులకు కార్పొరేషన్ పదవులు కట్టబెడుతూ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీని నమ్ముకున్న బీసీలకు మాత్రం మొండి చేయి చూపిస్తున్నారని అన్నారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభలో బిల్లు ఆమోదిస్తే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అడ్డుకున్నదని అందువల్ల బీసీలకు తీరని అన్యాయం జరిగిందని ఐనప్పటికీ తమ పార్టీ తరఫున 42 శాతం సీట్లు కేటాయిస్తామన్న కాంగ్రెస్ పార్టీ తన మాటను నిలబెట్టుకోకపోయినప్పటికీ ప్రజలు జనరల్ స్థానాల్లో పోటీ చేసిన బీసీలను గెలిపించారని ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో 61 శాతం బీసీలను గెలిపించారని ఇది బీసీల చైతన్యానికి నిదర్శనం అని అందువల్ల బీసీల చైతన్యాన్ని గుర్తించి త్వరలో భర్తీ చేసే నామినేటెడ్ పదవుల్లో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీలకు ఇచ్చిన 21 హామీలలో ఏ ఒక్కటి నెరవేర్చలేక పోయారని ప్రత్యేక కమిటీ వేసి అఖిలపక్ష బీసీ సంఘాల నాయకులను అందులో బాధ్యులుగా చేర్చుకొని అందరి సూచనల మేరకు బీసీల అభివృద్ధి కొరకు తగు చర్యలు చేపట్టాలని ఇప్పటికే రెండున్నర సంవత్సరాలు పూర్తయిందని మరో రెండున్నర సంవత్సరాల మాత్రమే మిగిలి ఉన్నది అని ఈ సమయంలో బీసీలకు చేయాల్సినవి వారికి ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని ఆయన గుర్తు చేశారు.

## గ్రామీణ అభివృద్ధితో ప్రజల జీవన ప్రమాణాల పెంపు లక్ష్యం

: డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క


– కల్లూరులో రూ.10.50 కోట్లతో 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభం



ఖమ్మం, కల్లూరు, నేటి శుభోదయ ::: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో ప్రజల జీవన ప్రమాణాల పెంపు లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బుధవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి



శ్రీనివాస రెడ్డి, ఎన్.పి.డి.సి.ఎల్ సీఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండలంలో పర్యటించారు. ముందుగా కల్లూరు మండలంలో నారాయణపురం గ్రామంలో 2 కోట్ల 75 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి శంకుస్థాపన చేసి, 10 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించిన వైద్య విధాన పరిషత్‌కు చెందిన 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి గ్రామానికి నాణ్యమైన విద్యుత్, వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు అందించడమే లక్ష్యమని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. కల్లూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ద్వారా కల్లూరు, తల్లాడ, పెనుబల్లి మండలాల పరిసర పలు గ్రామాలకు చెందిన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చే లక్ష్యంతోనే ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతున్నదని



తెలిపారు.33/11 కేవి విద్యుత్ ఉపకేంద్రం ద్వారా పరిసర గ్రామాలకు నిరంతర విద్యుత్ సరఫరా మెరుగుపడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రజలకు సమీపంలోనే మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఈ ఆసుపత్రి కీలకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని, విద్యుత్, ఆరోగ్య రంగాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసాచారి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, వైద్యాధికారులు, విద్యుత్ శాఖ, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి దృష్ట్యా వికారాబాద్‌లో చలివేంద్రం ప్రారంభం

ప్రారంభించిన చైర్ పర్సన్ గడ్డం అనన్య



వికారాబాద్ 15ఏప్రిల్ నేటి శుభోదయ :వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ముందు రైతులు, ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా చలివేంద్రాన్ని ప్రారంభించారు. స్వర్గీయ గడ్డం శైలజమ్మ జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండాకాలంలో ప్రజలకు చల్లని తాగునీరు అందించడం ఎంతో మంచి సేవ కార్యక్రమమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ముందుండి నిర్వహించిన ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్ మరియు పాలకవర్గాన్ని అభినందించారు.వికారాబాద్ రైతు బజార్, కూరగాయల మార్కెట్ (బిట్ల) వద్ద ఈ చలివేంద్రాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని ఏఎంసీ చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ మల్లేశం, సెక్రటరీ ఫాసియొద్దీన్, డైరెక్టర్లు రాజునాయక్, పాపిరెడ్డి, నాయకులు విజయ్, నరేందర్, ఇమ్రాన్, మార్కెట్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ రామాలయ ఉత్సవాల్లో వైభవంగా రథోత్సవం

: భక్తులకు అన్నదానం



గజ్వేల్ 15 ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ:సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని పురాతన రామాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రథోత్సవం కన్నులపండువగా జరిగింది. పట్టణ పురవీధుల్లో సాగిన ఊరేగింపులో వందలాది భక్తులు పాల్గొని గోవింద, రామా నామస్మరణ చేశారు. ఈ సందర్భంగా గజ్వేల్లోని శివసాయి ఆనియన్ మర్చంట్ యాజమాన్యం శివ ఆధ్వర్యంలో భక్తులకు దద్దోజనం (పెరుగన్నం) ప్రసాదం, మంచినీటి సదుపాయం కల్పించారు. భక్తులు ఆకలి తీర్చిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి ఆలయ ధర్మకర్త నంగునూరి సత్యనారాయణ, మాల్యల భద్రయ్య, కాపర్తి వైకుంఠం, కల్లూరి సత్యనారాయణ, కీల శేఖర్, కీల కుమార్,నోముల సంతోష్ , కుమ్మరి పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## గురుదోట్ల గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి సీసీ రోడ్ ప్రారంభం




వికారాబాద్ 15 ఏప్రిల్ నేటి శుభోదయ :వికారాబాద్ జిల్లా ధరూర్ మండలం గురుదోట్ల గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఎస్. రాములు నాయకత్వం వహించగా, ఉప సర్పంచ్ కె. లావణ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆరిఫ్ ఖాన్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కె. బాల్ రాజ్, గ్రామ పెద్దలు మరియు పాలక వర్గాల సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ, ఆయన చూపిన సమానత్వం విద్య హక్కుల మార్గాన్ని అందరూ అనుసరించాలని నాయకులు పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని వారు పేర్కొన్నారు.అనంతరం



గ్రామ అభివృద్ధిలో భాగంగా ఇటీవల నిర్మించిన సీసీ రోడ్డును సర్పంచ్ ఎస్. రాములు చేతుల మీదుగా ప్రారంభించారు. గ్రామ ప్రజలకు సౌకర్యంగా రవాణా సదుపాయం కల్పించడమే లక్ష్యంగా ఈ రోడ్డును నిర్మించినట్లు తెలిపారు. రోడ్ ప్రారంభంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ గ్రామ పంచాయతీకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. గ్రామ అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని గ్రామ పంచాయతీ ప్రతినిధులు తెలిపారు.

## పాలెపు ఆధ్వర్యంలో చెక్కులు పంపిణీ చేసిన పాలెపు విజయ వెంకటరమణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో బుధవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలతో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ నాయకత్వంలో స్థానిక 44వ డివిజన్ లో కళ్యాణ లక్ష్మి ఆరు చెక్కులను లబ్ధిదారులకు స్వయంగా వారి ఇంటి వద్దకు వెళ్లి అందజేసిన 44 వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆడపిల్లల పెళ్లి సందర్భంగా వారి తల్లిదండ్రులకు ఆర్థిక సహాయార్థం కళ్యాణ లక్ష్మి చెక్కులను మంజూరు చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఖమ్మం నియోజకవర్గం లో ప్రజా సంక్షేమానికి మంత్రి తుమ్మల నాగేశ్వరావు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి వీరన్న, డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామన్నపేటలో బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆర్ పివి అధినేత సాధిక్ ఆలీ



ఖమ్మం, నేటి శుభోదయ ::: భారత రాజ్యాంగ నిర్మాత డావ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకల్లో ఆర్ పి వి అధినేత సయ్యద్ సాదిక్ పాల్గొని ప్రసంగించారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యం మతేతర రాజ్యాంగ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అందించిన భారతీయులకు మహిళలకు విద్యా వైద్యం వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు అన్ని వర్గాలకు అధికారం పొందే అవకాశం ఓటు అనే ఆయుధాన్ని సామాన్యుడి చేతిలో పెట్టిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. రామన్నపేట గ్రామంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పేంటు సాబ్, చాంద్, జాని, న్యాయవాది నాగుల్ మీరా, అంబేద్కర్ పూలే అంబేద్కర్ ఐడియాలజీ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పెళ్లూరి విజయకుమార్, రాజ్యాంగ పరిరక్షణ వేదిక రామన్నపేట శాఖ సభ్యులు పాల్గొని ఘనంగా జయంతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

# పులిగుండాల ప్రాజెక్ట్‌ను దేశంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

**: డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**- పులిగుండాల ప్రాజెక్ట్ పరిసరాల్లో కాటేజీల నిర్మాణానికి 4 కోట్లు మంజూరు**

**- కనకగిరి హిల్స్ అభివృద్ధి పనులు తక్షణమే ప్రారంభించాలి**

**- పర్యాటకుల సౌలభ్యం కోసం డబుల్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలి**

**- పెనుబల్లి మండలం బ్రాహ్మల్ల కుంట గ్రామంలో పులిగుండాల ట్యాంక్ వద్ద పులిగుండాల ఎకో టూరిజం ప్రాజెక్ట్ ను ప్రారంభించి, పరిశీలించిన డిప్యూటీ సీఎం, మంత్రివర్యులు పొంగులేటి**

ఖమ్మం, పెనుబల్లి, నేటి శుభోదయ ::: పెనుబల్లి మండలం బ్రాహ్మల్లకుంట గ్రామంలోని పులిగుండాల ట్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన పులిగుండాల ప్రాజెక్ట్‌ను దేశంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. డిప్యూటీ సీఎం బుధవారం, రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పిసిసిఎఫ్ సువర్ణ, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ భీమా నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ లతో కలిసి పులిగుండాల ఎకో టూరిజం ప్రాజెక్ట్ ను ప్రారంభించి పరిశీలించారు. ఈ సందర్భంగా బోటింగ్, వాటర్ ఫాల్స్, జంగిల్ సఫారీ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఈ అందమైన ప్రదేశాన్ని పరిచయం చేసిన స్థానిక ఎమ్మెల్యే, డి.ఎఫ్.ఓ. లకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎకో టూరిజం అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, తెలంగాణలోని ప్రకృతి సౌందర్యాలను ప్రపంచానికి పరిచయం చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. కనకగిరి హిల్స్ అభివృద్ధిని తక్షణమే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పులిగుండాల ప్రాజెక్ట్ నీటి పరిసర ప్రాంతాల్లో రెండు వైపులా కాటేజీల నిర్మాణానికి 4 కోట్లు సిఎస్ఆర్ నిధుల నుండి మంజూరు చేయనున్నట్లు తెలిపారు. పనుల అమలుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను వెంటనే సిద్ధం చేసి, పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయి, ఎప్పుడు పూర్తవుతాయి అనే కాలపట్టికను సిద్ధంగా ఉంచాలని అధికారులకు సూచించారు. పర్యాటకులు ఈ ప్రాంతానికి సులభంగా చేరుకునే విధంగా డబుల్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు వెంటనే పంపించాలని ఆదేశించారు. ఈ ప్రాంతంలో ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేస్తే స్థానిక ప్రజలకు విస్తృత స్థాయిలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యాటక రంగాన్ని విస్తృతంగా ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులో పులిగుండాల ప్రాజెక్ట్‌ను దేశంలోని ప్రముఖ పర్యాటక కేంద్రాలలో ఒకటిగా అభివృద్ధి చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కనకగిరి హిల్స్ వంటి అందమైన ప్రాంతాలను సందర్శించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి రాష్ట్రానికి ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎకో టూరిజం క్రింద రాష్ట్రంలో టాప్ 3 గమ్యస్థానాలలో ఒకటిగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి అవసరమైన పూర్తి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని, అన్ని విధాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎకో టూరిజం అభివృద్ధిపై పూర్తి దృష్టి సారించిందన్నారు. అలాగే ఈ ప్రాంతానికి వెళ్లే యాక్సెస్ రోడ్డు ను డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేయడానికి తక్షణమే అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం ప్రారంభించి మిగిలిపోయిన సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను ప్రస్తుత ప్రభుత్వం వేగంగా పూర్తి చేస్తోందన్నారు. స్థానిక ఎమ్మెల్యే సూచన మేరకు ఆ ప్రాజెక్ట్ నుండి ఈ ప్రాంతానికి నీటిని తీసుకువచ్చి నిరంతర నీటి సరఫరా కల్పించే అవకాశాలను పరిశీలిస్తామని తెలిపారు. సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసి, సాధ్యమైతే ఈ పనులను పూర్తి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ చెట్లు లేకుండా జీవనం సాధ్యం కాదని, మనిషి జీవితం చెట్లపై ఆధారపడి ఉందని తెలిపారు. మనకు అవసరమైన ఆక్సిజన్ చెట్ల నుంచే లభిస్తుందని, మనిషి అవసరాలకు ఉపయోగించే మంచం వంటి అనేక వస్తువులు కూడా చెట్ల నుంచే వస్తాయని తెలిపారు. అటవీ సంరక్షణకు ప్రభుత్వం, మంత్రులు ప్రతిష్ఠాత్మకంగా కృషి చేస్తున్నారని తెలిపారు. కనకగిరి హిల్స్‌కు ఎకో టూరిజం క్రింద నిధులు, నీలాద్రి హిల్స్‌కు దేవాలయ పర్యాటక అభివృద్ధి క్రింద నిధులను డిప్యూటీ సీఎం, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మంజూరు చేయడం జరిగిందన్నారు. మన చుట్టూ ఉన్న అందమైన ప్రకృతిని కాపాడేందుకు అధికారులు ఎంతో శ్రమిస్తున్నారని తెలిపారు. పులిగుండాల ఎకో టూరిజం ప్రాజెక్ట్ ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా, మన సంస్కృతి, వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసే అవకాశం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





## 1983లో ఇల్లందులో బుగ్గ వాగుకు వరదలు

**మరువలేని జ్ఞాపకాలుగా మారిన నాటి సంఘటనలు**




ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: 1983 ఆగస్టులో భారీ వర్షాల కారణంగా ఇల్లందులోని బుగ్గ వాగుకు వరదలు వచ్చాయని, బుగ్గవాగు వంతెన పైనుంచి వరద నీరు ప్రవహించి కళాసి బస్తీ వరకు జలమయమయ్యిందని, ఈ విషయాన్ని పట్టణ ప్రజలు ఎప్పటికీ మరువలేరని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణ తెలిపారు. ఈ సంఘటనను దృష్టిలో పెట్టుకుని తర్వాత కాలంలో ఇల్లందులో బుగ్గ వాగుపై వంతెన ఎత్తును పెంచుతూ కొత్తగా బ్రిడ్జి నిర్మించారని ఆయన తెలిపారు. ఈ వరదల వలన రవాణా సౌకర్యాలకు తీవ్ర అంతరాయం కలిగిందని, ప్రజాజీవనం స్తంభించిపోయిందని ఆయన తెలియ జేశారు. 1986 ఆగస్టులో గోదావరి నదిలో వచ్చిన అకస్మాత్తు వరదల కారణంగా భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయం తీవ్ర ప్రమాదాన్ని ఎదుర్కొంది. భద్రాచలంలోని ప్రధాన వీధులు, అనేక నిర్మాణాలు, కాటేజీలు సుమారు ఐదు రోజులపాటు నీట మునిగాయి. స్థానిక ప్రజలలో అనేకమంది దేవాలయ మంటపాలలో ఆశ్రయం పొందారు. కళ్యాణ మండపగోపురం మినహా పూర్తిగా నీటిలో మునిగిపోయింది. ఆలయ అర్చకులు వరదల సమయంలో కూడా దేవాలయంలోనే ఉండి నిత్య కర్మలను నిర్వహించారు. దాదాపు నాలుగు దశాబ్దాల క్రితం వచ్చిన గోదావరి వరదలను జిల్లా ప్రజలు ఎన్నటికీ మరువలేరని సీనియర్ జర్నలిస్టు సూర్యనారాయణ అభిప్రాయపడ్డారు.

## తెలంగాణ ప్రకృతి సంపదను ప్రపంచానికి పరిచయం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**డబుల్ రోడ్డుకు గ్రీన్ సిగ్నల్, సీతారామ జలాల మళ్లింపుపై అధ్యయనం**

**- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



ఖమ్మం, పెనుబల్లి, నేటి శుభోదయ ::: పెనుబల్లి మండలం బ్రాహ్మల్లకుంట పరిధిలోని పులిగుండాల ఎకో టూరిజం ప్రాజెక్టును బుధవారం తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి ప్రారంభించారు. అలాగే వారు జంగిల్ సఫారీ, బోటింగ్‌లను ప్రారంభించి ప్రకృతి ఒడిలో కాసేపు విహరించారు.

**- అభివృద్ధి బాటలో 'కనకగిరి'**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ తెలంగాణలోని అపురూపమైన ప్రకృతి సంపదను ప్రపంచానికి పరిచయం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. "పులిగుండాలను రాష్ట్రంలోని మొదటి మూడు ఉత్తమ పర్యాటక కేంద్రాలలో ఒకటిగా నిలబెడతాం. పర్యాటకుల రాకపోకలకు వీలుగా ఇక్కడికి వెళ్లే మార్గాన్ని వెంటనే డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేసేందుకు అనుమతులు మంజూరు చేస్తాం" అని ప్రకటించారు. కనకగిరి హిల్స్ అభివృద్ధికి తక్షణమే కార్యాచరణ ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.

**- సీతారామ నీళ్లతో నిరంతర జలకళ**

స్థానిక ఎమ్మెల్యే విన్నపం మేరకు.. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నుంచి పులిగుండాలకు నీటిని మళ్లించే సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. తద్వారా వేసవిలోనూ ఈ ప్రాంతం జలకళతో ఉట్టిపడుతుందని, పర్యాటక రంగానికి ఊతమివ్వడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, పీసీసీఎఫ్ సువర్ణ, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్ దత్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన మేయర్ పునుకొల్లు నీరజ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 51, 6, 4 డివిజన్లలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ హాజరై అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ చీరలను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం పలు పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా ఆరు గ్యారంటీల ద్వారా మహిళల జీవనోపాధిని మెరుగుపరచడానికి ఉచిత సేవలు, సౌకర్యాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు, కార్పొరేటర్లు, శీలంశెట్టి రమ వీరభద్రం, నాగండ్ల కోటేశ్వరరావు, దండా జ్యోతి రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం, విద్యుత్ రంగాల అభివృద్ధికి ప్రాధాన్యత

**తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**- డిప్యూటీ సీఎం భట్టితో కలిసి కల్లూరు మండలంలో పర్యటన**



ఖమ్మం, కల్లూరు, నేటి శుభోదయ ::: రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఇందులో భాగంగానే విద్యుత్, ఆరోగ్య రంగాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలంగాణ రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. బుధవారం కల్లూరు మండలంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి ఆయన పర్యటించారు. కల్లూరులో రూ. 10.50 కోట్లతో నిర్మించిన 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించడంతో పాటు, నారాయణపురంలో రూ. 2.75 కోట్లతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు సమీపంలోనే మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఈ ఆసుపత్రి కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అలాగే కొత్తగా నిర్మించనున్న విద్యుత్ ఉపకేంద్రం ద్వారా పరిసర గ్రామాలకు విద్యుత్ సరఫరా మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తోందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, ఎన్.పి.డి.సి.ఎల్ సీఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసాచారి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## 48వ డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ



ఖమ్మం, నేటి శుభోదయ :: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని 48 డివిజన్లో బుధవారం డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ, రామారావు స్థానిక అంబేద్కర్ నగర్ ప్రాంతంలో లాంచనంగా ప్రారంభించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అంబేద్కర్ నగర్ ప్రాంతంలోని మహిళలు తమ ఓటర్ గుర్తింపు పత్రంను మెప్మా, అంగన్వాడి సిబ్బందికి అందించి ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఇందిరమ్మ చీరలను తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తోట గోవిందమ్మ, రామారావు మాట్లాడుతూ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలను వారికి అందించడమే ప్రజాప్రతినిధిగా మా బాధ్యత అని అదే దిశగా ప్రతి సంక్షేమ పథకం ప్రజలకు చేరే విధంగా అహర్నిశలు మేము కృషి చేస్తుంటామని తెలిపారు. ఈరోజు పార్టీలకతీతంగా ప్రోటోకాల్ పాటిస్తూ డివిజన్ కార్పొరేటర్ గా రాష్ట్ర ప్రభుత్వ పథకాన్ని ప్రజలకు అందించే క్రమంలో మాకు అవకాశం ఇచ్చి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి సహకరించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ కి, కమిషనర్ కి, మెప్మా సీ.ఈ.వో కి , సిబ్బందికి ఈ వేదిక ద్వారా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు వంగాల వెంకట్, చేతి కృష్ణ, బాబా, కిషన్ నాయక్, కునుపూరి మహేష్, రవీందర్, మస్తాన్, ఆర్టీసీ బాబు, లింగా రెడ్డి, అంగన్వాడి, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## మున్నూరు కాపు వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు గా కనకం జనార్దన్

**- అభినందించిన గుండాల కృష్ణ**



ఖమ్మం, నేటి శుభోదయ ::: మున్నూరు కాపు వెల్ఫేర్ సొసైటీ నూతన అధ్యక్షులు గా కనకం జనార్దన్ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం కార్యాలయంలో బుధవారం జరిగిన సొసైటీ సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. అనంతరం నూతన అధ్యక్షులతో పాటు మాజీ అధ్యక్షులు మేకల బిక్షయ్యను సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ లో సొసైటీ ద్వారా కులస్తులకు మరింత సేవ చేయాలని పేర్కొన్నారు. మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం లో సౌకర్యాలు మెరుగు పరచాలని అన్నారు. బహుజనులను కలుపుకొని రాజ్యాధికారం దిశగా పయ నించాలని, దీనికి నూతన అధ్యక్షులు పూనుకోవాలన్నారు. మున్నూరు కాపుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ ట్రెజరర్ పొన్నం వెంకటేశ్వర్లు, బాద్యులు ములగుండ్ల శ్రీహరి, ఆకుల గాంధీ, కనిశెట్టి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## రిసెప్షన్ కు హాజరైన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**నూతన దంపతులు ప్రణతి భాస్కర్ ను ఆశీర్వదించారు**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఏప్రిల్ 15:మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామానికి చెందిన ప్రణతి భాస్కర్ ల రిసెప్షన్ కెఎంఆర్ గార్డెన్లో అంగరంగ వైభవంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు ఎమ్మెల్యే శ్రీ రాజగోపాల్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో శ్రీశైలం లక్ష్మి ప్రముఖులు బాల శివుడు గౌడ్ శ్రీరామ్ యాదవ్ బజార్ బిక్షపతి బండ కుమార్ పొలమోని రామకృష్ణ యాదవ్ బన్నీ సతీష్ మహేందర్ శంకర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## విధాత స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం ర్యాలీ




నేటి శుభోదయ :::విధాత స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం (ర్యాలీ) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగంగా ప్రమాదాలను తగ్గించడం,ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడం,హెల్మెట్,సీటుబెల్ట్ పై అవగాహన,రోడ్డు భద్రతా నియమాల ప్రచారాలపై అవగాహన కల్పించారు,అలాగే అతివేగం వలన జరిగే ప్రమాదాల గురించి, ప్రమాదాలను జరగకుండా పాటించాల్సిన నిబంధనలు తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపకూడదు అని, చిన్న పిల్లలకు మరియు వృద్ధులకు రోడ్డు దాటే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,సైకిల్ మరియు బైక్ వాడే వారికి హెల్మెట్ వాడకం తప్పనిసరి అని, కారు నడిపేటప్పుడు సీటు బెల్ట్ ధరించడం తప్పనిసరి అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విధాత స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షురాలు శ్రీమతి శ్రీలత గారు నిర్వహించడం జరిగింది. మరిన్ని వివరాలు లేదా పాల్గొనడానికి: 9542366556.

## మహమ్మద్ జావేద్ మృతి

# పట్ల మంత్రి పొంగులేటి తీవ్ర దిగ్భ్రాంతి

**- నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోయామని ప్రకటన**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్ దుర్మరణం పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు.సూర్యాపేట జిల్లా మోతే వద్ద బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో జావేద్ మరణించారన్న వార్త తనను తీవ్రంగా కలచివేసిందని మంత్రి పేర్కొన్నారు. ఖమ్మం రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న జావేద్, పార్టీ కోసం నిరంతరం అంకితభావంతో పనిచేశారని మంత్రి కొనియాడారు. ప్రజా సమస్యలపై స్పందించే గుణం, పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించే నేర్పు కలిగిన నాయకుడు జావేద్ అన్నారు. ఆయన మరణం కాంగ్రెస్ శ్రేణులకు తీరని లోటని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. జావేద్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అల్లాను ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు ఈ తీరని దుఃఖాన్ని తట్టుకునే శక్తిని ప్రసాదించాలని మంత్రి తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

# రోడ్డు భద్రతపై అవగాహనతోనే ప్రమాదాల నివారణ

**విద్యార్థులు మార్గదర్శకులుగా నిలవాలి" : జిల్లా కలెక్టర్ అంకిత్.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15, (నేటి శుభోదయ),ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా నిర్వహిస్తున్న "అరైవ్ అ లైవ్" కార్యక్రమంలో భాగంగా బుధవారం పాత కొత్తగూడెం హనుమాన్ బస్తీ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ అంకిత్ ఘనంగా ప్రారంభించారు. "రహదారుల భద్రత మన అందరి బాధ్యత" అనే నినాదంతో ప్రారంభమైన ఈ ర్యాలీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రోడ్డు భద్రతపై నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ రహదారుల భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థుల్లో అవగాహన కల్పించడం అత్యంత కీలకమని అన్నారు .చిన్న వయస్సులోనే ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రతపై అవగాహన పెంపొందితే భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారని అన్నారు.విద్యార్థులు తమ తల్లిదండ్రులు, బంధువులు, ఉపాధ్యాయులు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కార్లలో ప్రయాణించే సమయంలో సీట్ బెల్ట్ ధరించాలనే విషయాన్ని గుర్తుచేయాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్, జీబ్రా క్రాసింగ్ వినియోగం, రోడ్డు నియమాల పాటింపు వంటి అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని




సూచించారు.పాఠశాలల్లో రోడ్డు భద్రతపై పోస్టర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థులకు ప్రత్యేక అవగాహనా తరగతులు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో ర్యాలీలు, అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో భద్రతపై చైతన్యం పెంపొందించాలన్నారు.రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని, ఈ ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. "అరైవ్ అ లైవ్" కార్యక్రమం ద్వారా ప్రజల్లో రహదారి భద్రతపై విస్తృత అవగాహన కల్పించడం లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏం ఈ ఓ మధురవాణి, ప్రధానోపాధ్యాయులు లక్ష్మి, కోఆర్డినేటర్ నాగశేఖరా శర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంబంధిత శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్

# కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**ఇబ్రహీంపట్నం డివిజన్ విద్యుత్ ఆర్టిజన్**

**కార్మిక సంఘం నాయకుడు చీమల మహేశ్వర రావు**



ఇబ్రాహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఏప్రిల్ 15:ఇబ్రహీంపట్నం మండలంఇబ్రహీంపట్నం డివిజన్ విద్యుత్ ఆర్టిజన్ కార్మిక సంఘం నాయకుడు చీమల మ హేశ్వరరావు మాట్లాడుతూ రాత్రనక పగలనక విద్యుత్ సబ్ స్టేషన్ లో నిరంతరం పనిచేసే ఏకైక కార్మికులు ఆర్టిజన్ విద్యుత్ కార్మికులు అన్నారు.ప్రజలకు రైతులకు విద్యుత్ కు ఎలాంటి అంతరాయం కలిగిన వెంటనే స్పందించి ప్రజల విద్యుత్ సమస్యలు పరిష్కరించేది ఆర్టిజన్ విద్యుత్ కార్మికులుఅన్నారు.తెలంగా ణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ కార్మికుల న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత 8రోజులుగా విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు సమ్మెచేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా కావడంలేదు అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమ న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరిం చే వరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు ఆర్టిజన్ లను రెగ్యులర్ ఉద్యోగులుగా మార్చాలనిఆన్ మ్యాన్ డిస్ట్రీ బ్యూషన్ వర్కర్లు బిల్ కలెక్టర్లను పీస్ రేట్ వర్కర్లను ఆర్టిజన్ లుగా కన్వర్షన్ చేయాలి ఆర్టిజన్ విద్యుత్ కార్మికులకు ప్రభుత్వం నుండి అన్నిరకాల బెనిఫిట్స్ వచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డి మాండ్ చేశారు ప్రభుత్వంతమ డిమాండ్లను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఎంతవరకైనా తీసుకొని వెళ్తా మ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులను ఉద్యోగం నుండి తొలగి స్తామని బెది రింపులకు పాల్పడుతున్నారని ఇలాంటి బెదిరింపులకు భయపడేది లేదు.అని అన్నారు ప్రభు త్వం వెంటనే స్పందించి మా సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం వేగవంతం చేస్తామని హెచ్చరించారు.

# గజ్వేల్‌లో షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ వారి రైతు అవగాహన సదస్సు

**- రైతు సంక్షేమమే లక్ష్యం - రైతును రాజును చేయడమే ధ్యేయం**

**- షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్**



గజ్వేల్, 15 ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ: రైతుల అభివృద్ధి, వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న సవాళ్ల పరిష్కారమే ధ్యేయంగా హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సంస్థ షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. బుధవారం స్థానిక ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ సదస్సుకు గజ్వేల్ ప్రాంతానికి చెందిన సుమారు 100 మంది రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంపెనీ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లోని రైతులపై తాము నిర్వహించిన సమగ్ర సర్వే వివరాలను వెల్లడించారు. సాగులో రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన ఇబ్బందులను గుర్తించినట్లు వారు తెలిపారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో సంస్థ శాస్త్రవేత్తలు, నిపుణుల బృందం నేరుగా క్షేత్రస్థాయిలోకి వచ్చి రైతులతో ముఖాముఖి నిర్వహించింది. రైతుల ఆదాయాన్ని పెంచేందుకు షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ కీలక నిర్ణయాలు తీసుకుంది. నిపుణుల పర్యవేక్షణలో ఉచితంగా మట్టి పరీక్షలు నిర్వహించి, భూసారానికి తగిన సూచనలు చేయడ, విత్తనం వేసినప్పటి నుండి కోత వరకు పంటలపై శాస్త్రవేత్తల సలహాలు, సేవలు, రైతులకు అందాల్సిన ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు, వాటిని పొందే మార్గదర్శకత్వం అందించడం. కార్యక్రమానికి వచ్చిన రైతులు మాట్లాడుతూ ఈ అవగాహన సదస్సు తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో షణ్ముఖ అగ్రిటెక్ ఉన్నత నిర్వహణ బృందం, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ప్రతినిధులు, విపి.బాబురావు, ఏవిపి. భిక్షమయ్య, ఏజీఎం టీ. రాజశేఖర్, జీఎం మార్కెటింగ్ శశిధర్, ఏఆర్ఎమ్ సలీం, విపి.విజయక్రిష్ణ, ఏఎస్ఎం. అశోక్, ఆర్ అండ్ డి హెడ్ ప్రశాంత్ హరి, జీఎం సర్వీస్ శివ సాగర్, మార్కెటింగ్ మేనేజర్ శివ తేజేశ్వర్ రెడ్డి, రామక్రిష్ణ, ఎస్ఓ లు నర్సింలు, చంద్రమౌళి, ఇతర కంపెనీ ప్రతినిధులు, మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## నవభారత నిర్మాత రాజ్యాంగ

# ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి

**గ్రామ సర్పంచ్ బింగి గీత రాములయ్య**

**అంబేద్కర్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు జంగిలి రాజశేఖర్, జంగిలి ప్రశాంత్**



ఇబ్రాహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఏప్రిల్ 15:కప్పపహాడ్ లో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరించిన అంబేద్కర్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు జంగిలి రాజశేఖర్, జంగిలి ప్రశాంత్ కోశాధికారి జంగిలి ప్రభుదాస్ గ్రామ సర్పంచ్ బింగి గీత రాములయ్య అంబేద్కర్ శిలఫలకాన్ని ఆవిష్కరించిన గ్రామ సీనియర్ నాయకులు జంగిలి ఆశీర్వాదం, చాతల జంగయ్య, జంగిలి బిక్షపతి, జంగిలి యాదయ్య, స్వామి,మాజీ ఉపసర్పంచ్ మొహమ్మద్ మునీర్ ఉప సర్పంచ్ పల్లపు రమేష్ వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజల సహకారంతో విరాళాలతో నిర్మించుకున్న అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ రాజకీయాలకతీతంగా కులాలకతీతంగా మతాలకతీతంగా ప్రజా ప్రతినిధులు గ్రామపంచాయతీ పాలకవర్గం సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, మాజీ ఉపసర్పంచ్ మాజీ వార్డ్ మెంబర్లు మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు గ్రామ యువజన నాయకులు, మహిళా సంఘం నాయకులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జంగిలి రాజశేఖర్ మాట్లాడుతూ అంబేద్కర్ కొందరి వాడు కాదు అందరివాడు చిన్నతనంలో నుండే అడుగడుగునా అవమానాలు ఎదుర్కొని రాజ్యాంగాన్ని రాసినారు భారతదేశానికి దిక్సూచిగా నిలిచి ప్రపంచ మేధావిగా ఎదిగి అంత గొప్ప మహనీయుడు జయంతి సందర్భంగా అంబేద్కర్ ఆశయాల ముందుకు తీసుకుపోవాలని ఈ కార్యక్రమంలో మాట్లాడారు. అంబేద్కర్ కమిటీ సభ్యులు పల్లపు విగ్నేష్ జంగిలి దాస్ జంగిలి రవి నీట్టు నరసింహ జంగిలి లింగం,జంగిలి మహేందర్,జంగిలి లింగం జంగిలి నరసింహ గ్రామ సర్పంచ్ బింగి గీతా రాములయ్య, ఉప సర్పంచ్ పల్లపు రమేష్, వార్డు సభ్యులు చేతల ఆనంద్, జంగిలీ శంకర్ అరిగే అలివేలు శ్రీశైలం, పల్లపు విజయ శేఖర్, దొడ్డి అంజయ్య, జంగిలి బాల్రాజ్ బూడిద లక్ష్మారెడ్డి వివిధ పార్టీల నాయకులు ఉడతల జలంధర్ గౌడ్, ఏర్పుల యాదయ్య, నెట్టు వీరయ్య, బూడిద మల్లారెడ్డి ఆశీర్వాదం, జంగిలి బిక్షపతి, స్వామి బూడిద వెంకటరెడ్డి, బూడిద మల్ రెడ్డి, రాజిరెడ్డి, ఉడతల సతీష్, జంగిలి దేవదాస్, నీట్టు నరసింహ ఉడుతల నరసింహ, వెంకటేష్, నీట్టు బాలరాజ్, ప్రభుత్వ ఉద్యోగులు జంగిలి యాదయ్య, బింగి రాములయ్య, జంగిలి జంగయ్య, జంగిలి కృష్ణ జంగిలి ప్రకాష్, జంగిలి అంజయ్య, జంగిలి రవీందర్, యువజన నాయకులు జంగిలి శివకుమార్, జంగిలి భూషణ్, జంగిలి విష్ణువర్ధన్, జంగిలి బుగ్గ రాములు, జంగిలి నరేష్, జీవన్, ప్రవీణ్, సాయి, జంగిలి విక్రమ్, ప్రభాకర్, కర్ణాకర్, అరవింద్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# బిజెపిలో విషాదం బడంగ్పేట్ అధ్యక్షుడి సూసైడ్




( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 15:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ మండల కేంద్రంలోని బడంగ్ పెట్ బిజెపి అధ్యక్షుడు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి ఇంట్లో ఉరేసుకున్నట్లు స్థానికులు తెలిపారు నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి మంచి పేరు సంపాదించారు బడంగ్పేట్ సర్కిల్లో అవినీతిపై పోరాడి 150 కోట్ల స్కామ్ ని వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. అకస్మాత్తుగా జరిగిన ఈ మృతి పలు అనుమానాలకు తావు లేపుతుంది.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# మూడు దశాబ్దాల బీవీ 'కళా' భళా

**- ప్రపంచ కళా దినోత్సవం సందర్భంగా కల్లూరు పరిసర ప్రాంతాల్లో తన ప్రత్యేకమైన కళా ప్రతిభతో గుర్తింపు పొందిన ఆర్టిస్ట్ బీవీ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం**




ఖమ్మం, నేటి శుభోదయ ::: కల్లూరు ప్రాంతంలో "బీవీ" అనే పేరు తెలియని వారు లేరంటే అతిశయోక్తి కాదు. 1989 నుంచి ఆర్టిస్ట్‌గా తన ప్రయాణాన్ని ప్రారంభించిన బీవీ, ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ కళను వదలకుండా ముందుకు సాగుతున్నారు. కుంచె పట్టిన వెంటనే స్వతంత్ర సమరయోధులు, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, బుద్ధుడు, అబ్దుల్ కలాం, దేవుళ్లు మాత్రమే కాకుండా ప్రముఖ సినీ, రాజకీయ నాయకుల చిత్రాలను కూడా అలవోకగా గీయగల ప్రతిభ ఆయన సొంతం. ముఖ్యంగా కేసీఆర్, కేటీఆర్, తుమ్మల నాగేశ్వరరావు, జలగం వెంగళరావు, జలగం వెంకటరావు, ప్రసాదరావు, సండ్ర వెంకట వీరయ్య వంటి ప్రముఖుల చిత్రాలను అద్భుతంగా చిత్రీకరించారు. ఈ చిత్రాలు ప్రజల ప్రశంసలు అందుకోవడంతో పాటు బీవీకి ప్రత్యేక గుర్తింపును







తీసుకొచ్చాయి. ఒకప్పుడు షాపుల నేమ్‌బోర్డులు, రాజకీయ పార్టీలకు క్లాత్ బ్యానర్లు తయారు చేయడంలో రోజంతా బిజీగా ఉండేవారు. "ఆ రోజుల్లో క్లాత్ బ్యానర్లు ఉండేవి. కాలుష్యం కూడా ఉండేది కాదు. ఇప్పుడు ఫ్లెక్సీలు రావడంతో మా కళకు డిమాండ్ తగ్గిపోయింది" అని బీవీ ఆవేదన వ్యక్తం చేశారు.అయినా తన కళను కొనసాగిస్తూ పలు రాజకీయ పార్టీల నుంచి ఉత్తమ ఆర్టిస్ట్ అవార్డులను అందుకున్నారు. 1996-97 కాలంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 100 అడుగుల క్లాత్‌పై చిత్రం గీయడం విశేషం.దేశానికి రైతన్న వెన్నుముకలాంటి వాడని, వ్యవసాయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందని తెలియజేస్తూ వడ్లు, మిర్చి వంటి వాటితో కూడా ప్రముఖుల చిత్రాలను రూపొందించడం ఆయన ప్రత్యేకత. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యక్రమాల కోసం రాళ్లపై కూడా అనేక చిత్రాలను చెక్కి తన ప్రతిభను చాటుకున్నారు.- ప్రభుత్వానికి సూచనలు, విజ్ఞప్తి కళాకారులను ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలు అమలు చేయాలని, ఆర్ట్ గ్యాలరీలు ఏర్పాటు చేయాలని, యువతకు శిక్షణా కేంద్రాలు ప్రారంభించాలని బీవీ కోరుతున్నారు. సంప్రదాయ కళలను కాపాడేందుకు చర్యలు తీసుకుంటే మరింత మంది కళాకారులు వెలుగులోకి వస్తారని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మార సురేష్**

**ఆరుట్ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఏప్రిల్ 15:మంచాల మండలంలో ఆరుట్ల గ్రామ పరిధిలో సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం లాంటిదని అందరూ దానిని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మార సురేష్ అన్నారు.బుధవారం రోజున ఆరుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షకార్యదర్శులు నూకం బాలరాజు చిందం శ్రీశైలంల ఆధ్వర్యంలో లబ్దిదారుల ఇంటికి వెళ్లి చెక్కులను అందజేశారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో మంజూరైనట్లు తెలిపారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజాప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తూ పేదల కొరకు అనేక పథకాలు తీసుకొచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జిలమోని శ్రీనివాస్ ఆర్ల శ్రీకాంత్ ఆరుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగల పరమేష్ గొరిగే కృష్ణ ఆలంపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 16 నుండి మండల

# స్థాయి సభలను విజయవంతంచేయాలి

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**

**సంబంధిత అధికారులను ఆదేశించారు**



ఇబ్రాహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఏప్రిల్ 15:బుధవారం కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులు, ఆర్డీఓలు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 16వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా మండల వార్డు సభలు సమర్ధవంతంగా నిర్వహించాలని ప్రభుత్వ సూచన మేరకు, జిల్లాలో ప్రతి మండలంలో పాఠశాల మండల కార్యలయం బహిరంగ ప్రదేశం ఏదైనా ఇతర అనువైన వేదికను ఏర్పాటు చేసి ఉదయం 10 గంటలకు మండల స్థాయి సభలను ప్రారంభించాలని, మండల స్థాయి సభలలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని,గౌరవ మంత్రులకు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు, ఎమ్మెల్యేలకు ముందస్తు సమాచారం ఇవ్వాలని, సభలను రాష్ట్ర గీతంతో ప్రారంభించాలని, గౌరవ ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించాలని, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు చదివి వినిపించాలని సూచించారు. ప్రస్తుతం అమలులో ఉన్న సంక్షేమ అభివృద్ధి పథకాల పై చర్చించాలని, మండల స్థాయి సభలలో తహశీల్దార్, ఎంపిడిఓ, వార్డు సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత, రైతులు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ఉండేలా చూడాలని సూచించారు. మహిళలు వృద్ధులు కూర్చునేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని, ప్రదర్శన కోసం స్క్రీన్ మరియు ప్రొజెక్టర్ ఏర్పాటు చేయాలని, వేసవి కాలం అయినందున త్రాగునీరు, నీడ కోసం ఏర్పాట్లు చేయాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సభ బ్యానర్ ప్రదర్శించాలని సూచించారు. అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి మండల స్థాయి సభలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ టెలీ కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, ఆర్డీఓలు, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణ రెడ్డి, సిపిఓ సౌమ్య, జిల్లా అధికారులు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్16 నుండి నిర్వహించే మండల స్థాయి సభలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశం



రాజేంద్రనగర్,ఏప్రిల్16(నేటి శుభోదయ):ఏప్రిల్,16 నుండి నిర్వహించే మండల స్థాయి సభలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులు, ఆర్డీఓలు,ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 16వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా మండల వార్డు సభలు సమర్ధవంతంగా నిర్వహించాలని ప్రభుత్వ సూచన మేరకు,జిల్లాలో ప్రతి మండలంలో పాఠశాల,మండల కార్యలయం,బహిరంగ ప్రదేశం,ఏదైనా ఇతర అనువైన వేదికను ఏర్పాటు చేసి ఉదయం 10 గంటలకు మండల స్థాయి సభలను ప్రారంభించాలని,మండల స్థాయి సభలలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని,మంత్రులకు,ఎంపీలు,ఎమ్మెల్సీలకు,ఎమ్మెల్యేలకు ముందస్తు సమాచారం ఇవ్వాలని,సభలను రాష్ట్ర గీతంతో ప్రారంభించాలని,ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించాలని,ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు చదివి వినిపించాలని సూచించారు.ప్రస్తుతం అమలులో ఉన్న సంక్షేమ అభివృద్ధి పథకాల పై చర్చించాలని,మండల స్థాయి సభలలో తహశీల్దార్,ఎంపిడిఓ,వార్డు సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు,స్వయం సహాయక సంఘాల సభ్యులు,యువత,రైతులు,మహిళా సంఘాలు,స్వచ్ఛంద సంస్థలు ఉండేలా చూడాలని సూచించారు.మహిళలు వృద్ధులు కూర్చునేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని,ప్రదర్శన కోసం స్క్రీన్,ప్రొజెక్టర్ ఏర్పాటు చేయాలని,వేసవి కాలం అయినందున త్రాగునీరు,నీడ కోసం ఏర్పాట్లు చేయాలని,ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సభ బ్యానర్ ప్రదర్శించాలని సూచించారు.అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి మండల స్థాయి సభలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ టెలీ కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్)శ్రీనివాస్,జిల్లా రెవెన్యూ అధికారి సంగీత,ఆర్డీఓలు,జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణ రెడ్డి,సిపిఓసౌమ్య,జిల్లా అధికారులు,ఎంపిడిఒలు,మున్సిపల్ కమిషనర్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేవర కొండ బాలకృష్ణ ఆధ్వర్యంలో

# అంబేద్కర్ జయంతి సందర్భంగా బైక్ ర్యాలీ,మహాసభ

**శేరిలింగంపల్లి నేటి శుభోదయ ..**




భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నానక్రంగూడ లో జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. దేవరకొండ బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీ నానక్రంగూడ , ఖాజాగూడ , ఖాజాగూడ క్రాస్ రోడ్స్, రాయదుర్గం, గచ్చిబౌలి, ట్రిపుల్ ఐటీ జంక్షన్, విప్రో సర్కిల్ మీదుగా నానక్రంగూడ చేరుకుంది. తదనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్ విశిష్ట అతిథిగా హాజరయ్యారు. కళాకారులు అంబేద్కర్ స్మృతి గీతాలు ఆహుతులను సభకి హాజరైన ప్రజలను అమితంగా ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కృష్ణ రెడ్డి చిట్టేది పాల్గొన్నారు. ప్రొఫెసర్ జి ఆదినారాయణ, ప్రొఫెసర్ మద్దిలేటి పెద్ద సంఖ్యలో స్థానికులు



పాల్గొన్నారు. దేవరకొండ బాలకృష్ణ మాట్లాడుతూ మహనీయుల జయంతి సభలు నిర్వహించడంతో పాటుగా వారి జీవిత ప్రయాణంలోని వివిధ సంఘటనల నుండి యువత ప్రేరణ పొంది వారి జీవితాలని మార్చుకోవాలని సూచించారు. దేశాల భూపాల్ మాట్లాడుతూ నేటి సమాజం తమ పిల్లలతో నాణ్యమైన సమయాన్ని గడిపి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అంబేద్కర్ కేవలం మాల మాదిగలకు మాత్రమే నాయకుడు కాదని, వారి సేవల వల్ల మహిళలకి స్వేచ్ఛ, కార్మికులకు నియంత్రిత పని గంటలు, దేశానికి బలమైన ఆర్థిక వ్యవస్థ వచ్చాయని తెలిపారు.

## నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రి లో హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ కార్యక్రమంలో పాల్గొన్న ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఖేడ్ మున్సిపల్ చైర్మన్ నాగేష్ కుమార్ షెట్కార్

- ఖేడ్ డివిస్ వెంకట్ రెడ్డి

ఆస్పత్రి సిబ్బందితో సమావేశం ఏర్పాటు దృశ్యం




నారాయణఖేడ్ ఏప్రిల్ 15 నేటి శుభోదయ ప్రతినిధి :నారాయణఖేడ్ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో బుధవారం ఏర్పాటు చేసిన ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సమావేశంలో నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ...నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం అందించడమే ధ్యేయమని, ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఆసుపత్రిలో అవసరమైన మందుల నిల్వలు, పారిశుధ్యం, మరియు అధునాతన వైద్య పరికరాల లభ్యతపై చర్చించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. పేద ప్రజలు నమ్మకంతో ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని, డాక్టర్లు మరియు సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా పనిచేయాలని స్పష్టం చేశారు. హెచ్.డి.ఎస్ (ఎణూ) నిధులను ఆసుపత్రి అభివృద్ధి కోసం, అత్యవసర సేవల కోసం నిబంధనల ప్రకారం ఖర్చు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. మహిళల్లో వచ్చే గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడంలో ్నూం (హ్యూమన్ పాపిల్లోమా వైరస్) వ్యాక్సిన్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. 9 నుండి 14 ఏళ్ల లోపు బాలికలకు ఈ వ్యాక్సిన్ అందించడం ద్వారా భవిష్యత్తులో క్యాన్సర్ ముప్పును తగ్గించవచ్చుని, ప్రతి ఒక్కరూ ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమంపై అవగాహన పెంచుకోవాలని కోరారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన బాలికలందరికీ ఈ టీకా అందేలా చూడాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ రమేష్, వైద్యులు,కమిటీ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మరియు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్టిసన్ ఔట్ సోర్సింగ్,కాంట్రాక్ట్ కార్మికుల సేవలను గుర్తించి రెగ్యులరైజేషన్ ప్రభుత్వం వెంటనే చేయాలి

:మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూలపాళ.



రాజేంద్రనగర్,ఏప్రిల్ 15(నేటి శుభోదయ):ఆర్టిసన్ ఔట్ సోర్సింగ్,కాంట్రాక్ట్ కార్మికులు తమ సేవల రెగ్యులరైజేషన్,సమాన వేతనాలు,అలవెన్సులు కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు19,000 మంది కార్మికులు తమ న్యాయ బద్ధ హక్కులు,గౌరవం కోసం కొనసాగిస్తున్న నిరవధిక సమ్మె బుధవారం 8వ రోజుకు చేరుకుందన్నారు.ఈ సమ్మెకు బి.ఆర్.ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలపడం జరిగిందని మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూలపాళ సూచించారు.ఈ సందర్భంగా బీ.ఆర్.ఎస్ పార్టీ మణికొండ నాయకులు నార్సింగిలోని టీ.జీ.ఎస్పీ.డీ.సీ.ఎల్-డీ.ఈ (ఆపరేషన్స్)కార్యాలయాన్ని సందర్శించగా తెలిసిన కొంతమంది కార్మికులకు గత 3 సంవత్సరాలుగా వేతనాలు చెల్లించడం లేదని,పై పెచ్చు దౌర్జన్యంగా ఎస్మా (ఎసెన్షియల్ సర్వీసెస్ మెయిటైనెన్స్ యాక్ట్)ను ప్రయోగించడం వలన ప్రమాద బీమా ప్రయోజనాలను కోల్పోవడం జరుగుతుందన్నారు.అందుకు మానసిక వేదనలకు గురవుతున్నారని ఆయన సూచించారు.అందుకు గాను స్థానిక పార్టీ నాయకులుగా తీవ్రముగా ఖండిస్తూ చేస్తున్న ప్రధాన డిమాండ్లు-ప్రభుత్వం తక్షణమే సమ్మె చేస్తున్న కార్మికులతో అర్థవంతమైన చర్చలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఎస్మాను ఆలస్యం లేకుండా ఉపసంహరించు కోవాలని ఆయన హెచ్చరించారుప్రమాద బీమా ప్రయోజనాలను వెంటనే పునరుద్ధరించాలన్నారు.న్యాయం,సంక్షేమం పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఈ కార్మికుల నిజమైన సమస్యలను పట్టించు కోకపోవడం దురదృష్టకరం అన్నారు.ప్రభుత్వం బాధ్యతా యుతంగా వ్యవహరించి ఈ సమస్యను త్వరిత గతిన పరిష్కరించాలని సీతారాం ధూళిపాళ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కుంభగల్ల ధనరాజ్,గుట్టమీది నరేందర్,సంగం శ్రీకాంత్,యాలల కిరణ్,షేక్ ఆరిఫ్,ఆరిఫ్ మొహమ్మద్,బొడ్డు శ్రీధర్,సుమ నళిని,దేవి ప్రియ,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 8 లక్షల రూపాయలతో

ఏటిగడ్డ సంఘంలోసిసి రోడ్ల నిర్మాణం



సదాశివపేట ఏప్రిల్ 15 నేటి శుభోదయ ప్రతినిధి :సంగారెడ్డి ఎమ్మెల్యే శ్రీ చింతా ప్రభాకర్ సార్ కృషి సహకారంతో ..ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 8 లక్షల రూపాయలతో.. ఏటిగడ్డ సంఘంలో కొత్త కాలనీలో 8వ వార్డులో సిసి రోడ్ల నిర్మాణం ప్రారంభం చేయడం జరిగింది... ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి గ్రామం సర్పంచ్ ఉప సర్పంచ్ ,వార్డ్ మెంబర్లు మరియు గ్రామ సీనియర్ నాయకులు ప్రజలు ధన్యవాదాలు తెలుపడం జరిగింది .. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి నూతన పాలకవర్గం ధన్యవాదాలు తెలుపడం జరిగింది..

## రంగారెడ్డి జిల్లా స్థాయి నాయకుల విస్తృత సమావేశం పార్టీ బలోపేతంపై చర్చలు



శేరిలింగంపల్లి నేటి శుభోదయ.. :బుధ వారం రోజు తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టి ఆర్ పి) కార్యాలయంలో నూతనంగా నియమితులైన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి బందారపు నరసయ్య గౌడ్ సమక్షంలో రంగారెడ్డి జిల్లా స్థాయి నాయకులు విస్తృత సమావేశం ను ఉప్పల్ లో నిర్వహించారు.సమావేశంలో పార్టీని జిల్లా స్థాయి నుంచి గ్రామ, వార్డు స్థాయిల వరకు విస్తరించి, పార్టీ ఆదేశాలు, ఆశయాలను ప్రతి ఇంటికి చేరేలా చేయాలని నాయకులు చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి అన్ని స్థాయిల్లో సమన్వయం పెంచుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని, పార్టీ కార్యకలాపాల్లో వారికి మొదటి అవకాశం కల్పించాలని సూచించారు.పార్టీ అభివృద్ధి దిశగా స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగాలని, ప్రజల సమస్యలపై చురుకుగా స్పందిస్తూ పార్టీని బలంగా నిలబెట్టాలని నిర్ణయించారు. ఈ సమావేశం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని, రాబోయే రోజుల్లో రంగారెడ్డి జిల్లాలో టి ఆర్ పి మరింత బలోపేతం అవుతుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జిల్లా అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్ల వాసుదేవ్ మహిళ అధ్యక్షురాలు బండారు విజయలక్ష్మి, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్ ముదిరాజ్, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ గుల్ల వాసుకి, ఉపాధ్యక్షులు పొనుగోటి సందీప్, అధికార ప్రతినిధి శాఖరోళ్ల సురేష్ ముదిరాజ్, యూత్ ప్రెసిడెంట్ శాగంటి శ్రీనివాస్, మద్దెగూడెం జనార్దన్ ముదిరాజ్, బొంగు వేంకటేష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# ధరణీ నగర్ నాలా విస్తరణ పనులను పరిశీలించి న పి ఎ సి చైర్మన్ అరికేపూడి గాంధీ..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ.. :ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ధరణి నగర్ నాల విస్తరణ పనులలో భాగంగా పరికి చెరువు అలుగు నుండి ప్రేమ్ సరోవహర్ అపార్టుమెంట్స్ వరకు రూ. 8 కోట్ల 76 లక్షల రూపాయల అంచనావ్యయం తో చేపట్టబోయే నాల విస్తరణ పనులను తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు , ఎస్ ఎన్ డి పి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ నాలల విస్తరణ పనులు చేపట్టడం తో ఎన్నో ఏండ్ల వరద ముంపు సమస్య కు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని, ధరణి నగర్ కాలనీ లో నాల విస్తరణ పనులలో భాగంగా అసంపూర్తిగా మిగిలిపోయిన నాల విస్తరణ పనులను రూ. 8 కోట్ల 76 లక్షల రూపాయల అంచనావ్యయం తో నిర్మాణము పనులు చేపట్టడం జరుగుతుంది అని, నాల విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని , త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని .ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తీరనుంది అని, నాలా విస్తరణ పనులకు అందరూ సహకరించాలని , ఒకప్పుడు వరదలు వస్తే కంటి మీద కునుకు లేకుండా ప్రజలు తీవ్ర ఆందోళన తో ఇబ్బందులకు గురయ్యేవారు అని, కానీ నేడు సమస్య లేకుండా మళ్ళీ పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగినది అని,నాలల విస్తరణ పనులతో లోతట్టు, ముంపు ప్రాంతాలకు ఉపశమనం లభించింది అని ప్రజా అవసరాల దృష్ట్యా ప్రథమ ప్రధాన్యత లో విస్తరణ పనులు చేపట్టాలని రాబోయే వర్షాకాలం లోపు పనులు పూర్తి చేయాలని ,నాలల విస్తరణ పనులలో వేగం పెంచాలని ,యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని అధికారులకు పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ధరణి నగర్ నాల విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, నాల విస్తరణ పనులు పై అధికారులకు పలు సూచనలు ,సలహాలు ఇవ్వడం జరిగినది, ఏ చిన్న సమస్య ఎదురైన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని గాంధీ ఆదేశాలు ఇవ్వడం జరిగినది.నాలల విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, నాలల విస్తరణ పనులు సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా పనులు చేపట్టాలని, ప్రధాన రహదారుల పై పనులు జరుగుతున్న సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సూచించాలని , నాలల నిర్మాణం సమయంలో నీటి ప్రవాహం సాఫీగా సాగేలా లెవల్స్ ను నిర్ధారించుకొని పనులు చేపట్టాలని, వర్షాకాలంలోపు పనులు పూర్తయ్యేలా చూడలని , వరద ముంపు మళ్ళీ పునరావృతం కాకుండా నాలల విస్తరణ నిర్మాణం పనులు చేపట్టాలని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.నాలల విస్తరణ పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని , పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని, నాల విస్తరణ పనులు పై అధికారులకు పలు సలహాలు ,సూచనలు ఇవ్వడం జరిగినది .ప్రతి వర్షానికి వరద నీరు కాలనీలు ముంచెత్తడం జరుగుతుంది అని, సమస్య శాశ్వత పరిష్కారం దిశగా పనులు చేపట్టడం జరుగుతుంది అని, భవిష్యత్తు లో వరద సమస్య మళ్ళీ పునరావృతం కాకుండా పటిష్ఠ చర్యలు తీసుకొని నాల విస్తరణ పనులు చేపడుతున్నాం అని, నాల విస్తరణ , ఆర్ సి సి బాక్స్ డ్రైన్ నిర్మాణము వలన ప్రజలకు ఎంతగానో ఉపశమనం కలుగుతుంది అని, ప్రజలకు సాంత్వన చేకూరుతుంది అని, పనులు పూర్తిచేయాలని అధికారులకు గాంధీ తెలియచేసారు.పనుల విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడలని, వర్షకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజా అవసరాల దృష్ట్యా అసంపూర్తిగా మిగిలిపోయిన నాలా విస్తరణ నిర్మాణ పనులను చేపట్టడం జరిగినది అని, యుద్ధప్రాతిపదికన పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని,నాల నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుడదని, పనులలో వేగం పెంచాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడలని త్వరితగతిన నాల విస్తరణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు గాంధీ తెలియచేసారు. నాలల విస్తరణ పై ఏవైనా ఇబ్బందులు ఎదురైతే తప్పకుండా పరిష్కరిస్తామని, తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని గాంధీ అధికారులకు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ అరుణ్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కాశినాథ్ యాదవ్, లక్ష్మణ్ రావు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్‌కు ధీటుగా యూనివర్సల్ విద్యార్థుల విజయం

### నవోదయ ఫలితాల్లో మెరిసిన యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు

### 34 మందికి సీట్లు.. ప్రతి యేటా ఇదే తరహా ఫలితాలు

### ప్రపంచంలో శక్తివంతమైనది కేవలం విద్య ఒక్కటే

### చిన్నపిల్లలు ఇష్టంగా చదవడం అలవాటు చేసుకోవాలి

### గ్రామీణ విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే తమ లక్ష్యం ఇబ్రహీంపట్నం యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ బాలరాజ్

### యూనివర్సల్ కోచింగ్ సెంటర్ కు వెల్లువెత్తుతున్న అభినందనలు

### ఆనందం వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు




ఇబ్రహీంపట్నం(నేటి శుభోదయ) ప్రతినిధి ఏప్రిల్ 15:ఇబ్రహీంపట్నం కేంద్రంగా విద్యా సేవలను అందిస్తున్న యూనివర్సల్ కోచింగ్ సెంటర్ మరోసారి విశిష్ట ఫలితాలతో అందరి ప్రశంసలు అందుకుంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఈ సంస్థ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విశేష విజయాన్ని సాధించారు. మొత్తం 34 మంది విద్యార్థులు నవోదయ విద్యాలయాల్లో ఉచిత విద్యకు ఎంపిక కావడం ద్వారా సంస్థ ప్రతిష్టను మరింతగా పెంచారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు కార్పొరేట్ స్థాయి పోటీని తట్టుకుని ఈ విజయాన్ని సాధించడం విశేషంగా చెప్పుకోవాలి. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గత ఏడు సంవత్సరాలుగా నిరంతరంగా విద్యా సేవలు అందిస్తున్న యూనివర్సల్ కోచింగ్ సెంటర్, తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తూ పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తోంది. ప్రతి సంవత్సరం నవోదయ, సైనిక్ స్కూల్ ప్రవేశాలు వంటి ప్రతిష్టాత్మక పరీక్షల్లో అధిక సంఖ్యలో విద్యార్థులను విజయపథంలో నడిపిస్తూ ముందంజలో కొనసాగుతోంది. ఈ సంవత్సరం వచ్చిన ఫలితాలు ఆ కృషికి నిదర్శనంగా నిలిచాయి. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థుల్లో మోక్షిత్, ప్రణయ్ రాజ్, కె.జయప్రకాశ్, ఎం.వైదిక్, శ్రీఆదిత్యవర్ధన్, ఏ. హర్షిత్ తేజ్, అకిరానందన్, సమన్వీ, రిత్విక్, హిమాన్షు, తేజశ్విని, మోక్షజ్ఞ, నిహాల్, అశ్వత్, సాయితనీష్, రేహాన్, హర్షిత్, జ్ఞానేష్, త్రివిక్రమ్, ఎన్.రిత్విక్, సాత్విక్, మోక్ష, అనీష్, సాయిప్రణవ్, వర్షిణి, చిత్రిక్, శ్రీమహా, వైష్ణవి, గౌతమ్, వంధన, చరణ్ తేజ్, గౌతమ్ వర్మ, ప్రణయ్ కుమార్, అభినయా, తదితరులు తమ ప్రతిభను చాటుకున్నారు. వీరందరూ క్రమశిక్షణతో చదువుతూ, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో నిరంతరం శ్రమించి ఈ స్థాయికి చేరుకున్నారు. ఫలితాల విడుదల అనంతరం బుధవారం యూనివర్సల్ కోచింగ్ సెంటర్‌లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపికైన విద్యార్థులను శాలువాలతో సత్కరించి, వారి తల్లిదండ్రుల సమక్షంలో అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ కోచింగ్ సెంటర్ నిర్వహణకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ఈ విజయాన్ని సంబరంగా జరుపుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు తక్కువ ఖర్చుతో ఉత్తమ విద్య అందించాలనే సంకల్పంతో ఈ సంస్థ ముందుకు సాగుతోంది. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యార్థులను తయారు చేస్తూ, వారి భవిష్యత్తును సుస్థిరంగా నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ విజయంతో సంస్థపై తల్లిదండ్రుల విశ్వాసం మరింత పెరిగింది. ఇదిలా ఉండగా, రాబోయే విద్యాసంవత్సరానికి సంబంధించిన నవోదయ మరియు సైనిక్ కోచింగ్ తరగతులు మే రెండో వారంలో ప్రారంభమవుతాయని డైరెక్టర్ ఎ.బాలరాజ్ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు, తల్లిదండ్రులు ముందుగానే నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 6302224279, 8885481117 సంప్రదించాలని కోరారు. మొత్తానికి, యూనివర్సల్ కోచింగ్ సెంటర్ సాధించిన ఈ విజయం కేవలం ఒక ఫలితం మాత్రమే కాదు, గ్రామీణ విద్యార్థులకు ఒక ప్రేరణ, ఒక నమ్మకం. సరైన మార్గదర్శకత్వం ఉంటే ఏ స్థాయికి అయినా చేరుకోవచ్చని ఈ ఫలితాలు మరోసారి నిరూపించాయి. దీంతో యూనివర్సల్ కోచింగ్ సెంటర్ ఉపాధ్యాయులు ధనంజయ్, విష్ణు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# బోరంచ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి 7 వరాల జాతరను వైభవంగా నిర్వహించాలనీ ఆలయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

### వివిధ శాఖల అధికారులతో కలిసి దేవాలయ ప్రాంగణంలో సమీక్షా సమావేశం



నారాయణఖేడ్ ఏప్రిల్ 15 నేటి శుభోదయ ప్రతినిధి ::నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బోరంచ గ్రామంలో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి 7 వారాల జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని బుధవారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెల 23 నుండి జూన్ 4వ తేదీ వరకు జరగనున్న ఈ జాతర ఏర్పాట్లపై ఆయన ఆలయ అధికారులు, చైర్మన్ మరియు వివిధ శాఖల అధికారులతో కలిసి దేవాలయ ప్రాంగణంలో సమీక్షాసమావేశంనిర్వహించారు. ముందుగా శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజహారతి కార్యక్రమాలు చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...జాతరకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఎక్కడా త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని, చలువ పందళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు.వాహనాల రద్దీ వల్ల భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక పార్కింగ్ స్థలాలను కేటాయించాలని పోలీసు అధికారులకు సూచించారు. వాహనాలను ఎక్కడ పడితే అక్కడ నిలిపివేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. జాతర జరిగే రోజుల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించాలని పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు.ఆలయ క్యూ లైన్లలో భక్తులకు అసౌకర్యం కలగకుండా వాలంటీర్లు, పోలీస్ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని కోరారు. అలాగే ఈసారి ఎండలు ఎక్కువగా ఉండటంతో భక్తులు పలు జాగ్రత్తలు పాటించాలని అలగే భక్తుల సౌకర్యాల మేరకు వైద్యులు కూడా భక్తులకు అందుబాటులో ఉండి వారికి సేవలందించాలని వైద్యులకు ఎమ్మెల్యే సూచించారు భక్తుల రవాణా సౌకర్యం కొరకు ఆర్టీసీ బస్సులను కూడా ఈ జాతర సమయంలో అదనంగా ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు తెలంగాణలోనే కాక పొరుగు రాష్ట్రాల నుండి కూడా భక్తులు ఈ జాతరకు వస్తారు. వారికి మన బోరంచ నల్ల పోచమ్మ అమ్మవారి ఆశీస్సులతో పాటు మెరుగైన సౌకర్యాలు అందేలా చూడటం మన బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆలయ ఈఓ మహా రుద్రప్ప,ఆలయ కమిటీ చైర్మన్ మల్లయ్య , ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ స్వామి,నాగేష్ స్వామి, సిద్దు స్వామి,గ్రామ సర్పంచ్ బీరప్ప కురుమ,ఉప సర్పంచ్ కలీల్,మండల ఎమ్మార్వో విష్ణు సాగర్,ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు,వైద్య &నర్సింగ్ అధికారు,సంబంధిత శాఖల అధికారులు, రమేష్ చౌహాన్, బ్రహ్మానంద రెడ్డి మాజీ సర్పంచ్,సంజీవ్ సర్పంచ్, సంజీవ రెడ్డి,నరసింహ రెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు, బోరంచ గ్రామ పెద్ద,మరియు నాయకులు పాల్గొన్నారు.



## పులిమామిడిలో గ్రామస్థుల విజయం దేవాలయ భూమి కౌలు స్థానికులకే



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 15:)పులిమామిడి గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ చీకటి వెంకటేశ్వర స్వామి దేవాలయానికి చెందిన 239 ఎకరాల భూమిలో 36.26 గుంటల భూమిని ఇతరులకు లీజ్‌కు ఇవ్వాలని చర్యలు జరుగుతున్నాయి.ఈ విషయం తెలుసుకున్న గ్రామస్థులు ఆ భూమిని గ్రామస్తులకే కౌలు రూపంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు.గ్రామస్థుల అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న ఆలయ ట్రస్ట్ శాస్త్రి గార్లు మరియు ఎండోమెంట్ అధికారులు, ఆ భూమిని గ్రామస్థులే సాగు చేసుకునేలా ఇవ్వడానికి అంగీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మొకిరాల రాజశేఖర్ శర్మ, ఎండోమెంట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి,గ్రామ పెద్దలు ఉప సర్పంచ్ పాపగల రాములు,అలువాల అశోక్,పాండురంగారెడ్డి,దామోదర్ గౌడ్,మహేందర్ రెడ్డి,పాపగల రవీందర్,మన్నె రాజు,గంగవరం చంద్రశేఖర్,తిమ్మగల శేఖర్, పాపగల సురేష్,పాపగల యాదయ్య,చింతకింది రమేష్,బండ నాగేష్,ఎంబడి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ 135వ జయంతి

### మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ రేణుక చిరు ఆధ్వర్యంలో శోభయాత్ర



సదాశివపేట ఏప్రిల్ 15 నేటి శుభోదయ ప్రతినిధి :సదాశివపేట లోని శోభయాత్ర హరిజనవాడలోని అంబేద్కర్ విగ్రహం నుండి మొదలుకొని గొల్ల కేరి , శాస్త్రి రోడ్డు, బస్టాండు, సుభాష్ రోడ్డు గాంధీ చౌక్ మీదుగా శోభయాత్ర ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి ఎన్నో సేవలు చేశాడని, దూరదృష్టి వల్లే భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, విద్య ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని విద్యార్థులకు కృషిచేసి జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. భారత రాజ్యాంగం గొప్పదని యువత చదువుపై దృష్టి సారిస్తూ సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. అనంతరం వైస్ చైర్పర్సన్ రేణుక చిరు మాట్లాడుతూ యువత అంబేద్కర్ చూపిన మార్గంలో నడుచుకొని





రాజ్యాంగ విలువలను ఆచరణాలు పెట్టాలని, సమసమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ శోభయాత్ర హరిజనవాడలోని అంబేద్కర్ విగ్రహం నుండి మొదలుకొని గొల్ల కేరి , శాస్త్రి రోడ్డు, బస్టాండు, సుభాష్ రోడ్డు గాంధీ చౌక్ మీదుగా శోభయాత్ర లో యువకులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని శోభయాత్రను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అరుణ్, మనీ, లాజర్, నితిన్, దిలీప్, నరేష్, శశి, సాయి, వినోద్, అర్జున్, మోహిస్, జీవన్, నరసింహ, సుధాకర్, సిద్దు, జమీర్, ఉస్మాన్, సాజన్, కదిరి తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో “99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక”లో ఎన్‌సీడీ ఆరోగ్య శిబిరం విజయవంతం:మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కొండకల నరేందర్ రెడ్డి.



రాజేంద్రనగర్,ఏప్రిల్ 15(నేటి శుభోదయ):మణికొండలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో “99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక” కార్యక్రమంలో ఎన్‌సీడీ ఆరోగ్య శిబిరంలో పలువురికి పరీక్షలు నిర్వహించడం జరిగిందని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్,రంగారెడ్డి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు కొండకల నరేందర్ రెడ్డి తెలిపారు.బుధవారం మణికొండలో ఈ శిబిరంలో భాగంగా లబ్ధిదారులకు అవసరమైన టీకా కార్యక్రమాలు(వ్యాక్సినేషన్ సెషన్స్)కూడా చేపట్టారు.ఈ కార్యక్రమాన్ని ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ డా.పూజా నాగరి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఏఎన్ఎంలు యాదమ్మ,స్వప్న,ఆశా కార్యకర్తలు దీపా,సులోచన సమన్వయంతో సేవలు అందించారు.ఈ కార్యక్రమాన్ని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్,రంగారెడ్డి జిల్లా బీజేపీ వైస్ ప్రెసిడెంట్ కొడకండ్ల నరేందర్ రెడ్డి,మణికొండ బీజేపీ అధ్యక్షుడు బాల్ రెడ్డి.రవికాంత్ రెడ్డి,మాజీ కో–ఆప్షన్ చైర్మన్ సిద్ధప్ప,రిటైర్డ్ హెడ్‌మాస్టర్,రాష్ట్రపతి అవార్డు గ్రహీత,మణికొండ సీనియర్ సిటిజన్ జనరల్ సెక్రటరీ రఘు సతీష్ కుమార్ సందర్శించారు.వారు శిబిరం నిర్వహణను పరిశీలించి,ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు.ఈ శిబిరం ద్వారా ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించడమే కాకుండా,వ్యాధుల నివారణపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందన్నారు.

## కల్వకోల్‌లో చిన్న అంజయ్యకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు ముగ్గు కార్యక్రమం ఘనంగా



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 15:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామంలో అర్హత గల లబ్ధిదారుడు అరడి చిన్న అంజయ్యకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు వద్ద సంప్రదాయబద్ధంగా ముగ్గు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జనార్దన్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,వార్డ్ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.ముఖ్యంగా సాయిని గోపాల్ రెడ్డి, అరటి కుమార్,తిరుమల యాదయ్య,జంపుల భారతమ్మ,పులిమామిడి లక్ష్మీనారాయణ గౌడ్, బక్కని రవి మాదిగ,అరటి వెంకటేష్, గుర్రంపల్లి నరసింహ, రామచంద్రి, లబ్ధిదారుడు చిన్న అంజయ్య,లక్ష్మమ్మ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.గ్రామ అభివృద్ధికి ఇటువంటి పథకాలు ఎంతో ఉపయోగకరమని,అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు చేరాలని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## వికారాబాద్‌లో ఆరోగ్య సంచలనం దవా చాయ్ వైపు ప్రజల మక్కువ

వికారాబాద్ 15ఏప్రిల్ నేటి శుభోదయ :వికారాబాద్‌లో ఇటీవలి కాలంలో ప్రజలు ఆరోగ్యంపై ఎక్కువ శ్రద్ధ చూపుతున్న నేపథ్యంలో సహజ పదార్థాలతో తయారయ్యే పానీయాలపై ఆసక్తి గణనీయంగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో పట్టణంలో ప్రతి ఒక్కరి నోట వినిపిస్తున్న పేరు “దవా చాయ్”. స్నేహితులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు కలిసి కూర్చునే ప్రతిసారి ఈ చాయ్ గురించే చర్చ జరుగుతోంది. సాధారణ పానీయాలకు బదులుగా ఆరోగ్యాన్ని కాపాడే పానీయం కోసం ప్రజలు వెతుకుతున్న సమయంలో దవా చాయ్ ప్రత్యేక స్థానం సంపాదించింది.

### సహజ పానీయం వైపు ప్రజల మలుపు

ప్రతి రోజూ తాగుతున్న సాధారణ చాయ్, కాఫీ వంటి పానీయాలపై ప్రజల్లో అనేక సందేహాలు పెరుగుతున్నాయి. జీవనశైలి మార్పులు, కాలుష్యం, ఒత్తిడి వంటి కారణాలతో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో సహజ వనమూలికలతో తయారయ్యే పానీయాలపై ఆసక్తి పెరిగింది. ఈ పరిస్థితుల్లో అడవిలో సహజంగా లభించే వనమూలికలతో తయారయ్యే దవా చాయ్ ప్రజల దృష్టిని ఆకర్షిస్తోంది. ఎటువంటి కల్తీలు లేకుండా తయారవుతుందని ప్రజలు విశ్వసిస్తూ దానిని తమ రోజువారీ జీవితంలో భాగంగా చేసుకుంటున్నారు.

### ప్రజల్లో పెరుగుతున్న అవగాహన

వికారాబాద్‌లో అనేక మంది దవా చాయ్ తాగిన తర్వాత తమ అనుభవాలను ఇతరులకు తెలియజేస్తున్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం సహజ మార్గాన్ని ఎంచుకోవాలని భావిస్తున్న వారు ఈ పానీయాన్ని ఆసక్తిగా స్వీకరిస్తున్నారు. ఒకరు చెప్పిన అనుభవాన్ని మరొకరు పంచుకోవడం ద్వారా ఈ చాయ్‌పై విశ్వాసం మరింత పెరుగుతోంది. ఆరోగ్యంపై చర్చలు కూడా రోజురోజుకు పెరుగుతున్నాయి.

### రోగ నిరోధక శక్తికి తోడ్పాటు

మనిషి ఆరోగ్యానికి రోగ నిరోధక శక్తి అత్యంత ముఖ్యమైనది. శరీరాన్ని బలంగా ఉంచడానికి సహజ పదార్థాలు అవసరం. వనమూలికలతో తయారైన దవా చాయ్ శరీరానికి సహజ శక్తిని అందించగలదని ప్రజలు భావిస్తున్నారు. దీనివల్ల చిన్న చిన్న అనారోగ్య సమస్యల నుండి రక్షణ పొందవచ్చని నమ్మకం




పెరుగుతోంది. ముఖ్యంగా కాలానుగుణంగా వచ్చే జలుబు, దగ్గు వంటి సమస్యల సమయంలో ఈ చాయ్‌ను ఎక్కువగా వినియోగిస్తున్నారు.

### జీర్ణక్రియకు సహాయకారి

ఇప్పటి జీవనశైలిలో జీర్ణ సంబంధిత సమస్యలు చాలా సాధారణంగా కనిపిస్తున్నాయి. వేగవంతమైన జీవనశైలి, అసమయ భోజనం వంటి కారణాలతో జీర్ణక్రియపై ప్రభావం పడుతోంది. సహజ వనమూలికలతో తయారయ్యే దవా చాయ్ జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారు. భోజనం తర్వాత ఈ చాయ్ తాగడం ఒక మంచి అలవాటుగా మారుతోంది.

### రక్త శుద్ధికి సహజ మార్గం

శరీరంలో రక్తం శుభ్రంగా ఉండటం ఆరోగ్యానికి ముఖ్యమైన అంశం. సహజ వనమూలికలతో తయారయ్యే పానీయాలు రక్తాన్ని శుద్ధి చేయడంలో తోడ్పడతాయని పూర్వం నుండి విశ్వాసం ఉంది. ఈ కారణంగా దవా చాయ్‌ను ఆరోగ్యకరమైన జీవన విధానంలో భాగంగా ప్రజలు స్వీకరిస్తున్నారు.

### అధిక బరువు నియంత్రణలో సహాయం

ఇప్పటి జీవనశైలిలో అధిక బరువు సమస్య అనేక మందిని వేధిస్తోంది. ఆహారపు అలవాట్లు మారడం వల్ల ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. సహజ పానీయాలను వినియోగించడం ద్వారా శరీరానికి తేలిక కలుగుతుందని, ఆరోగ్యకరమైన జీవనశైలికి దోహదం చేస్తుందని ప్రజలు భావిస్తున్నారు. అందుకే దవా చాయ్‌ను అనేక మంది తమ రోజువారీ అలవాటుగా మార్చుకుంటున్నారు.

### చర్మ సౌందర్యానికి సహజ మద్దతు

శరీర ఆరోగ్యంతో పాటు చర్మ ఆరోగ్యం కూడా ముఖ్యమే. సహజ పదార్థాలు చర్మాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయని ప్రజలు నమ్ముతున్నారు. ఈ కారణంగా దవా చాయ్‌ను ఆరోగ్యంతో పాటు సౌందర్యాన్ని పెంపొందించే పానీయంగా భావిస్తున్నారు.

### మానసిక ప్రశాంతతకు తోడ్పాటు

దినసరి ఒత్తిడి, పని బిజీ కారణంగా మానసిక అలసట పెరుగుతోంది. వేడి వేడి సహజ చాయ్ తాగడం మనసుకు ప్రశాంతతను అందిస్తుందని చాలామంది అనుభవిస్తున్నారు. ఉదయం లేదా సాయంత్రం దవా చాయ్ తాగడం ఒక చిన్న విశ్రాంతి క్షణంగా మారుతోంది.

### ఆరోగ్యకరమైన జీవనానికి కొత్త అలవాటు

ప్రస్తుత కాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా మారింది. సహజ వనమూలికలతో తయారయ్యే పానీయాలు ఈ దిశగా మంచి ప్రత్యామ్నాయంగా నిలుస్తున్నాయి. వికారాబాద్‌లో దవా చాయ్ పట్ల పెరుగుతున్న ఆదరణ ప్రజలు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ఎంచుకుంటున్నారనే సంకేతం. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనే సంకల్పంతో సహజ పానీయాల వైపు ప్రజలు అడుగులు వేస్తున్నారు. వికారాబాద్‌లో దవా చాయ్ ప్రజల జీవన విధానంలో భాగమవుతూ ఆరోగ్యంపై అవగాహన పెంచుతోంది. ఆరోగ్యమే మహాభాగ్యం అనే మాటను గుర్తుచేస్తూ సహజ జీవనశైలికి మార్గం చూపుతోంది.

## మహేశ్వరం వ్యాపార సముదాయ సంఘం వారితో సమావేశమైన మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 15:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో మహేశ్వరం వ్యాపార సముదాయ సంఘం మరియు అనుబంధ సంఘాల వారితో మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునుగపాటి నవీన్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మహేశ్వరం గ్రామ దుకాణదారుల తో మహేశ్వరం మెయిన్ చౌరస్తాలో ఏర్పాటుతున్న ట్రాఫిక్ ఇబ్బంది ఫుట్ పాత్ దుకాణములు గురించి చర్చించడం జరిగింది తేదీ 18 ఏప్రిల్ 2026 శనివారం రోజున ఉదయం 9 గంటలకు మహేశ్వరం పోలీసు శాఖ వారు నిర్వహిస్తున్నటువంటి అవగాహన సదస్సులో ప్రతి ఒక్క దుకాణదారుడు పాల్గొని పోలీసు అధికారులు సూచనలు సలహాలు తెలుసుకొని తమ తమ వ్యాపారాలను నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్. ఉప సర్పంచ్ జోరల రమేష్. గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు కాకి పరమేష్ ముదిరాజ్. ఆకుల వీరీ బాబు. మహేశ్వరం వ్యాపార సముదాయ సంఘం అధ్యక్షులు ఒగ్గు శ్రీశైలం. ఉపాధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ సలీం. మోలగశి మహేష్. కోశాధికారి గాజుల శ్రీనివాస్. ఉప కోశాధికారి కడెమోని బాలయ్య. ప్రచార కార్యదర్శులు షేక్ హాజీ బాబా. పులిగిల్ల బాలా చారి. కార్యదర్శులు టీశీగరికారి రామోజీ. కాకి రాజేష్ ముదిరాజ్. మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ అధ్యక్షులు డాక్టర్ పాండురంగయ్య. ప్రధాన కార్యదర్శి మోదిని శివప్రసాద్. బైక్ మెకానిక్ అండ్ ఆటోమొబైల్స్ యూనియన్ అధ్యక్షులు మంకాల రామచంద్రయ్య ముదిరాజ్. హెయిర్ సెలూన్ యూనియన్ అధ్యక్షులు దూసకంటి మైసమ్మ రాజ్. దూసకంటి సత్తయ్య. ఐరన్ అండ్ డ్రై క్లీనింగ్ షాప్స్ యూనియన్ అధ్యక్షులు చింతకింది సురేష్. సభ్యులు గోల్కొండ సత్తయ్య. వెల్డింగ్ షాప్స్ యూనియన్ అధ్యక్షులు పులిగిల్ల వెంకటేష్ చారి. ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాఘవేందర్. ఎలక్ట్రికల్స్ అండ్ హార్డ్వేర్ యూనియన్ సభ్యులు షేక్ ఖాజా. భీమనపల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ఇట్లు మహేశ్వరం వ్యాపార సముదాయ సంఘం ప్రచార కార్యదర్శి షేక్ హాజీ బాబా

## అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పారిశుద్ధ కార్మికుల సేవలకు ఘన సన్మానం:బిజెపి పార్టీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు,రాజేంద్ర నగర్ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి.



రాజేంద్ర నగర్,ఏప్రిల్15(నేటి శుభోదయ): డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర బిజెపి పార్టీ ఆదేశాల మేరకు కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు గోద పాండు యాదవ్ ఆధ్వర్యంలో పల్లె చెరువు అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన పారిశుద్ధ కార్మికుల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు,రాజేంద్ర నగర్ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరై పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పరిశుద్య కార్మికులు ప్రజల ఆరోగ్యాని దృష్టిలో ఉంచుకొని ప్రతి రోజు పరిసరాలను పరి శుభ్రంగా ఉంచడంలో వారి శ్రమ మరువలేనిది అన్నారు.కార్మికుల సేవలను మరోసారి గుర్తు చేసుకొని కొనియాడారు.వారిని గౌరవప్రదంగా పార్టీ నాయకులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికుల జవాన్ శేఖర్,పారిశుద్ధ కార్మికులు,బిజెపి సీనియర్ నాయకులు రావుల భాస్కర్,డివిజన్ మాజీ అధ్యక్షుడు అడికే జనార్ధన్,కృష్ణ సంతు గౌడ్,సిహెచ్ వెంకటరమణ గుప్తా,బబ్లు,బి నరసింహ,మజర్,సురేష్ ఎన్నో శంకర్ రెడ్డి,రామారావు శేఖర్,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కమిటీ అధ్యక్షునిగా గట్టగళ్ల శ్రీనివాస్ ఏకగ్రీవం



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 15:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుమ్మలూరు గ్రామంలో.. గ్రామ సర్పంచ్ అందాలు కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కమిటీ వేయడం జరిగింది ఈ యొక్క కమిటీలో అంబేద్కర్ కమిటీ అధ్యక్షునిగా గట్ట గళ్ళ శ్రీనివాస్, మరియు యువకులకు వివిధ పదవులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో...గట్ట గళ్ళ శేఖర్ బుస గళ్ళ జంగయ్య బైరాగూడెం రాజు ఏనుగుల విష్ణు ఉమా శంకర్ గట్ట గళ్ల నరసింహ ఏనుగుల ఏనుగుల రాములు రాచు లూర్ లక్ష్మయ్య బయగళ్ల చిట్టి ఇసాక్ లక్ష్మయ్య కరుణాకర్ డేవిడ్ బయగళ్ల అశోక్ చెరువు వెనుక శీను గట్ట గల ప్రభాకర్ నాగార్జున ఏనుగుల నరసింహ గట్ట గల కరుణాకర్ ప్రశాంత్ మాదారం కృష్ణ బుర్ర పెల్లి శేఖర్ గట్ట గళ్ళ విజకర్ ఏనుగుల వెంకటేష్ ఏనుగుల రాజు గట్ట గల శీను ముకేరి నందు గంగారం కుమార్ గట్ట గళ్ళ మహేందర్ కట్ట గల యాదయ్య ఎర్ర వాపు రాజు అల్వాల ప్రశాంత్ కమ్మరి గోవర్ధన్ కటికల శ్రీహరి రాజ మోని నారాయణ రాజ మోని శ్రీశైలం గోల్కొండ రఘువీర్ జనగ శంకర్ కోమెడీ రామచంద్రి ఎర్రమళ్ళ రమేష్ వల్లపోజు అడివియా అక్కిరి శ్రీను రాజ మోని మహేందర్ మాజీ సర్పంచులు ఉప సర్పంచులు వార్డు సభ్యులు మాజీ వార్డు సభ్యులు పెద్దలు మహిళలు పాల్గొన్నారు


## మహేశ్వరం లో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన పలువురు నాయకులు



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 15:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రం 3వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి గారి సహకారంతో హెచ్ఎండిఏ నిధుల 5 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్. శివగంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్. అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి. మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెల రాములు ముదిరాజ్.కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా. మహేశ్వరం గ్రామపంచాయతీ సభ్యులు.ఆవులకాడి కిష్టమ్మ. షేక్ అజం. ఆకుల వీరుబాబు. కడ మోని ప్రభాకర్ . సున్నం కృష్ణ.శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్ పోతర్ల తిరుపతయ్య యాదవ్. కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు స్వర్ణ గంటి ఆకాష్. కాంగ్రెస్ పార్టీ నాయకులు పుట్లగారి చందు. కాకి మల్లేష్ ముదిరాజ్. కటికల జగన్ ముదిరాజ్. సేమియా నాయక్.3వ వార్డు వాస్తవ్యులు సయ్యద్ నుస్రత్ అలీ. మాడుగుల నరసింహ. శివ. వద్ది శ్రీశైలం. నిమ్మగూడెం దయానంద్ గౌడ్. నిమ్మగూడెం రోహిత్ గౌడ్. సయ్యద్ ఉల్ పాత్ అలీ. తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి

### ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు




మొయినాబాద్ ఏప్రిల్ 15 నేటి శుభోదయ: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు కొనసాగించడమే నిజమైన నివాళులు అన్ని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు అన్నారు మంగళవారం సాయంత్రం మొయినాబాద్ మున్సిపాలిటీ 19 వ వార్డు అపోజిగూడలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు పాల్గొని మాట్లాడుతూ ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగం ఒక్కటే శరణ్యమని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని అన్నారు భారత రాజ్యాంగం రాయడానికి ముసాయిదా కమిటీ చైర్మన్ అంబేద్కర్ నియమిస్తే రాజ్యాంగం రాయడానికి పట్టిన సమయం రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిందని ఇలాంటి రాజ్యాంగం ఏ దేశానికి లేదని భారతదేశం అంటే లౌకిక రాజ్యం అన్ని కులాలు అన్ని మతాలు ఇక్కడ జీవించవచ్చని తెలిపారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే ఈరోజు వ్యవస్థ నడుస్తుందని వారన్నారు 19 వాడు కౌన్సిలర్ కళ్లెం జగపతి, అప్పజిగూడ మాజీ సర్పంచ్ రాజు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎన్నో కష్టాలను అధిరోహించి మనకు స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రతత్వం, కల్పించారని రాజ్యాంగం రాయడం వల్ల మనం ఈరోజు స్వేచ్ఛగా ఉన్నామని ఆయన రాజ్యాంగం వల్లే మేము ప్రజాప్రతితులుగా అయ్యామని వారు గుర్తు చేశారు యువత బాబాసాహెబ్ కు ఘనమైన నివాళి అంటే అంబేద్కర్ ఆశయాలు ముందుకు తీసుకెళ్లినప్పుడే నిజమైన ఇచ్చిన వాళ్ళం అవుతాం చదువుంటేనే సమాజంలో ఆత్మగౌరవంతో బతకవచ్చని యువత గంజాయి,మత్తు,కు బానిసలు కావద్దని చదువుకొని ప్రయోజకులు కావాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అపోజిగూడ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ్, సభాధ్యక్షులు ప్రభాకర్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు కుమ్మెర శ్రీకాంత్, నాయకులు నాగేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ఎం ప్రశాంత్ కుమార్, కె శ్రీహరి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మొయినాబాద్ మండల నాయకులు మాల సునీల్, గ్రామ పెద్దలు, అప్పోజిగూడ శివాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు గ్రామ ప్రజలు యువకులు మహిళలు పాల్గొన్నారు

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

జనరల్ న్యూస్

గురువారం - 16 - ఏప్రిల్ - 2026

## ప్రేమ్ నగర్ బీ బ్లాకులో పర్యటించినమాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. :కొండాపూర్ డివిజన్ పరిధిలోని, ప్రేమ్ నగర్ బీ బ్లాకులో బుధవారం రోజు కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ జీహెచ్ఎంసీ అధికారులు, వాటర్ వర్క్స్ అధికారులు స్థానిక నాయకులు, ప్రజలతో కలసి క్షేత్ర స్థాయిలో పర్యటించి, పలు సమస్యలు తెలుసుకోవటం జరిగింది. ఈ సందర్భంగా ప్రేమ్ నగర్ బీ బ్లాకులో జరుగుతున్న సీవరేజ్ అవుట్ లెట్ పైప్ లైను పనులను హమీద్ పటేల్ గారు, హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ వాటర్ వర్క్స్ అధికారి సందీప్ తో కలసి పరిశీలించటం జరిగింది. పనుల విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులను నిర్వహించాలని కాంట్రాక్టర్ కు సూచించటం జరిగింది. తధానంతరం ప్రేమ్ నగర్ ఏ బ్లాకు నుండి, ప్రేమ్ నగర్ బీ బ్లాకులోకి ఉన్న చిన్న ఓపెన్ నాలా యొక్క సమస్యను స్థానిక నాయకులు, జీహెచ్ఎంసీ అధికారులు ఈఈ శిరీష, ఏఈ భాస్కర్ ల తో కలసి పరిష్కారం దిశగా సమాలోచనలు, చర్చలు జరపటం జరిగింది. యుద్ధ ప్రతిపదికన స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులు కొరకు ప్రతిపాధన చెయ్యాలనిఈ సందర్భంగా అధికారులకు కోరటం జరిగింది. కాలనీలో కట్టిన భవనాలు, పెరిగిన జనాభాను దృష్టిలో పెట్టుకొని, ఓపెన్ నాలా యొక్క విస్తీర్ణం పెంచాలని, రానున్న వర్షం కాలంలోపే పనులు పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు హమీద్ పటేల్ సూచించారు. ఈ పర్యటనలో మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా జీహెచ్ఎంసీ అధికారులు ఈఈ శిరీష, ఏఈ భాస్కర్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి, వాటర్ వర్క్స్ అధికారులు సందీప్, స్థానిక సీనియర్ నాయకులు యన్ రూపారెడ్డి, డాక్టర్ రమేష్, గొళ్ళెం యాదగిరి, గిరి గౌడ్, వెంకటేష్ యాదవ్, అబేద్ అలీ, రాజు, రాజీ రెడ్డి, సైదులు, సత్తిబాబు, మల్లేష్, కచ్చావా దీపక్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇంటి కల సాకారం దిశగా మరో అడుగు

**ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ఖేడ్ మున్సిపల్ చైర్మన్ నాగేష్ షేట్కార్**



నారాయణఖేడ్ ఏప్రిల్ 15 నేటి శుభోదయ ప్రతినిధి :నారాయణఖేడ్ మండలం అంగీర్గా (కె) గ్రామంలో బుధవారం పండుగ వాతావరణం నెలకొంది. గ్రామానికి చెందిన అవుటి భవాని (భర్త అంబదాస్) నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నాగేష్ షేట్కార్ నూతన గృహంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, లబ్ధిదారురాలు కుటుంబానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నగేష్ కుమార్ షేట్కార్ మాట్లాడుతూ.. "పేదల సొంతింటి కలను నిజం చేయడం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా కృషి కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు. ఇందిరమ్మ లబ్ధిదారులు నగేష్ కుమార్ షేట్కార్ కు శాలువా పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖేడ్ మున్సిపల్ కౌన్సిలర్ వివేకానంద మహేందర్, లక్ష్మణ్, పాండు, గ్రామ సర్పంచ్ శాంత్ కుమార్, ఉపసర్పంచ్ భాస్కర్, మాజీ సర్పంచ్‌లు పండరి, మనోహర్ మరియు గ్రామ పెద్దలు, గ్రామస్తులు భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ఖేడ్

**: ఎమ్మెల్యే సంజీవరెడ్డి**



నారాయణఖేడ్ ఏప్రిల్ 15 నేటి శుభోదయ ప్రతినిధి :నారాయణఖేడ్ మండల పరిధిలోని చల్లగిద్ద తాండ లో బుధవారం నిర్వహించిన నూతన గృహప్రవేశ వేడుకల్లో నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. చల్లగిద్ద గ్రామానికి చెందిన అన్సీ బాయి భర్త సురేష్, మరియు సవిత భర్త రవి గారి దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంట్లోకి ప్రవేశించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసి ఎమ్మెల్యే సంజీవరెడ్డి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన తెలిపారు. నూతన గృహంలో ఆ కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సక్రి బాయి,ఉప సర్పంచ్ విట్టల్ నాయక్, వారితో పాటు కర్ర బన్సీలాల్ (ఉపాధ్యాయుడు),రమేష్ చౌహన్,పండరి రెడ్డి,మాజీఎంపీటీసీ,షారుఖాన్,మహేష్ చౌహన్ మున్సిపల్ కౌన్సిలర్,సురేష్ చౌహన్, నర్సింలు,కె, రాజు,బన్సీ నాయక్, జైపాల్ నాయక్, జైపాల్ నాయక్, కేరు నాయక్ ప్రజాప్రతినిధులు,నాయకులు, గ్రామస్తులు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎఐసిసి సభ్యులు మహమ్మద్ జావేద్ దుర్మరణం

**- ఖమ్మం నుంచి హైదరాబాద్ కు వెళుతుండగా తిరుమలగిరి హైవే రోడ్డు ప్రమాదంలో జావేద్ మృతి**

**- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రులు, ప్రజాప్రతినిధులు, నేతలు**



ఖమ్మం, హైదరాబాద్, నేటి శుభోదయ ::: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఖమ్మం నగర అధ్యక్షులు, ఏఐసీసీ సభ్యులు మహమ్మద్ జావిద్ (56) రోడ్డు ప్రమాదంలో బుధవారం మృతి చెందారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తె ఇంజనీరింగ్ విద్య ను పూర్తి చేసి లా విద్యను అభ్యసించారు. రెండో కూతురు వైద్య విద్య ను అభ్యాసం చేస్తున్నారు. ఖమ్మం నుంచి హైదరాబాద్ కు వెళుతుండగా తిరుమలగిరి హైవే ప్రాంతంలో కారు అదుపుతప్పి డివైడర్ ను ఢీకొట్టడంతో జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయమై మహమ్మద్ జావిద్ తుది శ్వాస విడిచినట్లు సమాచారం. మహమ్మద్ జావిద్ మరణ వార్త తెలుసుకున్న యావత్ సమాజం ఉలిక్కిపడి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. మహమ్మద్ జావిద్ మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు తదితరులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ముస్లిం మైనారిటీ సమాజానికి, కాంగ్రెస్ పార్టీకి , ఐక్యత కు తీరని లోటని, ఆయనకు జన్నత్ ప్రాప్తి కలగాలని ఆ అల్లాహ్ ను వారు వేడుకున్నారు.



మహమ్మద్ జావేద్ మృతి పట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా శోకసంద్రంలో మునిగి పోయింది.

## సబ్ స్టేషన్లకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు నియోజకవర్గానికి డివిజనల్ కార్యాలయం మంజూరు**



దమ్మపేట ప్రతి నిది నేటి శుభోదయ-: అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలో గల దమ్మపేట మండలంలో జగ్గారం, మల్లారం గ్రామాల్లో నిర్మించబడే రెండు సబ్ స్టేషన్లకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బుధవారం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని, అందులో భాగంగానే ఉప ముఖ్యమంత్రి చొరవతో కరెంట్ వెలుగులు నింపేందుకు విద్యుత్ సబ్ స్టేషన్ ల ఏర్పాటుకు శంకుస్థాపన చేసుకుంటున్నాం అని, గండుగులపల్లి మోడల్ సోలార్ విలేజ్ కి 23 కోట్ల రూపాయలు మరియు శంకుస్థాపన చేస్తున్న ఈ రెండు సబ్ స్టేషన్లకు 5 కోట్ల రూపాయలను డిప్యూటీ సీఎం శాంక్షన్ చేశారు అని, దమ్మపేట మండలంలో పామ్ ఆయిల్ తోటలు ఎక్కువగా ఉండి లోడ్ ఎక్కువ పడి వ్యవసాయ రైతులకు అంతరాయంని గుర్తించి సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. ప్రతీ గ్రామానికి నాణ్యమైన కరెంట్ తో పాటు ఉచితంగా కరెంట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే అన్నారు. ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో నాణ్యమైన కరెంట్ ఇచ్చేందుకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకున్నాము అన్నారు, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అందించే పథకాలతో పాటు అమలు చేయబోయే పథకాలను తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి నూతన డివిజనల్ ఆఫీసు, నూతన కరెంట్ స్థంబాలు మరియు ఇండ్ల పై గల కరెంట్ లైన్ల తొలగింపు కూడా ఉత్తర్వులు జారీ చేశాం అని చెప్పి, నెల వ్యవధిలో మరోమారు అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలో గల పలు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవాలకు వచ్చే పని ఉంది అని ముగించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగామయి, జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్.పి రోహిత్ రాజు, ఎన్.పి.డి.సి.ఎల్ సి.ఎం.డి, అధికారులు, జూపల్లి రమేష్, వీరభద్రరావు, వాసం శ్రీను, కక్కిరాల రమేష్, చిన్నశెట్టి యుగంధర్, పగడాల రమాదేవి రాంబాబు, కే.వి సత్యనారాయణ, కొయ్యల అచ్యుతరావు, బొల్లికొండ నాగేశ్వరరావు, కాసాని నాగప్రసాద్, బొల్లికొండ ప్రభాకర్, కాకా రమేష్, పసుమర్తి పెద్దబాబు, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాత ప్రభుత్వ జూనియర్ కళాశాల శిథిలావస్థకు చేరిన దానిని కూల్చివేసేందుకు టెండర్ ప్రక్రియ పూర్తి

**కళాశాల ప్రిన్సిపాల్ జి సర్వేశ్వర్ రెడ్డి**



షాద్ నగర్,ఏప్రిల్ 15(నేటి శుభోదయ):పాత ప్రభుత్వ జూనియర్ కళాశాల శిథిలావస్థకు చేరిన దానిని కూల్చివేసేందుకు టెండర్ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ జి సర్వేశ్వర్ రెడ్డి తెలిపారు.బుధవారం షాద్నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పాత భవనం శిథిలావస్థకు చేరడంతో కమిషనర్ ఇంటర్మీడియట్ అధికారి ఆదేశాల మేరకు దానిని కూల్చివేసే ప్రక్రియకు టీజీ ఈ డబ్ల్యూ ఐడిసిఏ ఏఈ ఎన్ శివకుమార్,డిఐఈఓ కార్యాలయ ప్రతినిధి ఏం శశిధర్, కళాశాల ప్రిన్సిపాల్ జి సర్వేశ్వర్ రెడ్డి సమక్షంలో వేలంపాట నిర్వహించడం జరిగిందన్నారు ఈ వేలంపాటలో షాద్నగర్ పట్టణ కేంద్రానికి చెందిన హైయర్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ సొసైటీ జనరల్ సెక్రెటరీ పి.రఘు నాయక్,ట్రెజరర్ చందు,తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.అందులో వేలంపాటలో వీఎన్నార్ ఎర్త్ మూవర్స్ కు చెందిన దానవేంద్ర రెండు లక్షల అరవై వేల రూపాయలకు దక్కించుకోవడం జరిగిందన్నారు.అనంతరం పాత జూనియర్ కళాశాలను అతి త్వరలోనే కూల్చివేయడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ ఓ ప్రకటనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,ఉన్నత విద్యా మండలి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**మెసెంజర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుద్రగిరి, జిల్లా అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ డిమాండ్.**




ఏన్కూర్, నేటి శుభోదయ:: సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుద్రగిరి జిల్లా అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ ఇరువురు కలిసి జిల్లాలో జరిగిన పి ఆర్ టి యు రాష రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఎస్ఎస్ ఏ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్సీ పింగిల్ శ్రీపాల్ రెడ్డి పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శుంకరి బిక్షం గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెసెంజర్ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఇస్మాయిల్ , ఖమ్మం జిల్లా ఎస్ఎస్ ఏ ఉద్యోగులు పాల్గొన్నారు.

## వృద్ధులకు నిలయాలు డిమాండ్

**వృద్ధ దంపతులకు సేఫ్టీ గా సెక్యూరిటీగా నిలుస్తున్న అపార్ట్మెంట్లు**

ఖమ్మం, నేటి శుభోదయ ::: పిల్లలు విదేశాల్లో దూర ప్రాంతాలలో ఉంటుండగా పుట్టిన చోటు నుండి వేరే చోటికి వెళ్లలేక పిల్లల వద్దకు వెళ్లలేక అపార్ట్మెంట్ లే , నిలయాలుగా ఆశ్రమాలుగా అండగా ఉంటున్నాయి. అపార్ట్మెంట్లు ఎక్కువ శాతం వృద్ధ దంపతులు ఉంటున్నారు. ఒంటరితనం భయం లేకుండా అందరితో కలిసి మెలిసి ఆనందాలు పంచుకునేందుకు వేడుకల్లో పాలు పంచుకుంటూ విదేశాల్లో ఉన్న పిల్లల లోటును ఈ విధంగా భర్తీ చేసుకుంటున్నారు. ఎక్కువ శాతం తమ పిల్లల సైతం తల్లిదండ్రుల బాధ్యతలను వారిపై చూపేందుకు వారికి అనువుగా ఉండేందుకు అపార్ట్మెంట్లనే వారికి అనువుగా ఉంటుందని వారి బాగోగులను చూసుకుంటూ సమాచారాన్ని తెలుసుకుంటూ వారికి కావాల్సిన సదుపాయాలు అందించే విధంగా పిల్లల కృషి చేస్తున్నారు. అప్పుడప్పుడు పిల్లలను విదేశా లలో చూసేందుకు వెళ్లి తిరిగి అపార్ట్మెంట్లకే వస్తున్నారు వృద్ధ దంపతులకు సొంత ఇల్లు ఉన్న భద్రత దృశ్య అపార్ట్మెంట్ లోనే ఉండేందుకు ఇష్టపడుతున్నారు ఇక్కడ ఒంటరితనం పోగొట్టుకునేందుకు తమ పిల్లలు తమ వద్ద లేరని లోన్లీనెస్సు పోగొట్టుకునేందుకు అపార్ట్మెంట్స్ సంస్కృతి వృద్ధులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. దేశాల్లో ఉన్న స్వదేశాల్లో దూరాభారం వల్ల వృద్ధ దంపతులు వెళ్లలేని పరిస్థితి ఉంది వారి పిల్లలే పండుకులకు పెళ్లిళ్లకు వచ్చి వారికి ఉపశమనాన్ని కలిగిస్తున్నారు. వారి పిల్లల సైతం తప్పని పరిస్థితుల్లో ఉద్యోగరీత్యా తల్లిదండ్రులను వదిలి వెళ్ళవలసిన పరిస్థితి వారికి ఏర్పడుతుంది. తల్లిదండ్రుల మీద ప్రేమ అనురాగాలు ఉన్న ఉద్యోగం కోసం కుటుంబ పోషణ కోసం ఈ పోటీ ప్రపంచంలో విదేశాల్లో ఉద్యోగాలకు వెళ్ళటం తప్పలేదు ఏది ఏమైనా ఈనాటి వృద్ధ దంపతులకు అండదండలుగా ఇరుగుపొరుగువారు ఒకరికొకరు సేవ చేసుకుంటున్నారు. అడపాదడపా ఆరోగ్య క్యాంపులను సంస్కృతి కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు కొన్ని కొన్ని పట్టణాలలో పెద్ద అపార్ట్మెంట్లలో బయటికి వెళ్లకుండా వారంలో ఒకసారి అపార్ట్మెంట్లోని కూరగాయలు విక్రయాలు పండ్ల విక్రయాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ప్రస్తుత వృద్ధ దంపతులకు కాబోయే వృద్ధ దంపతులకు అపార్ట్మెంట్స్ మించిన సెక్యూరిటీ వేరొకటి ఉండదు ఎప్పటికప్పుడు వాచ్మెన్ల సెక్యూరిటీ లా నిరంతర పర్యవేక్షణ తో పాటు సేఫ్టీ పర్పస్ కోసం అపార్ట్మెంట్ చుట్టూ లోపల బయట నుంచి వచ్చి పోయే వారి వివరాలు తెలుసుకొని లోపలికి పంపటం. పకడ్బందీగా రక్షణ వలయంలో అపార్ట్మెంట్లో ఉండటం శ్రేయస్కరమని వృద్ధ దంపతుల ఉవాచ. అందుకు సైతం అపార్ట్మెంట్ల ప్రాధాన్యత కూడా పెరుగుతుంది భవిష్యత్తులో అపార్ట్మెంట్లో సేఫ్టీ శ్రేయస్కా ఉంటాయని చాలామంది అభిప్రాయం.

## జిల్లా సైన్స్ మ్యూజియం ను సందర్శించిన తొలి పాఠశాల పీఎం జి హెచ్ ఎస్ కల్లూరు




ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లా సైన్స్ మ్యూజియాన్ని బుధవారం పీఎం జి హెచ్ ఎస్ కల్లూరు పాఠశాలకు చెందిన విద్యార్థులు, హెచ్ఎం బోధన సిబ్బంది మొత్తం 71 మంది సందర్శించారు . ఈ విద్యార్థులకు జిల్లా సైన్స్ అధికారి రచ్చ శ్రీనివాస్, గైడ్ టీచర్స్ నవీన్ కుమార్, హనుమ నమూనాలను చక్కగా వివరించారు. ఆ పాఠశాల హెచ్ఎం నివేదిత సైన్స్ మ్యూజియం ఉద్దేశించి ఇది చాలా ఉత్తేజ పరిచే విధంగా ఉందని, విద్యార్థులను ఆకట్టుకునే విధంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సైన్స్ మ్యూజియం ప్రాంగణం ఆకర్షణీయంగా ఉందని వారన్నారు. సందర్శన అనంతరం పిల్లలతో కలిసి వారంతా ఒక గ్రూప్ ఫోటో దిగారు.

## గజ్వేల్‌లో ఘనంగా బిజెపి పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ తరగతులు



గజ్వేల్, 15 ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ: భారతీయ జనతా పార్టీ గజ్వేల్ పట్టణ మండల శాఖ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ శిక్షణ తరగతులు అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. మండల అధ్యక్షులు మనోహర్ యాదవ్, అశోక్ గౌడ్ ల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ శిక్షణ శిబిరంలో బిజెపి రాష్ట్ర నాయకులు వివిధ అంశాలపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. రాష్ట్ర కార్యదర్శులు ఓ.ఎస్. రెడ్డి, ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి వాసుదేవ రావు, అధికార ప్రతినిధులు సారంగుల అమర్నాథ్, కప్పర ప్రసాద్ రావు, మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ వక్తలుగా వ్యవహరించారు. బిజెపి చరిత్ర, వికాసం మరియు సైద్ధాంతిక భూమిక.కార్యకర్తల కార్య పద్ధతి, విస్తరణ మరియు పోలింగ్ బూత్ స్థాయిలో చేయవలసిన పనులు, కేంద్ర ప్రభుత్వ పథకాలు, 'వికసిత్ భారత్' లక్ష్యాలు, మరియు ముందున్న సవాళ్లు, మీడియా సంబంధాలు మరియు సోషల్ మీడియా సమర్థవంతమైన



వినియోగం, ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ, కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లడంలో కార్యకర్తల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు యెల్లు రాంరెడ్డి, నాలాగామ శ్రీనివాస్, జస్వంత్ రెడ్డి, గాడిపల్లి భాస్కర్, కూడిక్యాల రాములు, చెప్యాల వెంకట్ రెడ్డి, కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్, మహిళా మోర్చా నాయకురాళ్లు ఆలేటి సుమతి, కుంకుమ రాణి, అలాగే నాయకులు సురేష్, సందీప్, నరసింహ, అరవింద్ మరియు పెద్ద సంఖ్యలో క్రియాశీల కార్యకర్తలు పాల్గొన్నారు.

## అద్దెకుంటున్న 11మంది నిరుపేదలు

### ఇందిరమ్మ గృహాలను కేటాయించాలని కమిషనర్ కు వినతి

**:పూలపల్లి కృష్ణారెడ్డి.**



రాజేంద్రనగర్,ఏప్రిల్15(నేటి శుభోదయ):రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట్ మండల్ జిహెచ్ఎంసి123 డివిజన్స్ పరిధిలో జిన్నారం క్వార్టర్స్ లో గత పది సంవత్సరాలుగా అద్దెకుంటున్న 11మంది నిరుపేదలు ఇందిరమ్మ గృహాల కోసం ప్రభుత్వానికి అర్జీ పెట్టుకోవడం జరిగిందన నీ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి తెలిపారు.దీనిలో భాగంగా రాజేందర్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.తప్పకుండా ప్రభుత్వం అలర్ట్ చేసినప్పుడు వీళ్ళందరికీ మొదటి ప్రాధాన్యతగా కల్పించే విధంగా విధంగా కృషి చేస్తామని అన్నారు.ఈకార్యక్రమంలో అర్జీ పెట్టుకున్న ప్రజలకు తోడుగా జిహెచ్ఎంసి 121.122.123.డివిజన్స్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## ర్యాకల శ్రీ రేణుక ఎల్లమ్మ జాతరకు వేళాయె



నారాయణఖేడ్ ఏప్రిల్ 15 నేటి శుభోదయ ప్రతినిధి;నారాయణఖేడ్ మండలంలోని ర్యాకల శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు బుధవారం నుండి 15.వ తేదీ నుంచి వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ర్యాకల ఎల్ల మ్మకు మొక్కులు తీర్చుకుంటే వివిధ వ్యాధుల బారిన పడ్డ చిన్నారులు కుదుట పడతారని ప్రతీతి ఉండటంతో ఈ జాతరకు జిల్లా నలుమూలల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్రలకు చెందిన భక్తులు కూడా పెద్ద ఎత్తున వస్తారు. ఈనెల 15.న బోనాల ఊరేగింపు ఈనెల 16.న బండ్ల ప్రదర్శన, 17.న పాచిబండ్ల ప్రదర్శన, నిండు జాతర, 18.న కుస్తీ పోటీలు, 19.న చివరి పూజలు నిర్వహించనున్నట్లు చెప్పారు. భక్తు లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

## ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలి కలెక్టర్ ఆదేశం



సంగారెడ్డి ఏప్రిల్ 15 నేటి శుభోదయ ప్రతినిధి: జిల్లాలో ఉపాధి హామీ పథకంకింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, డిఆర్డిఏ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న పాఠశాలల కాంపౌండ్ వాల్స్, మరుగుదొడ్లు, గ్రామపంచాయతీ భవనాలు, మహిళా సంఘ భవనాల నిర్మాణ పనులను నిర్దిష్ట కాలపట్టికలో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి పనిని నాణ్యతతో చేపట్టి ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా చూడాలని, పనుల్లో ఎక్కడ ఆలస్యం జరుగుతుందో అక్కడ వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాలల్లో కాంపౌండ్ వాల్‌లు, టాయిలెట్స్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు భద్రతా, పరిశుభ్ర వాతావరణం కల్పించాలని తెలిపారు. మహిళా సంఘ భవనాల నిర్మాణం ద్వారా స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయని పేర్కొంటూ, ఈ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. గ్రామ స్థాయిలో పర్యవేక్షణ పెంచి పనుల నాణ్యతను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, డిఆర్డిఏ మరియు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖలు సమన్వయంతో పనిచేసి పనులను సమయానికి పూర్తి చేయాలని, ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా పారదర్శకంగా అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, డిఆర్డిఏ పీడీ జ్యోతి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలకు పరిష్కారం నల్లంపల్లిలో సీసీ రోడ్డు ప్రారంభం



నారాయణఖేడ్ ఏప్రిల్ 15 నేటి శుభోదయ ప్రతినిధి: అందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలం నల్లంపల్లి గ్రామంలో ప్రజలకు ఎంతోకాలంగా ఇబ్బందిగా మారిన వీధికి నూతన సీసీ రోడ్డును కాంగ్రెస్ నాయకులు ఘనంగా ప్రారంభించారు. వర్షాకాలంలో బురదతో, వేసవిలో దుమ్ముతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామ ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ నిధులతో ఈ రహదారి నిర్మాణం చేపట్టారు. ఈ సీసీ రోడ్డుతో గ్రామ ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు విద్యార్థులు, వృద్ధులు, మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగనున్నాయని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ఇది ఒక ముఖ్యమైన అడుగుగా భావిస్తున్నారు.ఈ సందర్భంగా తాజా మాజీ సొసైటీ చైర్మన్ బగిలి నాగిశెట్టి పటేల్ మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. దశల వారీగా గ్రామంలోని అన్ని వీధులను సీసీ రోడ్లుగా అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి వాటిని పరిష్కరించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మనయ్య, ఉపసర్పంచ్ కల్పన రమేష్, యాదయ్య, వై అంజయ్య, బసంతి పటేల్, వై నర్సింలు, జి బసంతి, వార్డ్ సభ్యుడు శామ్, ఇతర నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిపై తీవ్ర దాడి

**పొలంలోని కొట్టం వద్ద అవమానియ రీతిలో ఘటన**
**పొలం వద్ద కాళ్లు చేతులు కట్టేసి ఘాతుకం**
**దళితురాలు శోభమ్మకు తీవ్ర గాయాలు**
**పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు**
**దాడికి పాల్పడ్డది మైలారం బందయ్య వడ్డే అశోక్ గోడుగోని పల్లి మొగులయ్య**
**మైలారం బందయ్య పై కేసు నమోదు చేసిన ఎస్ఐ విజయ్ ఇది అత్యంత దారుణంం**
**– కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు**

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 15: ఓ దళిత మహిళను అర్ధరాత్రి పశువుల కొట్టంలో బంధించి విచక్షణారహితంగా కొట్టి తీవ్రంగా దాడి చేసి గాయాలపాలు చేసిన ఘటన సంచలనం సృష్టిస్తుంది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జిల్లేడు చౌదరి గూడ మండలం పరిధిలోని ఎదిర గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఎదిరా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శోభమ్మను అదే గ్రామానికి చెందిన మైలారం బందయ్య, వడ్డే అశోక్, గోడుగోని పల్లి మొగులయ్య విచక్షణ రహితంగా దాడి చేసినట్లు బాధితులు హాలో షాద్ నగర్ కేపి మీడియాకు తెలిపారు. ఎదిర గ్రామానికి చెందిన మైలారం అంజయ్యకు శోభమ్మకు మధ్య సంబంధం ఉందని ఆరోపిస్తూ అనుమానిస్తూ అంజయ్య కుమారుడు మైలారం బందయ్య మరో ఇద్దరితో కలిసి పథకం ప్రకారం శోభమ్మపై నిన్న అర్ధ రాత్రి దాటిన తర్వాత దాడికి తెగబడ్డారు.

పశువుల కొట్టం వద్ద శోభమ్మను రావాలని పిలిచిన మైలారం అంజయ్య అక్కడ లేకపోగా అతని కుమారుడు మైలారం బందయ్య, వడ్డే అశోక్, మొగులయ్య ముగ్గురు సంఘటన స్థలంలో ఉన్నారు. అర్ధరాత్రి వేళ ఆమెను బలవంతంగా కాళ్లు చేతులు కట్టేసి నేలపై పొర్లించి మరి కొట్టారు. శోభమ్మ తీవ్ర గాయాలు చూస్తే విషయం అర్థమవుతుంది. అర్ధరాత్రి సమయంలో మహిళను వ్యవసాయ పొలం వద్దకు పిలిచి చేతులు కాళ్లు కట్టేసి విచక్షణారహితంగా దాడి చేయడంతో ఆమె తీవ్ర గాయాల పాలైంది. దెబ్బలకు తాళలేక స్పృహ కోల్పోవడంతో ఆమె చనిపోయిందని భావించి గ్రామంలో వాటర్ ట్యాంకు సమీపంలో ఆమెను పడేశారు. మళ్లీ కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి అక్కడ శవం ఉంది తీసుకుపోవాలని సూచించినట్లు బాధితులు తెలిపారు. విపరీతమైన దాడికి గురి కావడంతో ప్రస్తుతం ఆమె చికిత్స పొందుతున్నట్లు బాధితులు తెలిపారు.

### బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేశా.. ఎస్సై విజయ్

బాధితుల ఫిర్యాదుతో ఈ సంఘటనపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం జరిగిందని చౌదరిగుడా మండల సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ తెలిపారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం మైలారం బందయ్య పై మాత్రమే కేసు నమోదు చేశామని విచారణ జరిపి ఈ కేసు కు సంబంధం ఉన్న వారిపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మైలారం అంజయ్య పొలం వద్దకు పిలవడంతో శోభమ్మ వెళ్లిందని అక్కడ వెళ్లాక ఆయన కుమారుడు మైలారం బందయ్య బలవంతంగా ఆమెపై కాళ్లు చేతులు కట్టి దాడికి పాల్పడినట్లు ఎస్సై విజయ్ తెలి. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

### అత్యంత దారుణం - కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు

ఎదిర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శోభపై మైలారం బందయ్య తదితర వ్యక్తులు పథకం ప్రకారం దాడి చేయడం అన్యాయమని, ఒక దళితురాలిపై అవమానియ పద్ధతిలో చేతులు కాళ్లు కట్టి హింసించి చనిపోయిందని భావించి ఆమెను గ్రామంలో పడేయడం సభ్య సమాజం తలదించుకునే చర్యని రాజు ఖండించారు. దీనిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళలకు రక్షణ లేకపోతే సిగ్గుచేటని వెంటనే ఈ ఘాతుకానికి పాల్పడిన మైలారం అంజయ్య, మైలారం బంధయ్య, వడ్డే అశోక్, మొగులయ్య తదితరులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని రాజు డిమాండ్ చేశారు. ఈ చర్యను తాము ఉపేక్షించమని తెలిపారు. శోభపై వ్యక్తిగత విషయాలు ఆరోపణలు తదితర విషయాలను పక్కన పెడితే ఒక మహిళను అత్యంత పాషవీకంగా దాడి చేయడం మాత్రం తగదని పేర్కొన్నారు. బాధిత కుటుంబ సభ్యులు ఆరోపించిన విధంగా అందరిపై ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని కఠినంగా శిక్షించాలని లేకపోతే పోలీస్ స్టేషన్ ముందు న్యాయం కోసం బయట ఇస్తానని హెచ్చరించారు..

## ఉద్యోగుల దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలి

**-- సాధనకై 17 న జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**: టీజీఈ జెఎసి ఖమ్మం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ, తెలంగాణ ఎంప్లాయిస్ గెజిటెడ్ ఆఫీసర్స్ టీచర్స్ వర్కర్స్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో ఉద్యోగుల దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని జేఏసీ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ పి .శ్రీనివాస్ రెడ్డి కి జెడ్ ఎస్ జైపాల్, మోదుగు వేలాద్రి, అధ్యక్షతన వినతి పత్రం సమర్పించడం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలోని 15.25 లక్షల ఉద్యోగుల యొక్క 206 సంఘాలకు సంబంధించిన తెలంగాణ ఉద్యోగుల, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయుల, కార్మికుల మరియు పెన్షనర్స్ (టిజిఈజేఏసి) యొక్క రాష్ట్ర విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో తీసుకున్న తీర్మాణాల నిర్ణయం మేరకు దశల వారి ఆందోళనలలో భాగంగా 17వ తారీకు మధ్యాహ్నం భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు మండల కార్యాలయాలలో, డివిజన్ కార్యాలయాలలో, జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో సంబంధిత అధికారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన, ఈ క్రింది తెలిపిన దీర్ఘకాలిక పెండింగ్ (4) ప్రధాన సమస్యలను పరిశీలించి, వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడానికి అనుమతి కోరుతూ వినతి పత్రం సమర్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో టీజీఈ జెఏసి భాగస్వామ్య సంఘాలు అందరూ పెద్ద ఎద్దుల పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు సునీల్ రెడ్డి, ఎస్ కే రంజాన్, సూరంపల్లి రాంబాబు, టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, టి ఎన్ జి ఓ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, కోశాధికారి వల్లపు వెంకన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏలూరి కోనార్, ఎస్ జిపిఏ అధ్యక్షులు పరిశ పుల్లయ్య, తెలంగాణ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ బాధ్యులు వెంకటపతి రాజు, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం నాగేశ్వరరావు రవికుమార్ నాగేశ్వరరావు, ఈ.రామకృష్ణ, , టీఎన్జీవో మాజీ అధ్యక్షులు పూర్వా జేఏసీ చైర్మన్ పొట్టపింజర రామయ్య, నాలుగో తరగతి ఉద్యోగ సంఘ కార్యదర్శి కాంపాటి వెంకటరమణ, పంచాయతీరాజ్ మినిస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం రాజేష్ గుప్తా, మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్ కే అస్లాం ఖాన్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గంగన్న, గుప్త, గోవింద కృష్ణయ్య, అన్వర్, ఎస్వీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత మహమ్మద్ జావీద్ మృతి పట్ల ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి

ఖమ్మం, నేటి శుభోదయ ::: నగర కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, పీసీసీ సభ్యులు మహమ్మద్ జావీద్ బుధవారం సూర్యాపేట జిల్లా పిల్లలమర్రి శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారన్న విషయం తెలుసుకొని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మైనార్టీ నేతగా, కాంగ్రెస్ పార్టీలో నిబద్ధత కలిగిన నాయకుడిగా పనిచేసిన మంచి వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జావీద్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ.., ఈ తీరని దుఃఖాన్ని తట్టుకునే శక్తి వారికి ప్రసాదించాలని తన ప్రగాఢ సంతాపం తెలిపారు.

## మధిర డివిజన్ 8 వ రోజుకు చేరిన విద్యుత్ కార్మికుల సమ్మె



**ఖమ్మం, నేటి శుభోదయ ::: విద్యుత్ శాఖలో సుదీర్ఘకాలం నుండి కనీస వేతనాలు కూడా లేకుండా పనిచేస్తున్న సబ్ స్టేషన్ ఆపరేటర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, ఆఫీస్ అసిస్టెంట్, వాచ్మెన్ గా వివిధ రూపాల్లో పని చేస్తున్న ఆర్టిజన్స్, అన్ మ్యాన్, పీస్ రేట్ కార్మికులు వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎనిమిదవ రోజు బుధవారం కూడా సమ్మె కొనసాగిస్తున్నారు. మధిర విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయ ప్రాంగణం బయట ఏర్పాటు చేసిన శిబిరంలో విధులు బహిష్కరించి నిరవధిక సమ్మె కొనసాగించారు. ఈ సమ్మె చేస్తున్న ఆర్టిజన్స్, అన్మాండ్ కార్మికులకు మద్దతుగా విద్యుత్ శాఖలో ప్రధాన ట్రేడ్ యూనియన్స్ అయినా 327 యూనియన్, 1104 యూనియన్ ప్రధాన బాధ్యులు వచ్చి సంఘీభావం తెలియజేశారు. యాజమాన్యం కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు నిరవధిక సమ్మె కొనసాగించనున్నట్లు వారు తెలిపారు.**

## ప్రవేట్ పాఠశాల వద్దు ప్రభుత్వ బడి ముద్దు,

**మక్తగుడ లో బడిబాట కార్యక్రమం, నిర్వహించిన ఉపాధ్యాయులు, ఁముఖ్యఅతిథిలుగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ బోకుల శ్రీరాములు,ఎంఈఓ వెంకటరామిరెడ్డి,**




,షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి, ఏప్రిల్ 15: ప్రీ-ప్రైమరీ ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీరాముల మాట్లాడుతూ గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరించారు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు మండల విద్యాధికారి వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు 21 రకాల వస్తువులతో కిట్లు అందజేయబడతాయని తెలిపారు. అలాగే ఉదయం టిఫిన్,మధ్యాహ్న భోజనం,గుడ్లు,రాగి జావ,పాలు వంటి పోషకాహారం అందించడంతో పాటు నాణ్యమైన విద్య అందించబడుతుందని తెలిపారు ఇతర ప్రజాప్రతినిధులు ఎల్కేజీ,యూకేజీతో పాటు 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో అధిక సంఖ్యలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎల్లని రాములుగౌడ్,వార్డు సభ్యులు బోకుల రాజు,కసారం క్రిష్ణ,కాట్న యశోద, మండల విద్యాధికారి వెంకట్రాంరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ,పెద్దగుట్ట తండా ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్నవాణి,అంగన్వాడి టీచర్ రెజీనా, ప్రీ-ప్రైమరీ టీచర్ సౌమ్య,ఆయా స్వప్నతో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## బచ్చల రాజుకు దళిత సంఘాలకు విశేష సేవలు అందించినందుకు దళితరత్న అవార్డు ప్రధానం




రాజేంద్రనగర్,ఏప్రిల్15(శుభోదయ):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్లోని రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో దళితరత్న అవార్డులు ప్రదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిత్వ శాఖ ప్రతినిధులు,ప్రజాప్రతినిధులు,ప్రముఖులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని 120 డివిజన్ వాసి చెందిన బచ్చల రాజుకు దళిత సంఘాలకు విశేష సేవలు అందించినందుకు గాను దళితరత్న అవార్డు ప్రకటించి సత్కరించడం జరిగింది.సామాజిక సేవా రంగంలో ఆయన చేసిన కృషిని గుర్తిస్తూ ప్రభుత్వం ఈ పురస్కారం అందజేయడం స్థానిక ప్రజల్లో ఆనందాన్ని కలిగించింది.ఈ సందర్భంగా పలువురు నాయకులు,ప్రజలు ఆయనను అభినందించారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన

ఏన్కూర్, నేటి శుభోదయ::ఏన్కూర్ మండల కేంద్రంలో బుధవారం రాత్రి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహనదారులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ పెద్ద రాజేందర్ మాట్లాడుతూ... అపరిచితుల కు మీసెల్ ఫోన్ ఇవ్వవద్దని, అదేవిధంగా వాహనదారులు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్ ధరించడం, వేగ పరిమితులు పాటించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచించారు. ప్రతి డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి ప్రమాదాలను నివారించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్, మేడా ధర్మారావు, పాలెం శేఖర్, కానిస్టేబుళ్లు ప్రసాద్ రావు, శంకర్ నాయక్, చిత్తారి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ కాలనీకి తాగునీటి శాశ్వత పరిష్కారం,



,షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి, ఏప్రిల్ 15:పెంజర్ల గ్రామంలోని హనుమాన్ కాలనీ ప్రజలకు గత మూడు సంవత్సరాలుగా తాగునీటి సమస్య తీవ్రంగా మారింది కాలనీలోని నల్లాల ద్వారా నీళ్లు రాకపోవడంతో ప్రజలు రోజువారీ అవసరాల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ వచ్చారు దూర ప్రాంతాల నుంచి నీటిని మోసుకురావడం కొనుగోలు చేయడం వంటి సమస్యలు వారిని ఆర్థికంగా మరియు శారీరకంగా కుంగదీశాయి ఈ పరిస్థితిని గమనించిన పెంజర్ల గ్రామ సర్పంచ్ మరియు సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ తక్షణమే స్పందించారు కాలనీ ప్రజల సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించి దీర్ఘకాలిక పరిష్కారం కోసం చర్యలు చేపట్టారు గ్రామంలోని వాటర్ ట్యాంక్ నుండి హనుమాన్ కాలనీ వరకు కొత్తగా పైపులైన్ ఏర్పాటు చేయించి తాగునీటి సరఫరా పునరుద్ధరించారు ఈ పనులు పూర్తవడంతో హనుమాన్ కాలనీ ప్రజలకు ఇప్పుడు నిరంతరంగా తాగునీరు అందుబాటులోకి వచ్చింది మూడు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు స్థానికులు మాట్లాడుతూ ఇన్నేళ్లు నీటి కోసం పడిన కష్టాలు ఇప్పుడు ముగిశాయి మా సమస్యను అర్థం చేసుకుని వెంటనే పరిష్కారం చూపిన సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ కి కృతజ్ఞతలు అని తెలిపారు ఈ సందర్భంగా గ్రామ పెద్దలు స్థానిక నాయకులు మాట్లాడుతూ సర్పంచ్ తీసుకున్న చర్యలను ప్రశంసించారు ప్రజల సమస్యల పరిష్కారంలో ఇలాంటి నాయకత్వం అవసరమని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వార్డు సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు,

## దైవభక్తి ఏ దేశభక్తి...!అయ్యప్ప సేవలో.. సదర్ శ్రీను

**దేవాలయ సన్నిధిలో 8 సీసీ కెమెరాలు ఏర్పాటు**
**రూ.65 వేల సొంత ఖర్చులు వెచ్చించిన వైనం**
**సదర్ శ్రీను సేవల పట్ల సర్వత్ర హర్షం**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 15సేవల్లో క్రాంతి కిరణంగా మరోసారి నందిగామ మండల కేంద్రానికి చెందిన, జిల్లా బీసీ సేన అధ్యక్షులు కేశమోని శ్రీనివాస్ యాదవ్ (సదర్ శ్రీను) వెలుగొందారు. బుధవారం గురు స్వామి గిరీష్ నాయర్ సమక్షంలో పూజలు అనంతరం సుమారు రూ.65 వేల సొంత ఖర్చులు వెచ్చించి ఆలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. మానవసేవయే మాధవసేవగా ఎంచుకొని సమాజ సేవా కార్యక్రమాల్లో ముందుకు సాగుతున్న సదర్ శ్రీనును నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ జిల్లెల్ల బాల్ రెడ్డి, ఆలయ ట్రెజరర్ ఎదిరె శ్రీకాంత్ గౌడ్, కుమార్ గౌడ్, బి కృష్ణ యాదవ్, బి జంగయ్య గౌడ్, వార్డు సభ్యుడు కిట్టు, పలువురు పుర ప్రముఖులు అభినందించారు..

## గడువు లోగా పనులు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్ , ఏప్రిల్ -15, నేటి శుభోదయ:జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఇంజనీరింగ్ అధికారులతో అభివృద్ధి పనుల పురోగతి పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.... జిల్లాలోని విద్యా సంస్థల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, నూతన తరగతి గదుల నిర్మాణం, మౌలిక వసతుల ఏర్పాటును వేగవంతం చేసి వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లాలో నిర్మాణంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయాల పనులను జూన్ నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని,ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు.పనుల వేగవంతం కోసం అవసరమైతే అదనపు షిఫ్టులు ఏర్పాటు చేయాలని, రాత్రివేళల్లో కూడా లైటింగ్ సదుపాయాలతో పనులు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే, జిల్లాలో చేపట్టిన అంగన్వాడీ కేంద్రాల మరమ్మత్తు పనులను మే 15లోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఈఈ పీఆర్ శంకరయ్య,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ యువత ప్రతిభకు వేదికగా క్రికెట్ టోర్నమెంట్



కేశంపేట, నేటి శుభోదయ: రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల కేంద్రంలో నిర్వహించిన ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. ఈ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ లేమామిడి మరియు అల్వాల్ జట్ల మధ్య ఉత్కంఠభరితంగా జరిగింది.

ఈ ఫైనల్ మ్యాచ్ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్లు కంచుకోట మహేష్, కరెడ్ల నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ..

యువత చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచాలని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామీణ యువతకు మంచి అవకాశాలను కల్పిస్తుందని తెలిపారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆరోగ్యం, జట్టు భావన పెరుగుతాయని అన్నారు.

ఈ మహోత్సవాన్ని విజయవంతం చేసినందుకు పాలమూరు ఎంపీ డీకే అరుణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మండల కోఆర్డినేటర్ కంచుకోట మహేష్ మాట్లాడుతూ..

ప్రపంచంలోనే అతిపెద్ద క్రీడా వేదికగా నిలిచిన సంసద్ ఖేల్ మహోత్సవం కేశంపేటలో విజయవంతం కావడానికి సహకరించిన బీజేపీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పసుల నరసింహ యాదవ్, అత్తాపురం మహేందర్ రెడ్డి, ఆనేమూని కృష్ణ, శేఖర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, యాదయ్య, పవన్ కుమార్, గణేష్, దాసరి మహేష్ తదితరులు మరియు రెండు జట్ల ఆటగాళ్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ జావిద్ అకాల మృతికి డబ్ల్యూజేఐ సంతాపం

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, సీనియర్ నాయకులు మహమ్మద్ జావిద్ సూర్యాపేట సమీపంలోని పిల్లలమర్రి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం పట్ల వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) ఖమ్మం జిల్లా కమిటీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. ఈ మేరకు జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఖమ్మం రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన జావిద్, జర్నలిస్టులతో ఎంతో ఆప్యాయంగా ఉండే వారని పేర్కొన్నారు. నిత్యం ప్రజా సమస్యలపై స్పందించే గొప్ప నాయకుడిని ఖమ్మం కోల్పోయిందని, జావిద్ మరణం కాంగ్రెస్ పార్టీకే కాకుండా, ఖమ్మం నగరాభివృద్ధికి, జర్నలిస్ట్ సమాజానికి కూడా తీరని లోటని ఆనంద్ అభిప్రాయ పడ్డారు. జావిద్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తూ ... వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. ఈ కష్ట సమయంలో వారి కుటుంబానికి మనో ధైర్యం కలగాలని కోరుకున్నారు.

## ఉపాధ్యాయ, పెన్షనర్స్ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

- పెండింగ్ డిఏ ల విడుదల
- పిఆర్ సి పై ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలి
- పిఆర్ టి యు రాష్ట్ర కార్యవర్గ సమావేశం లో ఎం ఎల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి
- ఉపాధ్యాయ పెండింగ్ సమస్యలపై త్వరలో దశల వారీ ఉద్యమం
-- పిఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి

ఖమ్మం, నేటి శుభోదయ ::: పిఆర్ టి యు రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర సంఘ అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి అధ్యక్షతన ఖమ్మంలో జిల్లా సంఘ కార్యాలయం లో బుధవారం జరిగింది. రాష్ట్ర కార్య వర్గ సమావేశానికి పిఆర్ టి యు ఖమ్మం జిల్లాశాఖ ఆదిత్యం ఇచ్చిందని ఈ కార్యవర్గ సమావేశానికి రాష్ట్రంలోని 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు హాజరయ్యారని ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు కట్టా శేఖర్ రావు, ఆర్ రంగారావు పేర్కొన్నారు.రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన నల్గొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు, పెన్షనర్స్ బకాయిలు, పెండింగ్ డిఏ లు ఇన్ సర్వీస్ ఉపాధ్యాయిలకు టిఈటి మినహాయింపు పిఆర్ సి, గురుకుల ఉపాధ్యాయ, కేజిబివి, మోడల్ స్కూల్,తదితర సమస్యల పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రభుత్వ పెద్దలను అనేక సార్లునేను పిఆర్ టి యు రాష్ట్ర సంఘం కలిసి ప్రాతినిధ్యం చేసామని అయినా ఇప్పటివరకు పెండింగ్ సమస్యలు ఏవి కూడా పరిష్కారం కాకపోవడం శోచనీయమని ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్ సమస్యలపై దృష్టిపెట్టాలని లేకుంటే రాష్ట్రం లోని లక్షలాది మంది ఉపాధ్యాయ, ఉద్యోగుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ పెండింగ్ సమస్యలు పరిష్కరించకుంటే త్వరలో పిఆర్ టి యు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గా దశల వారీ ఉద్యమానికి శ్రీకారం చడతామని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రధానకార్యదర్శి సుంకర బిక్షం గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర కార్య వర్గ సమావేశానికి ఆతిద్యం ఇచ్చిన ఖమ్మం జిల్లా శాఖకు రాష్ట్ర శాఖ తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని సంఘ కార్యాలయాన్ని అద్భుతంగా కట్టిన జిల్లా శాఖకు బిల్డింగ్ నిర్మాణం లో సహకరించిన రాష్ట్ర,జిల్లా, మండల బాధ్యులకు ప్రాథమిక సభ్యులందరికీ అభినందనలు తెలియజేసారు ఈ కార్యక్రమంలోపిఆర్ టి యు మాజీ రాష్ట్ర అధ్యక్షులు బి మోహన్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి వంగా మహేందర్ రెడ్డి, ఆడిట్ కమిటీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాస రెడ్డి, అన్ని జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు మోత్కూరి మధు, యలమద్ది వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. రాష్ట్ర కార్యవర్గం లో రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి ఈ క్రింది తీర్మానాలను ప్రవేశపెట్టగా ఏకగ్రీవంగా సభ్యులందర ఆమోదించారు తీర్మానించారు. జూన్ 2 లోగా పిఆర్ సి ప్రకటన చేయాలి. మే 1 తేదీలోగా ఈ హెచ్ ఎస్ అమలు పరచాలి. పెండింగ్ బిల్లులను రెండు దఫాలుగా మొత్తం చెల్లించాలి. 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలి. ప్రభుత్వ హామీ మేరకు సిపిఎస్ రద్దు చేయాలి. ఇన్ సర్వీసు ఉపాధ్యాయులకు టెట్ మినహాయించాలి. పిఎస్ హెచ్ ఎం పోస్టులను మంజూరి చేయాలి. ఈ వేసవిలోనే బదిలీలు పదోన్నతులు చేపట్టాలి. గురుకుల, కేజీబీవీ మోడల్ స్కూల్ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి.

## చేనేత సొసైటీల నుంచి కొనుగోలు చేయాలని కమిటీ సభ్యులు వినతి

### చేనేత కార్మికుల చేతి నిండా పని దొరుకుంతుంది : మాజీ మంత్రి,ఎమ్మెల్సీ బస్వరాజ్

వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 15 నేటి శుభోదయ: తెలంగాణలో చేనేత, నేత కార్మికుల బతుకులు బాగుపడుతున్నాయి. వారికి చేతి నిండా పని దొరుకుంతోందని మాజీ మంత్రి,ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య అన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 23వ డివిజన్ కొత్తవాడలో బుధవారం చేనేత సొసైటీల కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన సమావేశానికి మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా చేనేత సొసైటీ సభ్యుల,చేనేత కార్మికులకు సంబంధించిన పలు సమస్యలను వారు ఎమ్మెల్సీ సారయ్య దృష్టికి తీసుకొచ్చారు.ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర విద్యార్థిని విద్యార్థుల సంక్షేమ హాస్టల్లకు కావాల్సిన వస్తువులు కొనుగోలుకై జరిపే టెండర్ల నుండి బెడ్ షీట్లు మరియు జంపఖానాలను మినహాయించి, వాటిని నేరుగా చేనేత సొసైటీల నుంచి కొనుగోలు చేయాలని దీనివల్ల సుమారు 5000 మంది కార్మికులకు జీవనోపాధి దొరుకుతుందని కావున ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి అట్టి వస్తువులు చేనేత సొసైటీ నుండి కొనుగోలు చేయాడానికి కృషి చేయాలని చేనేత సొసైటీ కమిటీ సభ్యులు మాజీ మంత్రి,ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్యను కోరగా,అయన సానుకూలంగా స్పందించి ఇట్టి విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డితో నేరుగా మాట్లాడి,హాస్టల్లో విద్యార్థిని విద్యార్థులకు కావాల్సిన బెడ్ షీట్లు జంపఖాణాలను టెండర్ ప్రక్రియ ద్వారా కాకుండా నేరుగా చేనేత సొసైటీల నుండి మాత్రమే కొనుగోలు చేసేలా చూడాలని కోరగా, ఇందుకు అజిత్ రెడ్డి తమ సానుకూలత వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్,మాజీ కార్పొరేటర్ దామెర సర్వేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోరంటల రాజు ,చేనేత సొసైటీ ప్రతినిధులు,డిఎస్ మూర్తి, ఎలగం భద్రయ్య, ఎలగం చిన్న కొమురయ్య, ఎలగం పెద్ద భద్రయ్య, జయరాజు, మాచబత్తిని కుమారస్వామి, పంతగాని శ్రీనివాస్ కొలిపాక మధునయ్య, ఆడేపు రవి, ఎలగం సాంబయ్య, ఎలగం వెంకట మల్లు, ఆకునూరి జయరాజ్, పరికిపండ్ల కుమారస్వామి, బూర వేణుమాధవ్, కోదూరు రమేష్ అరిగొప్పుల సంపత్, పరికిపండ్ల రమేష్, పిట్ట రాములు, బేతి రమేష్, ఎలగం శ్రీనివాస్, ఎలగం కరుణాకర్, వలుస కిరణ్, ఎలుగం చిన్న వెంకటమల్లు, కోట మల్లయ్య, శామంతుల శంకర్ లింగం తదితరులు పాల్గొన్నారు.

## హెచ్.ఐ.వి బాధిత చిన్నారులకు పౌష్టికాహార పంపిణీ

### ఖమ్మం జిల్లాను 'ఎయిడ్స్ రహిత' జిల్లాగా మార్చడమే లక్ష్యం: డాక్టర్ చందు నాయక్




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి, ఐ.ఆ.స్. ఆదేశాల మేరకు "ఆలయ ఫౌండేషన్" "ఆశా పాజిటివ్ పీపుల్ అసోసియేషన్" (ఖమ్మం కేర్ అండ్ సపోర్ట్ సెంటర్) సంయుక్త ఆధ్వర్యంలో, స్థానిక కేర్ అండ్ సపోర్ట్ సెంటర్ కార్యాలయంలో 13 హెచ్.ఐ.వి బాధిత చిన్నారులకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (ఎయిడ్స్ అండ్ లెప్రసీ) డాక్టర్ చందు నాయక్ మాట్లాడుతూ హెచ్.ఐ.వి వైరస్‌తో జీవిస్తున్న వారికి పౌష్టికాహారం అత్యంత కీలకమని పేర్కొన్నారు. సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి, వైరస్ అదుపులో ఉంటుందని వివరించారు. ప్రభుత్వ ఏఆర్ టి సెంటర్ ద్వారా లభించే మందులతో పాటు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చని ఆయన భరోసా ఇచ్చారు. నాకో (ఎన్ ఏసిఓ), తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ నిర్దేశించిన 95-95-99 లక్ష్యాలను అధిగమించి, ఖమ్మం జిల్లాను ఆదర్శంగా నిలపాలని పిలుపునిచ్చారు. విద్యకు భరోసా, హెచ్.ఐ.వి బాధిత చిన్నారులు చదువు విషయంలో ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. చిన్నారుల ఉన్నత చదువుల కోసం ఆర్థిక సాయం అందించే విషయంపై ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామని హామీ ఇచ్చారు.టి వెంకటేశ్వర్లు స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ లెప్ర సొసైటీ మాట్లాడుతూ హెచ్ ఐవి తో జీవిస్తు గవర్నమెంట్ ఆర్ట్ సెంటర్ లో మందులు తీసుకుంటున్న వారిని క్రమం తప్పకుండా మందులు వాడించాలని , తద్వారా వైరల్ లోడ్ తగ్గి సంపూర్ణ ఆరోగ్యముతో వుంటూ, జీవిత కాలము కూడా పెరగడానికి అవకాశము ఉంటుందని చెప్పారు. అలాగే ఫాలో యుపి చేసిన రిపోర్ట్స్ అన్ని వివరాలను సోచ్ మొబైల్ అప్ ద్వారా ఎంట్రీ చేయాలనీ చెప్పారు.

అప్పా ప్రాజెక్ట్ మేనేజర్ శంకర్ మాట్లాడుతూ తమ సంస్థ గత 20 ఏళ్లుగా హెచ్.ఐ.వి, ఎయిడ్స్ నివారణకు అంకితభావంతో పనిచేస్తోందని తెలిపారు. బాధితులకు చికిత్స, మందుల వాడకంపై అవగాహన కల్పించడంతో పాటు, క్రమం తప్పకుండా వైరల్ లోడ్ పరీక్షలు చేయిస్తున్నామని వివరించారు. ముఖ్యంగా తల్లి నుండి బిడ్డకు వైరస్ సోకకుండా అనేక నివారణ కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజర్ సత్య కుమార్, హైదరాబాద్ లెప్రా సంస్థ స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ టి. వెంకటేశ్వర్లు, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం అసిస్టెంట్ రామకృష్ణ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, బాధిత చిన్నారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమములో సుందర్, నవీన్, రాము కోఆర్డినేటర్స్, రవికుమార్, గౌస్, భాష ఫైనాన్స్ ఆఫీసర్స్, కమ్యూనిటీ లైసోన్ ఫర్ హెల్త్ , తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఖమ్మం కాంగ్రెస్ సీనియర్ నేత మహమ్మద్ జావీద్ దుర్మరణం

- కష్టకాలంలో పార్టీని భుజాన మోసిన 'జావీద్ ' ఇక లేరు, కన్నీటి వీడ్కోలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఒక మహోన్నత నాయకుడిని, నిజమైన కార్యకర్తను కోల్పోయింది. ఖమ్మం నగర కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు , కరుడుగట్టిన కాంగ్రెస్ వాది, అందరివాడు 'జావీద్ ' మహమ్మద్ జావీద్ బుధవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందారు.

### - ప్రమాదం ఎలా జరిగింది

ఖమ్మం-హైదరాబాద్ జాతీయ రహదారిపై సూర్యాపేట జిల్లా తిరుమలగిరి సమీపంలోని పిల్లలమర్రి శివారులో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. హైదరాబాద్ వెళ్తున్న క్రమంలో జావీద్ ప్రయాణిస్తున్న వాహనం అదుపుతప్పి అతివేగంతో డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన ఆయన అక్కడికక్కడే తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న పోలీసులు, కాంగ్రెస్ శ్రేణులు ఘటనా స్థలానికి చేరుకున్నారు.

### - కాంగ్రెస్‌కు కొండంత అండ 'జావీద్'

ఒక దశలో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నప్పుడు, కార్యకర్తలు నిస్తేజంగా ఉన్నప్పుడు జావీద్ ధైర్యంగా ముందుకు వచ్చారు. పార్టీ కార్యాలయ ఖర్చుల నుండి కార్యకర్తల కష్టాల వరకు ప్రతిదీ తన భుజాన వేసుకున్నారు. "కార్యకర్తే మన బలం, కాంగ్రెస్ మన కుటుంబం" అంటూ ఊరూరా తిరిగి పార్టీని బలోపేతం చేశారు. పదవుల కోసం ఎప్పుడూ ప్రాకులాడకుండా, పార్టీ జెండాను మోయడమే ధ్యేయంగా పనిచేశారు. ఆయన చేసిన త్యాగం వల్లే ఈరోజు ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉందని సీనియర్లు కన్నీటితో చెబుతున్నారు.

### - మానవతావాది, ఆపద్బాంధవుడు

రాజకీయాలకు అతీతంగా అందరినీ ఆప్యాయంగా పలకరించే మనస్తత్వం జావీద్ సొంతం. పేద విద్యార్థుల చదువులకు, అనారోగ్యంతో ఉన్నవారి వైద్యానికి, ఆడపిల్లల పెళ్లిళ్లకు తనకు తోచిన సాయం చేసేవారు. ఖమ్మం నగరంలో జావీద్ అంటే మొదట గుర్తొచ్చే పేరు మహమ్మద్ జావీద్. ఆయన లేరన్న వార్తను జీర్ణించుకోలేక అభిమానులు, కార్యకర్తలు కన్నీరుమున్నీరవుతున్నారు.

### - పార్టీలకు అతీతంగా సంతాపం

జావీద్ మృతి పట్ల రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం, మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా నేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ఖమ్మం కాంగ్రెస్ తన పెద్ద దిక్కును కోల్పోయింది. ఆయన స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరు" అంటూ సోషల్ మీడియా వేదికగా నివాళులు అర్పిస్తున్నారు. ఇతర పార్టీల నాయకులు కూడా ఆయన సేవలను కొనియాడుతూ సంతాపం తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి జీవితాన్ని అంకితం చేసిన నిస్వార్థ నాయకుడు, ఖమ్మం ప్రజల ఆపద్బాంధవుడు మహమ్మద్ జావీద్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ఈ తీరని దుఃఖాన్ని భరించే శక్తిని ఆ భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థిస్తూ ఆయన భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళు లర్పించారు.

## జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం



అశ్వరావుపేట ఏప్రిల్ 15 (నేటి శుభోదయ)భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వరావుపేట నియోజకవర్గం అశ్వారావుపేటలో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు "అరైవ్ ఎలైవ్" కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని శ్రీ శ్రీ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్ర మానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారా యణ, మున్సిపల్ పాలకమండలి సభ్యులు,అధికారులు, విద్యార్థు లు, యువత పెద్ద సంఖ్యలో హాజ రయ్యారు.కార్యక్రమాన్ని ప్రారం భించిన ఎమ్మెల్యే జారే ఆదినారా యణ మాట్లాడుతూ, రోడ్డు ప్రమా దాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిం చడం అత్యవసరమని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడ పడం ప్రాణాంతకమని హెచ్చరిం చారు. మైనర్లకు వాహనాలు ఇ వ్వరాదని, హెల్మెట్ లేకుండా ద్విచ క్ర వాహనాలు నడపకూడదని స్ప ష్టం చేశారు. కారులో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరిం చాలని సూచించారు. తదనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లా డుతూ, "అరైవ్ ఎలైవ్" కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రజల్లో రోడ్డు భద్ర తపై చైతన్యం కల్పించడం అని తెలిపారు. ముఖ్యంగా యువతలో ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహ న పెంపొందించడం ద్వారా ప్రమా దాలను తగ్గించవచ్చని అన్నారు. చిన్న చిన్న నిర్లక్ష్యాలు కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని హె చ్చరిస్తూ, ప్రతి ఒక్కరూ బాధ్యతగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాకా రులచే రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే సాంస్కృతిక కార్యక్రమా లు నిర్వహించారు. విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించేందుకు పా ఠశాల స్థాయిలో వక్తృత్వ పోటీలు నిర్వహించగా, అందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ,ఎస్పీ రోహిత్ రాజ్, మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ చేతుల మీదుగా బహుమ తులు అందజేశారు. అనంతరం రోడ్లపై హెల్మెట్ లేకుండా ప్రయాణి స్తున్న ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేసి,వాటి ప్రాము ఖ్యతను వివరించారు.ఈ సంద ర్భంగా అధికారులు, ప్రజలు కలిసి రోడ్డు భద్రత నియమాలను పాటి స్తూ సురక్షిత ప్రయాణం చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీర భద్రరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిన్నంశెట్టి సత్యనారా యణ, జూపల్లి ప్రమోద్, మున్సిప ల్ కమిషనర్ బి. నాగరాజు, అశ్వా రావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగ రాజు, ఎస్సై యాయంతి రాజు, అ దనపు ఎస్ఐ అఖిల, ఎంపీడీవో అప్పారావు, మున్సిపాలిటీ పాలక వర్గ సభ్యులు ప్రభుత్వ అధికా రు లు ఎమ్మార్వో ఎండిఓ ఎంఈఓ ఆర్ అండ్ బి డి పంచాయతీరాజ్ ఏఈ ప్రభుత్వ వైద్యాధికారిని, స ర్పంచులు, ఉప సర్పంచులు, అం గన్వాడి కార్యక ర్తలు ఆశా వర్కర్లు, వివోఏ సభ్య లు విద్యార్థిని విద్యా ర్థులు తదిత రులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలకు

### అవసరమైన చోట సబ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి

- కొనుగోలు కేంద్రాలకు మార్క్ ఫెడ్ ఐడి నెంబర్ తక్షణమే జారీ చేయాలి
- గన్నీ సంచులు సరఫరా చేయాలి
- ధాన్యం కొనుగోలు కు మిల్లులు ఎలాట్ చేయాలి
- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు వినతి



వైరా, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా లో రబీ సీజన్లో మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతుల సౌకర్యం కొరకు పెంచాలని, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేసిన కేంద్రాల్లో ఐడి నెంబర్ మార్క్ ఫెడ్ జారీ చేయకపోవడం తో కాటాలు వేయలేదని వెంటనే ఐడి జారీ చేయాలని,మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు కు అవసరమైన చోట సబ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, మొక్కజొన్న కొనుగోలు కు గన్నీ సంచులు సరఫరా చేయాలి, వరి ధాన్యం బస్తాలు తరలింపు కు రైస్ మిల్లులు కేటాయింపులు చేసి యుద్ధప్రాతిపదికన మొక్కజొన్న వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు వైరా మండలం గోల్లెన్ పాడ్, అష్ణగుర్తి గ్రామాలకు కలిపి మొక్కజొన్న కొనుగోలు కేంద్రం మంజూరు చేయాలని, పాలడుగు లో కొనుగోలు కేంద్రం ప్రారంభం చేసిన మార్క్ ఫెడ్ ఐడి నెంబర్ జారీ చేయకపోవడం వల్ల కొనుగోలు జరగడం లేదు అని, దాచ్చపురం లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ఐదు రోజుల పూర్తి అయిన రైస్ మిల్లులు కేటాయింపులు లేక ధాన్యం కొనుగోలు జరగడం లేదని అన్నారు, మొక్కజొన్న కొనుగోలు కు అవసరమైన గన్నీ సంచులు ప్రభుత్వం సరఫరా చేయాలని అన్నారు , రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన గ్రామాల్లో మొక్కజొన్న కొనుగోలు సబ్ సెంటర్లు ఏర్పాటు చేసి తీవ్ర ఎండలు, అకాల వర్షాలకు ఇబ్బందులు జరగకుండా కొనుగోలు వేగవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా, బత్తిన ఉపేందర్, మాడపాటి రాజేష్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మహమ్మద్ జావేద్ గారి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

### మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్.



వైరా నేటి శుభోదయ: సూర్యాపేట జిల్లా సూర్యాపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఖమ్మం పట్టణ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం బాధాకరమైన విషయమని వారి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల. సంతోష్ ఒక ప్రకటన ద్వారాసంతాపం తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు 7సంవత్సరాలు ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా వ్యవహరించి అప్పటి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన వ్యక్తి అని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తామని తెలియజేశారు

## మహమ్మద్ జావేద్ మృతి పట్ల ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తీవ్ర దిగ్భ్రాంతి



వైరా నేటి శుభోదయ: ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్ దుర్మరణం పట్ల వైరా ఎమ్మెల్యే గారు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.సూర్యాపేట జిల్లా మోతే వద్ద బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో జావేద్ మరణించారన్న వార్త తనను తీవ్రంగా కలచివేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఖమ్మం రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న జావేద్, పార్టీ కోసం నిరంతరం అంకితభావంతో పనిచేశారని ఎమ్మెల్యే గారు కొనియాడారు. ప్రజా సమస్యలపై స్పందించే గుణం, పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించే నేర్పు కలిగిన నాయకుడు జావేద్ గారు అని అన్నారు. ఆయన మరణం కాంగ్రెస్ శ్రేణులకు తీరని లోటని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. జావేద్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అల్లాను ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు ఈ తీరని దుఃఖాన్ని తట్టుకునే శక్తిని ప్రసాదించాలని ఎమ్మెల్యే తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## 'అరైవ్ అలైవ్' గర్జన: రోడ్డు భద్రతపై కదం తొక్కిన యంత్రాంగం, విద్యార్థులు



వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 15 నేటి శుభోదయ: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 40వ డివిజన్ ఉర్సుగుట్ట జంక్షన్ వేదికగా బుధవారం నిర్వహించిన 'అరైవ్ అలైవ్'రోడ్డు భద్రతా కార్యక్రమం అత్యంత విజయవంతమైంది. ప్రతి ప్రాణం విలువైనదే అనే నినాదంతో, ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా వరంగల్ ట్రాఫిక్ పోలీసులు ఈ భారీ కార్యక్రమాన్ని చేపట్టారు.ఉర్సుగుట్ట వద్ద సుమారు 600 మంది జ్యోతీరావ్ ఫూలే పాఠశాల విద్యార్థులు మహా మానవహారంగా ఏర్పడి, రోడ్డు భద్రతపై నినదించారు. యువత ఉత్సాహంగా పాల్గొని వాహనదారుల్లో చైతన్యం నింపారు.హెల్మెట్ ధరించండి ప్రాణాలు నిలపండి' అనే సందేశంతో ద్విచక్ర వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, అడిషనల్ కలెక్టర్ విజయ, డీసీపీలు దారా కవిత, అంకిత్ కుమార్, ఏఎస్పీ శుభం ప్రకాష్, ఆర్టీవో శోభన్ బాబు తదితరులు హాజరై ప్రసంగించారు.ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన వల్ల జరుగుతున్న ప్రాణ నష్టాన్ని అరికట్టేందుకు ట్రాఫిక్ పోలీసులు తీసుకున్న ఈ చొరవపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.వరంగల్ ట్రాఫిక్ సిఐ కోడూరి సుజాత నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు వెంకన్న,రమేష్, ఖిలా వరంగల్ మండల తహసిల్దార్ మహ్మద్ ఇక్బాల్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



అశ్వరావుపేట ఏప్రిల్ 15 (నేటి శుభోదయ)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్"కార్యక్రమంలో పా ల్గొన్నారు ముందుగా దమ్మపేట మండలం నల్లకుంట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠ శాలలో విద్యార్థులు నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్ర మాన్ని పరిశీలించారు ఈ సంద ర్భంగా విద్యార్థులు వాహనదా రులకు రహదారి భద్రతపై అవగా హన కల్పించారుఅనంతరం అశ్వా రావుపేట మండల కేంద్రంలోని శ్రీశ్రీ ఫంక్షన్ హాల్ నందు జిల్లా ఎస్పీ రో హిత్ రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజలకు రోడ్డు ప్రమాదాల నివార ణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ డి.ఎస్.పి సతీష్ కుమా ర్ ,ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు,అశ్వారావుపేట ము న్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, ఎంపీడీవో అప్పా రావు సీఐ నాగరాజు రెడ్డి స్టేషన్ హౌస్ ఆఫీసర్ యయాతి రాజు తదితరులు పాల్గొన్నారు.

## జావీద్ మృతి పట్ల సంతాపం తెలిపిన మాజీ మంత్రి పువ్వాడ



అజయ్ ఖమ్మం, నేటి శుభోదయ ::: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ జావిద్ సూర్యాపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. వారి పార్థివదేహాన్ని బుధవారం తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సందర్శించి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ జావీద్ మరణం తీరని లోటని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధించారు.వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## డీలిమిటేషన్ పై సవరణను వ్యతిరేకిస్తూ నల్లజెండాలు ఎగరవేయాలి




చెన్నై : నియోజకవర్గాల పునర్విభజనపై ప్రతిపాదిత సవరణను వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన తెలియజేయాలని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం రాష్ట్రంలోని ప్రతి ఇంటిలో, బహిరంగ ప్రదేశాల్లో ప్రజలు నల్ల జెండాలను ఎగరవేయాలని కోరారు. ఈ సవరణను –నల్ల చట్టం', –కుట్ర'గా ఆయన అభివర్ణించారు. "పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న నల్ల చట్టాన్ని వ్యతిరేకిస్తూ ఇళ్లలో, బహిరంగ ప్రదేశాల్లో నల్ల జెండాలను ఎగరవేస్తాము. భారతదేశాన్ని తిరోగమన దిశగా నడిపిస్తున్న బిజెపికి వ్యతిరేకంగా నల్లజెండాలు ఎగరవేయండి" అని అన్నారు. పార్టీ ఎంపిలు, జిల్లా కార్యదర్శులతో బుధవారం నిర్వహించిన అత్యవసర సమావేశంలో స్టాలిన్ మాట్లాడారు. ఏప్రిల్ 23న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు తమిళనాడు, ఢిల్లీల మధ్య పోరేనన్న తన వాదనను బిజెపి రుజువుచేస్తోందని మండిపడ్డారు. తమ ప్రకటనలోని వాస్తవాన్ని బిజెపి గ్రహించిందని, తమిళనాడు అభివృద్ధి చెందడాన్ని గాని, పార్లమెంటులో తమిళనాడు ప్రతినిధుల గొంతుకను వినిపించడాన్ని గానీ బిజెపి కోరుకోవడం లేదని అన్నారు. ఈ కుట్రకు రూపమిచ్చేందుకే సవరణను ప్రవేశపెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుట్రను చట్టంగా తామెలా అంగీకరించగలమని కేంద్రాన్ని ప్రశ్నించారు. డీలిమిటేషన్ కేవలం జనాభా ఆధారంగా జరగకూడదని, ఈ నల్ల చట్టాన్ని అమలు చేయకూడదని పునరుద్ఘాటించారు. ఇది ఎనిమిది కోట్ల తమిళుల ఏకైక డిమాండ్ అని అన్నారు. రాజకీయ అడ్డంకులను అధిగమించి, రాష్ట్ర హక్కుల కోసం గళం విప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. –తమిళనాడు పోరాడి గెలుస్తుంది. మనం ఐక్యంగా గెలుద్దాం ' అని అన్నారు. ప్రధాని మోడీ దక్షిణాది రాష్ట్రాలను , అక్కడి ప్రజలను ద్వితీయ శ్రేణి పౌరులస్థాయికి దిగజార్చారని మండిపడ్డారు. జనాభాను నియంత్రించినందుకు ఇది శిక్షా అని ప్రశ్నించారు. తాము దేశ సంక్షేమం, ఐక్యత కోసం నిలబడ్డామని, తమ రాజకీయ హక్కులను లాక్కుంటున్నారని, ఇంతకంటే క్రూరమైనది మరొకటి లేదని అన్నారు. మోడీ ప్రభుత్వ సవరణ ఉత్తర, దక్షిణాది రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించే ఎంపిల సంఖ్యలో అసమానతను సృష్టిస్తుందని అన్నారు. డీలిమిటేషన్ పేరుతో మోడీ ప్రభుత్వం హద్దులు దాటి, దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలకు ద్రోహం చేస్తోందని మండిపడ్డారు. దక్షిణాది రాష్ట్రాల అధికారాలను తగ్గించి, ఉత్తరాది రాష్ట్రాలకు మరింతగా అధికారాన్ని కట్టబెడితే తమిళనాడు రాష్ట్రం చూస్తూ ఊరుకోదని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం వీధుల్లోకి వచ్చి నిరసన తెలుపుతుందని అన్నారు.

## ఇరాన్‌పై బలప్రయోగం చేసే ఏ ప్రయత్నమైనా విఫలమవుతుంది : ఇరాన్ అధ్యక్షుడు



టెహ్రాన్ : ఇరాన్‌ను బలవంతంగా లొంగదీసుకోవాలని చేసే ఏ ప్రయత్నమైనా విఫలమవుతుంది అని బుధవారం ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియన్ హెచ్చరించారు. తాజాగా పాకిస్తాన్‌లో జరిగిన శాంతి చర్చలు విఫలమవ్వడంతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆగ్రహావేశంతో హార్మూజ్ జలసంధిని దిగ్బంధిస్తామని ప్రకటించాడు. అనుకున్నట్టుగానే ఇరాన్ పోర్టులకి వెళ్లే నౌకల్ని అమెరికా సైన్యం అడ్డుకుంది. ఈ తాజా పరిణామాలపై ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ స్పందించారు. ఇరాన్‌పై బలప్రయోగం చేసే ఏ ప్రయత్నమైనా విఫలమవుతుందని ఆయన హెచ్చరించారు. 'మేము నిర్మాణాత్మక చర్చలకే ప్రాధాన్యత ఇస్తాము. ఇరాన్‌ను లొంగిపోయేలా బలవంతం చేసే ఏ ప్రయత్నమైనా విఫలమవుతుంది. ప్రజలు అటువంటి విధానాన్ని ఎన్నటికీ అంగీకరించరు. ఇరాన్ యుద్ధాన్ని కోరుకోవడం లేదు అని ఇరాన్ ప్రభుత్వ మీడియా ఐఎస్ఎన్ఎకి ఆయన వెల్లడించారు. కాగా, ఏ అధికారంతో, ఏ నేరానికి పాల్పడి మా దేశంపై దాడి జరిగింది. అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించి పౌరులను, ఉన్నత వర్గాలను, పిల్లలను లక్ష్యంగా చేసుకోవడం, పాఠశాలలు, ఆసుపత్రులతో సహా కీలక కేంద్రాలను ధ్వంసం చేయడాన్ని అమెరికా ఎలా సమర్థించుకుంటుంది అని ఆయన మీడియా ద్వారా ప్రశ్నించారు. తమ దేశం శాంతిని, దౌత్య సంబంధాలను కోరుకుంటుంది. అయితే దాని సార్వభౌమత్వాన్ని దెబ్బతీసే ఎలాంటి బాహ్య దురాక్రమణనైనా లేదా ఒత్తిడినైనా గట్టిగా ప్రతిఘటిస్తుందని ఇరాన్ అధ్యక్షుడు పునరుద్ఘాటించారు.

## మార్చి నెలలో రికార్డు స్థాయిలో ఎగుమతులు



న్యూఢిల్లీ : 2025-26 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ ఎగుమతులు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. వస్తువులు, సేవల సంయుక్త ఎగుమతులు తొలిసారిగా 860 బిలియన్ డాలర్ల మార్కును దాటాయి. ఈ ఎగుమతులతో భారత్ ప్రపంచ వాణిజ్యంలో నిరంతర పురోగతిని, బలమైన పట్టుని సాధిస్తున్నట్లు సూచిస్తుంది. కేంద్ర వాణిజ్య పరిశ్రమ మంత్రిత్వశాఖ లెక్కల ప్రకారం.. గతేడాది 2025లో 825.26 బిలియన్ల మేర ఎగుమతులు జరిగితే.. ఈ ఏడాది 2026 ఏప్రిల్- మార్చి నెలల కాలంలో వస్తువులు, సేవల మొత్తం ఎగుమతులు 860.09 బిలియన్లకు పెరిగాయి. ఇది గతేడాది కంటే ఈ ఏడాది 4.22 శాతం మేర ఎగుమతులు పెరిగాయి. ఎగుమతులలో ఈ ఏడాది సరికొత్త రికార్డు నెలకొల్పినట్లు కేంద్ర వాణిజ్య శాఖ బుధవారం తెలిపింది. కాగా, ఈ ఏడాది వస్తువుల ఎగుమతులు 441.78 బిలియన్లకు చేరుకున్నాయి. ఇది మునుపటి ఆర్థిక సంవత్సరంలో ఎగుమతులు 437.70. మొత్తంగా 0.93 శాతం పెరుగుదల ఉంది.ు

## కళ్లు మూసుకొని తెరిచేలోపు మన ప్రభుత్వం వస్తుంది




అమరావతి : " రాష్ట్రంలో ప్రస్తుతం పాలన అన్యాయంగా సాగుతోంది.. దేవుడు అన్ని చూస్తున్నాడు.. కళ్లు మూసుకుని తెరిచేలోపు మన ప్రభుత్వం వస్తుంది " అని వైసిపి అధినేత వైఎస్. జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను వైఎస్ జగన్ పరిశీలించారు. స్థానిక మత్స్యకారులతో ముఖాముఖి నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ ... తమ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే మత్స్యకారుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం హయాంలో రూ.26 వేల కోట్లతో పోర్టుల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టామని గుర్తుచేశారు. రాష్ట్రంలో నాలుగు కొత్త పోర్టులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. 10 ఫిషింగ్ హార్బర్లు, ఆరు ఫిష్ ల్యాండ్ సెంటర్లతో మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి కృషి చేశామన్నారు. అన్ని రకాల అనుమతులతో పోర్టులను ప్రారంభించామని పేర్కొన్నారు. 2024 మార్చి 12న జువ్వలదిన్నెను వర్చువల్‌గా ప్రారంభించామని జగన్ చెప్పారు. 1250 మెకానైజ్‌డ్ బోట్లు అందించాలని అనుకున్నామని.. మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే ఆ బోట్లు మత్స్యకారులకు అందేవే అని చెప్పారు. మచిలీపట్నం, మూలపేట పోర్టుల పనులు కూడా 35 శాతం పూర్తి చేశామని తెలిపారు. కాకినాడ పోర్టు పనులు కూడా వేగవంతం చేశామని అన్నారు. రామాయపట్నం పోర్టు పనులు కూడా దాదాపు పూర్తయ్యాయని తెలిపారు. ఏపీ ఎకనామిక్ గ్రోత్‌కు ఊతం ఇచ్చేలా ప్రణాళికలు చేశామని వివరించారు. మరి మిగిలిన పనులను కూటమి సర్కార్ ఎందుకు పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టు పూర్తయ్యి రెండేళ్లు అవుతుందని.. ప్రధాని జాతికి అంకితమిచ్చి ఏడాదిన్నరకు పైగా అవుతుందని.. అయినా మత్స్యకారులు ఎందుకు అప్పగించలేదని నిలదీశారు. మత్స్యకారుల గురించి చంద్రాబు ఏనాడూ ఆలోచించలేదని జగన్ విమర్శించారు. మత్స్యకారులకు మేలు చేయకపోగా.. వారి పొట్టపై కంతున్నారని తెలిపారు. జువ్వలదిన్నె నుంచి మత్స్యకారులను తరిమివేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని మండిపడ్డారు. మార్చి 12న మంత్రి లోకేష్ జువ్వలదిన్నెను సందర్శిస్తే.. 16న సీజ్ చేసిన బోట్లు ఎత్తుకెళ్లిపోయారని తెలిపారు. బోట్లు ఎత్తుకెళ్లిన కేసులో ఒక్కరినైనా అరెస్టు చేశారా అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్న పెద్దలే దొంగతనం చేశారు కాబట్టే ఎవర్నీ అరెస్టు చేయలేదని ఆరోపించారు. కళ్లు మూసి తెరిచేలోగా మూడేళ్లు గడిచిపోతాయని.. ఆ తర్వాత వచ్చేది వైసిపి ప్రభుత్వమేనని జగన్ తెలిపారు. అధికారంలోకి రాగానే ప్రైవేట్ డిఫెన్స్ కంపెనీని ఇక్కడి నుంచి తరలిస్తామని హామీ ఇచ్చారు. జువ్వలదిన్నె మాత్రమే కాదు 10 ఫిషింగ్ హార్బర్లు మత్స్యకారుల సొంతమని తెలిపారు. ఫిషింగ్ హార్బర్లు మత్స్యకారుల హక్కు అని.. హార్బర్లను మత్స్యకారుల నుంచి ఎవరూ తీయలేరని వైఎస్.జగన్ స్పష్టం చేశారు.

# కేటీఆర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ లో భారీగా చేరికలు...

**డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం**

**–స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత బిఆర్ఎస్ ది**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు**



మేడిపల్లి,నేటిశుభోదయ: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పీర్జాదిగూడలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పార్టీ చేరికల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బీఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, క్యామ మల్లేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ కార్పొరేటర్ కౌడే పోచయ్య, విద్యావేత్త ఆకుల మధుకర్, వెల్లంకి శశిధర్ రెడ్డి, దొంతిరి మధుసూదన్ రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, ఒంటెరు మాధవ రెడ్డి, సోమిరెడ్డి తో పాటు ఇతర



పార్టీలకు చెందిన పలువురు నాయకులను బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ

దక్షిణాది రాష్ట్రాలపై డీలిమిటేషన్ పేరుతో అన్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. అలాంటి ప్రయత్నాలను బీఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని స్పష్టం చేశారు. అవసరమైతే కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.మహిళలకు స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన పార్టీ బీఆర్ఎస్ అని గుర్తుచేసిన కేటీఆర్, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కాలేదని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు ఇప్పటికీ నెరవేర్చలేదని అన్నారు.హైదరాబాద్‌లో భూకబ్జాలు పెరిగిపోయాయని, ప్రజలకు భద్రత లేకుండా పోయిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలపై దృష్టి పెట్టడం లేదని మండిపడ్డారు.ఉప్పల్ ఫ్లైఓవర్ పనులు సంవత్సరాలుగా సాగుతూనే ఉన్నాయని, కేంద్రం-రాష్ట్రాల మధ్య సమన్వయం లోపంతో అభివృద్ధి నిలిచిపోయిందని పేర్కొన్నారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మళ్లీ బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కి ఓటు వేసి అభివృద్ధికి మద్దతు ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్,దొంతిరి హరిశంకర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి,మైనారిటి అధ్యక్షులు జిలాని పాష, జావీద్ ఖాన్, మాజీ మేయర్లు సామల బుచ్చిరెడ్డి, మేకల కావ్య, పోచారం మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రెడ్యానాయక్,




బోడుప్పల్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి, సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, మీసాల కృష్ణ, కొండల్ రెడ్డి, శేఖర్, మాధవ్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రమేష్, పీర్జాదిగూడ, బోడుప్పల్, పోచారం, ఘట్కేసర్ నాయకులు మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 'కాల్పుల విరమణ'కు తూట్లు!



ప్రపంచమంతా ఎంతో ఆశగా, ఆత్రంగా ఎదురుచూసిన కాల్పుల విరమణ ఒప్పందం ఇంకా పూర్తి స్థాయిలో అమలు కాకుండానే ముగిసిపోయే ప్రమాదం కనబడుతోంది. తీవ్ర వైషమ్యాలతో కాలుదువ్వుకునే వైరిపక్షాలు యుద్ధ క్షేత్రాన్ని విడిచిపెట్టడం అంత సులభమేమీ కాదు. అందుకే ఒప్పందం కుదిరాక కూడా అక్కడక్కడ పరస్పర దాడులు తప్పవు. కానీ పశ్చిమాసియా పరిస్థితి కాస్త భిన్నమైనది. కాల్పుల విరమణపై తొలుత అమెరికా, ఆ తర్వాత ఇరాన్ ధ్రువీకరించాక, మధ్యవర్తి పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సైతం ప్రకటన చేశారు. ఎప్పుడూ లేనిది ఇజ్రాయెల్ కూడా ఒప్పందాన్ని అంగీక రిస్తున్నట్టు తెలిపింది. కానీ 24 గంటలు గడవకుండానే అందరిదీ తలోమాట అయింది. మధ్యవర్తి పాత్ర పోషించే దేశం దృఢమైన స్వరం వినిపించగలగాలి. అవసరమైతే శాసించగలగాలి. కానీ అమెరికా అప్పులపై ఆధారపడే పాక్ ఆ పని చేయగలదా? ఘర్షణలు నివారించిన ఖ్యాతిని కూడా 'త్యాగం' చేసి, తెరవెనకుండి పాకిస్తాన్ ద్వారా కథ నడిపిస్తున్న చైనా ప్రత్యక్షంగా రంగంలోకి దిగితే అమెరికా, ఇజ్రాయెల్ ఈ మాదిరి డ్రామాలకు సాహసించేవి కాదు. అసలు పశ్చిమాసియాకు సంబంధించి ఏ ఒప్పందం కుదరాలన్నా అమెరికాను సంతృప్తిపరిస్తే సరిపోదు. ఆ దేశం ఒకటి కాదు... రెండు! అవిభాజ్య కవలల మాదిరిగా వ్యవహరిస్తున్న అమెరికా, ఇజ్రాయెల్ రెండూ ఒప్పుకుంటే తప్ప ఏదీ సాధ్యపడదు. ఒక్కోసారి ఆ రెండూ కావాలని భిన్న స్వరాలు వినిపిస్తాయి. దీన్ని వ్యూహం అనాలో, చవకబారు ఎత్తుగడగా భావించాలో ఎవరికీ తెలియదు. అమెరికా అవునంటుంది... కాసేపటికి ఇజ్రాయెల్ కాదంటుంది. పర్యవసానంగా అనుకున్నది అమలుకాక అవతలి పక్షం అయోమయంలో పడుతుంది. అమెరికాలో డోనాల్డ్ ట్రంప్ పట్టాభిషేకమయ్యాక ఆయన అల్లుడు జేరడ్ కుష్నెర్ ద్వారా ఇజ్రాయెల్‌కు చుట్టరికం కలవడంతో పట్టపగ్గా ల్లేకుండా పోయాయి. అందుకే వైట్‌హౌస్‌లో, ట్రంప్‌కు బాగా దగ్గరగావుండే వ్యక్తుల్లో కలకలం మొదలైంది. ఇప్పుడు తోకే కుక్కను ఆడిస్తోందన్న రీతిలో వ్యవహారం ముదిరింది. కనుకనే ఒప్పందంపై తొలుత ప్రకటించిన ట్రంప్ లెబనాన్‌పై దాడులు సాగుతున్నా నిమ్మకు నీరెత్తినట్టు ఉండిపోయారు. అటు తర్వాత ఒప్పందంలో లెబనాన్ ప్రస్తావన లేదని బుకాయించటం మొదలుపెట్టారు. ఇరాన్ 10 అంశాల ముసాయిదా కొత్తదేమీ కాదు. దురాక్రమణకు ముందే ఇరాన్ దాన్ని ప్రతిపాదించింది. అప్పట్లో అది ట్రంప్‌కు నచ్చలేదు. ఇక ఇరాన్ ఎంతకూ లొంగకపోవటం, చమురు ధరలు ఆకాశాన్నంటడంతో కొంపమునుగుతుందని అర్థమై అది ఆచరణయోగ్యమేనని అంగీకరించక తప్పలేదు. తన కూటమిలోని ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడి చేయరాదంటున్న ట్రంప్... ఆ దేశానికి మద్దతుగా నిలబడిన లెబనాన్‌లో మాత్రం ఇజ్రాయెల్ ఊచకోత కొనసాగించటం సబబేనంటున్నారు. ఇది మర్కట తర్కం కాదా? కాల్పుల విరమణ ఒప్పందం అనంతరం ఉత్సవం చేసుకుంటున్న జనంపై పది నిమిషాలపాటు ఏకధాటిగా సాగించిన కాల్పుల్లో 250 మందికిపైగా మరణించారు. మరో 1,000 మంది గాయపడ్డారు. కాల్పుల విరమణ ప్రకటించాక అంతవరకూ 119 డాలర్లుగావున్న బ్యారెల్ ముడి చమురు ధర 94 డాలర్లకు చేరింది. కానీ ఇజ్రాయెల్ హంతక దాడులతో అదికాస్తా మళ్లీ 97కు పెరిగింది. అమెరికా, ఇజ్రాయెల్ కపట నాటకాలు కట్టిపెడితే తప్ప ప్రపంచం ప్రశాంతంగా మనుగడ సాగించలేదు. అది జరగాలంటే ఆ రెండు దేశాల్లోని ప్రజలతో పాటు ప్రపంచ దేశాలన్నీ ఒత్తిడి తీసుకురావాలి. ప్రపంచం సంక్షోభం అంచుల్లో ఉంది. ఇరాన్ ఇప్పటికే యుద్ధంవల్ల సమస్తం కోల్పోయింది. 3,000 మంది పౌరులు మరణించగా, లక్షలాది జనావాసాలు శిథిలాలుగా మారాయి. మౌలిక సదుపాయాలన్నీ ధ్వంస మయ్యాయి. ఇరాన్ శక్తిమేరకు ప్రతీకార దాడులు చేస్తూ దురాక్రమణకు దిగిన ఆ రెండు దేశాలతోపాటు, వాటికి సహకరిస్తున్న ఇరుగు పొరుగు దేశాలను సైతం దెబ్బతీయగలిగింది. పశ్చిమాసియాలో ఇంతకుమించి మరేం జరగకూడదనుకునే దేశాలు ఇక తటస్థ అవతారాలు చాలించి నిక్కచ్చిగా వ్యవహరించాలి. ఎన్ని లోటుపాట్లున్నా ఈ ఒప్పందం కొనసాగేలా చూడాలి. శుక్రవారం జరిగే చర్చలు ఫలవంతం కావాలి. లేనట్టయితే చరిత్ర క్షమించదు.

# ఈ మరక పోయేదెలా?



నిరుడు మార్చిలో కోట్లాది రూపాయల కరెన్సీ కట్టలు తగలబడిన ఉదంతంలో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొని, అలహాబాద్ హైకోర్టుకు బదిలీపై వెళ్లిన ఢిల్లీ హైకోర్టు అప్పటి న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ శుక్రవారం ఎట్టకేలకు పదవి నుంచి తప్పుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ రాజీనామాను ఆమోదిస్తే జస్టిస్ వర్మకు రిటైర్మెంట్ ప్రయోజ నాలు, పెన్షన్ యథావిధిగా వస్తాయి. ఈ ఉదంతం జరిగినప్పటి నుంచీ ఆయన వితండ వాదం చేశారు. కరెన్సీ కట్టలు కాలిన ఉదంతం జరిగింది న్యాయమూర్తుల నివాసప్రాంగణంలోని తన ఇంటికి వెలుపలవున్న స్టోర్ రూంలోననీ, అందరూ వచ్చిపోయే చోట ఉన్న సొమ్ము తనదేనని ఎలా చెబుతారనీ ప్రశ్నించారు. రాజీనామా చేసి నిష్క్రమించటం ఉత్తమమని సహచర న్యాయమూర్తులు చెప్పినా ఆయన అంగీకరించలేదు. అభిశంసన వరకూ వెళ్తే ఆయనతోపాటు మొత్తం న్యాయవ్యవస్థపైనే చర్చ జరుగుతుందనీ, ఇది వ్యవస్థ గౌరవ ప్రతిష్ఠలపై ప్రభావం చూపుతుందనీ చెప్పినా ఆయన తలకెక్కలేదు. పార్లమెంటులో అభిశంసన ప్రక్రియ మొదలైన దశలో జస్టిస్ వర్మ రాజీనామా చేశారు. ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలనదగ్గ మూడు వ్యవస్థలు -- కార్యనిర్వాహకవర్గం, శాసనవ్యవస్థ, న్యాయవ్యవస్థలు సమానమైనవని చెబుతారు. కానీ మన రాజ్యాంగం న్యాయవ్యవస్థకు మాత్రమే ఆ మూడింటి పరిధులనూ నిర్ణయించగల అధికారాన్నిచ్చింది. తనకు దఖలుపరిచిన బరువుబాధ్యతలకు తగ్గట్టుగా న్యాయవ్యవస్థ ఉండటంలేదన్న విమర్శలు, ఆరోపణలు చాన్నాళ్ల నుంచి ఉన్నాయి. అవి కేవలం బయటి నుంచి మాత్రమే కాదు... లోపలి నుంచీ వస్తున్నాయి. మొన్న ఫిబ్రవరి నెలాఖరున లోక్‌సభలో ఒక ప్రశ్నకు కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖ జవాబిస్తూ గత పదేళ్ల కాలంలో సిట్టింగ్ జడ్జీలపై సుప్రీంకోర్టుకు 8,630 ఫిర్యాదులందాయని తెలిపింది. కానీ అతి స్వల్ప కేసుల్లో మాత్రమే అంతర్గత కమిటీల ద్వారా విచారణలు జరిగాయి. తీవ్ర ఆరోపణలొచ్చిన కేసుల్లో అనేకం కనీసం నామమాత్ర విచారణ వరకూ పోలేదంటే ఆశ్చర్యం కలుగుతుంది. ఆరేళ్ల క్రితం కోర్టు ధిక్కరణ కేసు విచారణ సందర్భంగా అప్పటి అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్, న్యాయవ్యవస్థలోని అవినీతిపై గతంలో తొమ్మిదిమంది సుప్రీంకోర్టు న్యాయమూర్తులు మాట్లాడారనీ, వారిలో సర్వీసులో ఉండగా మాట్లాడినవారు ఇద్దరనీ ధర్మాసనానికి చెప్పారు. డబ్బు తీసుకోవటం ఒక్కటే అవినీతి అనే అభిప్రాయం చాలామందిలో ఉంటుంది. కానీ ఆశ్రిత పక్షపాతం, హోదా దుర్వినియోగం, విచక్షణాయుత అధికారాన్ని స్వప్రయో జనాలకు వినియోగించుకోవటం వగైరాలు సైతం దాని కిందికే వస్తాయి. రైతులకు రావాల్సిన బ్యాంకు రుణాలను ఒక చక్కెర కర్మాగారం దారిమళ్లించి సొంతానికి వాడు కున్న కేసులో 2010లో సీబీఐ దర్యాప్తు చేసి ఎఫ్ఐఆర్ దాఖలు చేసినప్పుడు అందులో జస్టిస్ వర్మ ఆ సంస్థ నాన్--ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పదో నిందితుడిగా ఉన్నారు. తర్వాత కాలంలో ఆ కేసు ముందుకు సాగలేదు. ఆయనపైనా చర్యలు లేకుండా పోయాయి. ఇటీవల అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేఖర్ కుమార్ విశ్వహిందూ పరిషత్ సదస్సుకు పోయి మతతత్వ వ్యాఖ్యలు చేసిన సందర్భంలో ఆయన బహిరంగంగా క్షమాపణ చెప్పాలనీ, వివరణ ఇవ్వాలనీ సుప్రీంకోర్టు కొలీజియం తీర్మానించింది. కానీ అవేమీ జరగలేదు. గతంలో అరడజను మంది న్యాయమూర్తులపై ఆరోపణ లొచ్చాయి. వారిలో ఒకరిద్దరిపై అభిశంసన వరకూ వెళ్లింది.ు

విధాన సంబంధమైనసంక్లిష్టతల వల్ల ఆ ప్రక్రియ వీగిపోయింది. కొందరు తమంత తామే రాజీనామా చేసి వెళ్లటంతో నిలిచిపోయాయి. ఇలాంటి ఉదంతాలన్నీ న్యాయవ్యవస్థ పనితీరును ప్రశ్నార్థకం చేస్తాయి. తీర్పునిచ్చే స్థానంలో ఉండటం వల్ల న్యాయమూర్తులపై దురుద్దేశంతో ఆరోపణలు చేసేవారు కూడా ఉంటారు. ఆ బెడద నుంచి వారిని కాపాడటానికి కట్టుదిట్టమైన చట్టాలు అవసరమే. కానీ అవినీతిపరులకు అవి కవచంగా ఉపయోగపడే పరిస్థితులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. ఫిర్యాదులను స్వీకరించి, దర్యాప్తు చేయించి నిజా నిజాలను నిర్ధారించటానికి సర్వస్వతంత్రమైన వ్యవస్థ ఒకటి అవసరం. ఆ దిశగా ప్రయత్నిస్తేనే అవినీతి జాడ్యం అంతమవుతుంది.